# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 29 మే 2024 | సంపుటి: 17 | సంచిక: 77 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత ఋతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:42 PM. దిన ఆనందాది యోగము : వత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఢిల్లీ లిక్కర్‌స్కాంలో మరో సంచలనం

**కేసీఆర్‌కు తెలిసే లిక్కర్‌స్కామ్ వ్యవహారం**
**కోర్టుకు తెలియచేసిన ఈడీ**




న్యూఢిల్లీ,మే28: ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం నమోదు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ స్కాం మొత్తం కేసీఆర్‌కు తెలిసే జరిగిందని మిగతా 2లో..

## రఫాపై దాడి చేయడం తప్పే..

**కానీ, అంతర్జాతీయ ఒత్తిడికి లొంగే ప్రసక్తే లేదు..!**
**ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యాఖ్యలు**
**ఇజ్రాయెల్ దాడిపై ఐక్యరాజ్య సమితి ఆగ్రహం..!**



హమాస్,మే28: రఫాపై ఇజ్రాయెల్ బలగాలు జరిపిన దాడిలో అమాయక పాలస్తీనియన్లు చనిపోవడం బాధకరం అని ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో దాడి చేసి తప్పు చేశామని పార్లమెంటులో మిగతా 2లో..

# తెలంగాణలో విద్యుత్ సమస్య లేదు

## వినియోగం పెరగడంతో కొన్నిచోట్ల అవాంతరాలు

ఫోన్ ట్యాపింగ్ పై మౌనమెందుకు ?

కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అవన్నీ చర్చిస్తాం

మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక విరిగింది

అది నేనే ముందే చెప్పా..

గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచారు

సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టాం

మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్




న్యూఢిల్లీ,మే28: తెలంగాణలో విద్యుత్ సమస్య లేదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. విద్యుత్ వినియోగం పెరగడంతో సరఫరాలో కొన్నిచోట్ల అవాంతరాలు ఏర్పడుతోందన్నారు. పనిలోపనిగా తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, అక్కడి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా కీలక విషయాలను వెల్లడించారు. చీటికి మాటికీ సీబీఐ విచారణ కోరే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు, ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని అన్నారు. ఎందుకు సీబీఐ విచారణ కోరలేదన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులకు కావాల్సినంత స్వేచ్ఛ ఇచ్చామన్నారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయలేదని, ఆ అవసరంలేదని మాకు లేదన్నారు. ట్యాపింగ్ లాంటి మిగతా 2లో..

# డేరా బాబా నిర్దోషి..

## రంజిత్ సింగ్ హత్యకేసులో ఊరట
### డేరా బాబాను నిర్దోషిగా తేల్చిన కోర్టు




హర్యానా,మే28: డేరా సచ్చా సౌదా చీఫ్, ప్రముఖ వివాదాస్పద మత గురువు గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ అలియాస్ డేరా బాబాకు రంజిత్ సింగ్ హత్యకేసులో భారీ ఊరట లభించింది. ఈ హత్యకేసులో ఆయన్ను పంజాబ్ %-% హర్యానా హైకోర్టు నిర్దోషిగా తేల్చింది. డేరా బాబాతో పాటు మరో నలుగురిని కూడా ఈ కేసులో నిర్దోషులుగా ప్రకటించింది. తన మాజీ మేనేజర్ రంజిత్ సింగ్ హత్యకేసులో తనకు విధించిన శిక్షపై గుర్మీత్ రామ్ రహీమ్ దాఖలు చేసిన అప్పీల్ ను జస్టిస్ సురేష్ వార్ ఠాకూర్, మిగతా 12లో..

# తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలు

ఇక్కడ రాచరిక వ్యవస్థకు తావులేనేలేదు

తెలంగాణ పోరాటం స్ఫురించేలా చిహ్నాం

రాష్ట్రగీతం రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి అప్పగింత

మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేంవత్ రెడ్డి

న్యూఢిల్లీ,మే28: తెలంగాణలో రాచరిక వ్యవస్థకు తావులేదని, తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని, తెలంగాణ పోరాటాలు, చిహ్నాలు, తెలంగాణ తల్లి, గీతం స్ఫురించేలా తెలంగాణ చిహ్నాం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతలు కవి అందెశ్రీకి ఇచ్చామని, అందెశ్రీ ఎవరిని ఎంచుకుని గేయ రూపకల్పన చేస్తారనేది ఆయన ఇష్టమన్నారు. ఏ సంగీత దర్శకుడిని పెట్టి గేయ రూపకల్పన చేయాలనేది తనపనికాదన్నారు. రాష్ట్ర గేయ రూపకల్పన బాధ్యత అంతా అందెశ్రీ దేనని, తెలంగాణ చిహ్న రూపకల్పన నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మిగతా స్టేట్ రౌండప్ లో



# బెంగాల్‌లో భారీ మెజారిటీ మాదే..

ఒడిషాలో పూర్తిగా మాదే పైచేయి

ప్రధాని నరేంద్రమోదీ ఆశాభావం

కోల్‌కతా,మే28: దేశంలో సార్వత్రిక ఎన్నికలు దాదాపు క్లయిమాక్స్‌కు చేరాయి. జూన్ ఒకటిన చివర దశ పోలింగ్ జరగనుంది. దీంతో ఏడు విడతల పోలింగ్ జరిగినట్టే. ఎన్నికల మిగతా 2లో..



# ప్రజాభవన్‌ను పేల్చేస్తాం

ఆకతాయిల బెదరింపు కాల్‌గా గుర్తింపు

హైదరాబాద్,మే28: హైదరాబాద్ బేగంపేటలోని ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. కాసేపట్లో ప్రజా భవన్ పేలిపోతుందంటూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు మంగళవారం ఓ దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ప్రజాభవన్‌లో ఎక్కడా బాంబు దొరకకపోవడంతో అది ఫేక్ కాల్‌గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేపట్టారు. చివరికి ఆ కాల్ ఆకతాయిల పనిగా గుర్తించారు. ఫేక్ ఫోన్ కాల్‌పై మంత్రి సీతక్క స్పందించారు. తాము ప్రజలకు స్వేచ్ఛగా ప్రజాభవన్‌లోకి వచ్చే అవకాశం ఇస్తే ఇలాంటివి మిగతా స్టేట్ రౌండప్ లో



# బిఆర్‌ఎస్ వ్యతిరేకుల ఫోన్ల ట్యాపింగ్

మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారంతో పనులు

అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలం



హైదరాబాద్,మే28: ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలంలో మరిన్ని సంచలన విషయాలు బయటకు వచ్చాయి. దర్యాప్తు బృందానికి భుజంగరావు కీలక విషయాలు వెల్లడించారు. 'భారాసకు వ్యతిరేకంగా పనిచేసే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారంతో ట్యాపింగ్ చేశాం. భాజపా, కాంగ్రెస్‌లకు ఆర్థికంగా సాయపడే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. భారాసలో వ్యతిరేక స్వరం వినిపించే నేతల ఫోన్లు ట్యాప్ చేశాం. ఎస్ఓటీ, మిగతా స్టేట్ రౌండప్ లో

# తారెత్తిస్తున్న ఎండలు..

భగభగమండిపోతున్న భానుడు

దేశ రాజధాని ఢిల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత

7 రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ

జూన్ నుంచే భారీగా వర్షాలు

ఋతుపవనాల రాకతో ముందస్తుగా వానలు

భారత వాతావరణ శాఖ వెల్లడి



న్యూఢిల్లీ,మే28: దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు తారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఒకవైపు వేడి.. ఇంకోవైపు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఇక పిల్లలు, వృద్ధులు ఎండివేడిమికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పలు రాష్ట్రాల్లో భారీ స్థాయిల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో రాజధానిలో ప్రజలు హడలెత్తిపోతున్నారు. తాజా ఉష్ణోగ్రతల నేపథ్యంలో 7 రాష్ట్రాలకు కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్, పంజాబ్, హర్యానా, చండీఘర్, ఢిల్లీ, వెస్ట్ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వచ్చే మిగతా 2లో..

## నిజామాబాద్ జిల్లా యువకుడి బరితెగింపు

స్కానింగ్ కు వచ్చే
మహిళలపై వికృత చేష్టలు
న్యూడ్ ఫోటోలతో
ఆపరేటర్ బెదిరింపు
తన మాట వినకుంటే
సోషల్ మీడియాలోకి
ఫోటోలు
బాధిత మహిళ పోలీసుకు
ఫిర్యాదు
రంగంలోకి దిగిన
పోలీసులు, కేసు నమోదు

నిజామాబాద్,మే28: నిజామాబాద్ జిల్లా అయ్యప్ప స్కానింగ్ సెంటర్ మిగతా 2లో..

## చిన్నారులను విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠా

పక్కా సమాచారంతో
16మంది చిన్నారులకు రక్షణ
ఆర్ఎంపి డాక్టర్‌తో సహా
మరో ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్,మే28: చిన్నారులను విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠాను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ముఠా నుంచి 16 మంది చిన్నారులను మిగతా 2లో..

## ఆదిలాబాద్‌లో విత్తన దుకాణాల వద్ద స్వల్ప ఉద్రిక్తత

విత్తనాల కోసం బారులు తీరిన రైతులు

రైతులు పెద్దఎత్తున తరలిరావడంతో తోపులాట

రైతులపై పోలీసులు లాఠీ చార్జ్

రైతులపై పోలీసులు లాఠీచార్జ్ జరపలేదు: జిల్లా ఎస్పీ

లాఠీచార్జ్‌పై హరీశ్‌రావు ఆగ్రహం

పలు జిల్లాల్లో విత్తనాలకోసం రైతన్న కష్టాలు..

ఆగ్రో షాపుల ముందు పడిగాపులు



ఆదిలాబాద్,మే28: కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతల కష్టాలు అన్నిఇన్నీ కావు. సాగుకు నీరు లేక పంటలు ఎండిపోయాయి. పండిన ధాన్యం అమ్ముకుందామంటే మద్దతు ధర లేదు.చివరకు ఖరీఫ్ సీజన్ కోసం విత్తనాలు కొందామంటే అవి కూడా అందుబాటులో లేవు. విత్తనాల కోసం బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. బారులు తీరిన రైతులపై పోలీసులు లాఠీలు మిగతా స్టేట్ రౌండప్ లో

## పిచ్చోడిచేతిలో రాయిలా రేవంత్ పాలన

జయజయహే తెలంగాణగీతం గురించి తెలుసా?

రాజముద్రలో మార్పులపై మండిపడ్డ కేటీఆర్

హైదరాబాద్,మే28: తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పిచ్చోడి చేతిలోరాయిలా తయారయ్యిందని, రేవంత్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్ర గేయంలో మార్పులకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టగా, మిగతా 12లో..



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ఎన్టీఆర్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు**

**బాకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తదితరుల నివాళి**

**రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు**

**ఎన్టీర్‌కు నివాళి అర్పించిన తనయుడు బాలకృష్ణ**

**ఎన్టీఆర్ ఆర్శనిక నేత: మోడీ**

హైదరాబాద్,మే28: దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు మిగతా 2లో..



## సన్నబియ్యం టెండర్ల రద్దు

విపక్షాల పోరుతోనే రద్దు నిర్ణయం

మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,మే28: సన్నబియ్యం టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. సన్న బియ్యం టెండర్లను రద్దు చేసినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తమ వద్ద ఉన్న సన్నధాన్యంతో బియ్యం సరఫరా చేస్తామని పేర్కొన్నారు. దీంతో భారీ కుంభకోణానికి అడ్డుకట్ట మిగతా స్టేట్ రౌండప్ లో



# సంపాదకీయం

## ఎన్నికల ప్రక్రియను సంస్కరించాల్సిందే !

సుదీర్ఘంగా సాగుతున్న ఎన్నికల ప్రక్రియ..అదేపనిగా పలురకాల ఎన్నికలు..వేలాదికోట్ల రూపాయాల దుర్వినియోగం ప్రస్తుతం చూస్తున్నాం. ఇంతగా దేశమంతా ఎన్నికల కోసమే కసరత్తు జరిగితే అభివృద్ధి ఎలా జరుగుతుంది. ఇలా చూస్తూపోతే..ఎన్నికలు జరుపుకుంటూ పోతే ఇంకేన్నళ్లయినా నవభారతం ఎక్కడ సాధ్యం అవుతుంది. ఎక్కడ నిరుద్యోగం పోతుంది. ఎక్కడ ఆకటి చావులు పోతాయి. ఎక్కడ అభివృద్ధి సాగుతుంది. ఇది ప్రజలు ఆలోచించాలి. రాజకీయ నాయకులు వారి అసవరాల కోసం ఎన్నికల జమానాల ను సృష్టిస్తున్నారు. వారి స్వార్థం కోసం వరుస ఎన్నికలు కోరుకుంటున్నారు. ఈ తతంగం ఇక ఆగిపోతే తప్ప దేశానికి మరోమార్గం లేదు. అందుకు జమిలి ఎన్నికల నిర్వహణ తొలి అడుగుగా భావించాలి. ఎందుకంటే అదేపనిగా ఎన్నికలు జరగడం సరికాదు. తెలంగాణనే తీసుకుంటే నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు మేలో అంటే ఆరునెలల వ్యవధిలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. వారం రోజుల వ్యవధిలో ఓ ఎమ్మెల్సీ ఎన్నికకు ఉప ఎన్నిక జరిగింది. అలాగే అంతకుముందే పాలమూరులో మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. అలా కాకుండా ఒకే దఫాలో ఎన్నికలు జరిగితే గందరగోళం ఉండేది కాదు. ప్రభుత్వాలు కూడా తమ పనులను సజావుగా చేసుకునే వీలు కలుగుతుంది. ఎన్నికల కోడ్‌తో కేబినేట్ భేటీ కూడా నిర్వహించుకోలేని దౌర్భాగ్యం చూశాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మార్చి 16న మొదలైంది. ఎన్నికల కమిషన్ 18వ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ 70 రోజుల కిందట ప్రకటించగా శనివారం ఆరో దశ పోలింగ్ ముగిసింది. చివరి ఏడో దశ పోలింగ్ జూన్ 1న ముగిస్తే రెండు రోజుల తర్వాత 4వ తేదీ ఉదయం ఓట్ల లెక్కింపు మొదలై దాదాపు అదే రోజు ఫలితాలన్నీ వెలువడతాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ జూన్ 4 వరకూ కొనసాగుతుంది. అంటే అప్పటి వరకు ప్రభుత్వాలు స్వేచ్ఛగా పనిచేయడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. దేశంలో 142 కోట్లకు పైగా జనాభా ఉంటే, 97 కోట్ల మందికి పైగా ఓటర్లున్నారు. అయితే సాధారణ ఎన్నికల పక్రియ రెండున్నర నెలలకు పైగా సాగడం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గట్టిదని ప్రచారం చేసుకునేందుకు మాత్రమే పనికి వస్తుంది. మండు వేసవిలో జనం ఓట్లు వేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. అలాగే ఇంత సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రక్రియ సాగడం వల్ల కొత్త కార్యక్రమాలు ప్రకటించకుండా, ప్రారంభించకుండా ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేర్కొన్న భారత్‌లో ఇంత సుదీర్ఘ ప్రక్రియ అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎన్నికల బందోబస్తుకు వెళ్లే సాయుధ బలగాల తరలింపు, సిబ్బందిని తరలించడం వంటి పనుల కోసం ఏడు దశలకు పైగా పోలింగ్‌తో ఇంతటి సుదీర్ఘ పక్రియను అమలు చేయక తప్పడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం చెబుతోంది. డిజిటల్ యుగంలో కూడా దాదాపు 80 రోజులకు పైగా సాగే ఈ ఎన్నికలతంతు కారణంగా అనేక సమస్యలు వచ్చి పడుతున్నాయి. ఇంతటితో ఇది ఆగిపోవడం లేదు. మళ్లీ మళ్లీ అనేకానేక ఎన్నికలు వస్తూనే ఉంటాయి. అమెరికా రాజ్యాంగం ప్రకారం ప్రతి లీప్ సంవత్సరం నవంబర్ మాసంలో మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున అక్కడి అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా సజావుగా ఈ ప్రక్రియ పద్ధతి ప్రకారం సాగుతోంది. అలాంటి పద్ధతినే మనం అవలంబించాలి. వరుసగా ఎన్నికలను నిరోధించి దేశవ్యాప్తం ప్రతి ఐదేళ్లకు ఓ మారు ఎన్నికలు జరిగేలా ఓ రోజును నిర్ణయించాలి. అందుకు లనుగుణంగా చట్టం చేయాలి. దానిని తూచ తప్పకుండా పాటించేలా విధాన రూపకల్పన జరగాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలోపటిష్టమైన పద్ధతికి, కొన్ని విలువలకు ఇవి అద్దం పడుతున్నాయి. ఎన్నికల ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ అయిన ఓట్ల లెక్కింపు పోలింగ్ రోజున ఆ పక్రియ ముగిసిన వెంటనే అమెరికాలో మొదలవుతుంది. అమెరికాలోనే కాదు, అనేక ఐరోపా, ఆసియా దేశాల్లో కూడా ఇదే పద్ధతిని పార్లమెంటు, అధ్యక్ష ఎన్నికల్లో పాటిస్తున్నారు. మనకేమో మొదటి దశ పోలింగ్ ముగిసిన 45 రోజులకు ఫలితాలు వెలువడతాయి. ఇదంతా ఎందుకంటే మనమంతా కేవలం ఎన్నికలకే పరిమితం కారాదని గుర్తించాలి. ఇదంతా కేవలం రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా మార్చుకున్న ప్రక్రియగా గుర్తించాలి. ఇలాంటి ప్రక్రి వల్ల కలుగుతున్న నష్టాలను చర్చించాలి.ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముమ్మందు స్థానిక ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇలా వరుస ఎన్నికలతో ఖజానాపై భారం పడనుంది. ఇదంతా ప్రజలు కట్టిన డబ్బుల నుంచే వసూలు చేస్తారని తెలుసు. అలాగే రెండుచోట్లా పోటీచేయడం..ఓ చోట రాజీనామా చేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ఎమ్మెల్సీగా గెలిచిన వారు ఎమ్మెల్యేకో, ఎంపికో పోటీ చేయడం, ఉన్న పదవికి రాజీనామా చేయడం, అక్కడ మళ్లీ ఎన్నిక నిర్వహించడం, దానికి మళ్లీ డబ్బులు తగలెయ్యడం కూడా అవసరమా అన్నది కూడా చర్చించాలి. కెసిఆర్ మరోమారు అధికారం నిలుపుకోవడానికి ఆరు నెలల ముందే అసెంబ్లీని రద్దు చేశారు. దీంతో అసెంబ్లీకి, పార్లమెంట్‌కు వేర్వేరుగా ఎన్నికలు జరపాల్సి వచ్చింది. కేవలం కెసిఆర్ స్వార్థం కోసం తెలంగాణ ప్రజలు రెండుసార్లు ఓటేయాల్సి వచ్చింది. రెండుసార్లు ఖర్చులు భరించాల్సి వచ్చింది. ఇలా చేయాల్సి వచ్చినప్పుడు ఖర్చును ఎవరు భరించాలి అన్నది కూడా చర్చించాలి. జనగామ ఎమ్మెల్యే పదవి కోసం పల్లా రాజేశ్వర రెడ్డి ఎమ్మెల్సీగా రాజీనామా చేశారు. ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఖర్చును ప్రజలు ఎందుకు భరించాలో చర్చించాలి. రెండుచోట్ల పోటీ చేయడం, రాజీనామాలు చేయడం, వంటివన్నీ రాజకీయ నాయకుల ఖాతాలో వేయాలి. వారే ఖర్చులను భరించేలా చట్టం చేయాలి. అప్పుడే ఇలాంటి విపరీత పరిణామాలు సాగవు. రాహుల్ గాంధీ ఇప్పుడు రెండుచోట్లా పోటీ చేస్తున్నారు. అంతకు ముందు మోడీ, కెసిఆర్ కూడా రెండుచోట్లా పోటీ చేశారు. ఇవన్నీ ప్రజలపై భారం మోపేవే. ఇలాంటి దౌర్భాగ్యాలను అరికట్టాలి. ఇవన్నీ చూశాక అయినా జమిలి ఎన్నికలు ఎందుకో ఇప్పుడు చర్చించాలి. ఇలాంటి అనేకానేకంగా వచ్చిన సందర్భాలను చర్చించాలి. అప్పుడే మనకు రాజకీయ నాయకుల స్వార్థం కోసం ఎన్నిమార్లయినా ఎన్నికలకు వెళ్లాలన్న కుట్రలు ఛేదించాలి. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణకు పట్టుబట్టాలి. అప్పుడే మన ఖజానాపై వేలకోట్ల భారం తప్పుతుంది.

## చిన్నారులను విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠా

మొదటిపేజీ తరువాయి..

కాపాడారు. వీరిలో కొందరు ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నట్టు గుర్తించారు. ఇటీవల మేడిపల్లిలో చిన్నారి విక్రయంతో ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నాలుగు రోజుల క్రితం పీర్జాదిగూడలో రూ.4.50లక్షలకు ఆర్‌ఎంపీ డాక్టర్ శోభారాణి శిశువును విక్రయించారు. ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయడంతో ముఠాగుట్టు రట్టయింది. మొత్తం 16 మంది చిన్నారులను ఈ ముఠా విక్రయించినట్టు నిర్ధరించారు. కేసు వివరాలను రాచకొండ సీపీ తరుణ్ జోషి మంగళవారం మీడియాకు వెల్లడించారు. 'ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేశాం. ఇటీవల మేడిపల్లిలో శోభారాణి, సలీం, స్వప్నలను అరెస్టు చేశాం. వారిని అరెస్టు చేసిన సమయంలో ఇద్దరు చిన్నారులను రక్షించాం. సంతానం లేని వారికి పిల్లలను విక్రయిస్తున్నట్టు గుర్తించాం. దిల్లీ, పుణె నుంచి చిన్నారులను తీసుకొచ్చి అమ్ముతున్నట్టు దర్యాప్తులో తేలింది. దిల్లీ, పుణెలో ఉన్నవారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం వెళ్లింది. తల్లిదండ్రుల నుంచి రూ.50వేలకు కొనుగోలు చేసి.. రూ.1.80 లక్షల నుంచి రూ.5.50 లక్షల వరకు చిన్నారులను విక్రయిస్తున్నారు' అని రాచకొండ సీపీ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌దే విజయం

ఖమ్మం,మే28: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులే గెలిచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గ్రాడ్యుయేట్స్ తిరస్కరించారని వెల్లడించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలువబోతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ నాయకులతో కలిసి ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. రాకేశ్ రెడ్డికి మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోసకారి అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ పట్ల బాధ్యత, అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. తెలంగాణ చిహ్నం మారిస్తే ప్రజల బతుకులు మారవని ఆగ్రహం వ్యక్తంచేశారు. గొలుసుకట్టు చెరువులకు రూపకల్పన చేసిందే కాకతీయ రాజులన్నారు. తెలంగాణ అభివృద్ధికి గోల్కొండ నవాబులు చేసిన కృషిని మరువొద్దని సూచించారు.

# తెలంగాణలో విద్యుత్ సమస్య లేదు

మొదటిపేజీ తరువాయి..

వెదవ పనులు తాము చేయమని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో చర్చించాల్సిన ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని, ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అవన్నీ చర్చిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమర్శలు, ఆరోపణలతో అధికారుల బదిలీలు జరిగాయన్నారు. తెలంగాణలో అలాంటి ఆరోపణలకు ఏమాత్రం తావులేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నిపుణులు చెప్పింది మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దాని ఆధారంగానే ముందుకు వెళ్తామన్నారు. అత్యంత పాదర్శకంగా తమ పాలన సాగుతోందన్న సీఎం రేవంత్, ఈ విషయంలో ప్రత్యర్థి పార్టీలు విమర్శించే అవకాశం లేదన్నారు.

తెలంగాణ గేయానికి సంబంధించిన పనులను వేరేవాళ్లకు అప్పగించడంపై వస్తున్న విమర్శలపైనా మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ గేయానికి సంబంధించిన పనులను అందెశ్రీ అప్పగించామన్నా రు. ఎవర్ని తీసుకుంటారనేది ఆయన ఇష్టమన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నం రూపకల్పన రుద్ర రాజేశంకి ఇచ్చామన్నారు. తెలంగాణ అంటే రాచరికానికి వ్యతిరేకమని, త్యాగాలు పోరాటాలు గుర్తుకు వస్తాయన్నారు. అవి గుర్తుకు వచ్చేలా చిహ్నం, గేయం రూపొందిస్తున్నామని తెలియజేశారు. మిగతా విషయాల్లో తాను జోక్యం చేసుకోనన్నారు సీఎం. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగింది అని తాను ముందే చెప్పానని తెలిపారు. గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచారు, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టామని చెప్పారు. మరోవైపు.. రాష్ట్రంలో తన పాలన అత్యంత పారదర్శకంగా సాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రత్యర్థి పార్టీలు విమర్శించే అవకాశం కూడా ఇవ్వడంలేదని చెప్పారు. తెలంగాణ అంటేనే రాచరికనికి వ్యతిరేకమని.. త్యాగాలు, పోరటాలు గుర్తొస్తాయన్నారు. అవే గుర్తుకు వచ్చేలా చిహ్నం, గేయం రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ గేయానికి సంగీతం సమకూర్చడం సహా మొత్తం వ్యవహారాన్ని అందెశ్రీకే అప్పగించామన్నారు. కీరవాణి వ్యవహారంతో తనకు సంబంధం లేదని.. ఎవరితో సంగీతం చేయించుకోవలనేది అందే శ్రీ నిర్ణయనికే వదిలేశామని చెప్పారు. రాజముద్ర రూపకల్పనకు బాధ్యత ఇచ్చింది ఫైన్ ఆర్ట్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆయన తెలంగాణ నిజామాబాద్ బిడ్డ అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అంత హింస జరిగిన తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు.. రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో వేడుకలు జరిగాయని.. ఎక్కడ హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం అంటూ పేర్కొన్నారు. రాష్ట్ర చిహ్నంలో రాచరికపు పోకడలు ఉండకూడదన్నదే తమ విధానమన్నారు. తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు గుర్తొస్తాయ్.. అందుకే రాష్ట్ర కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నామన్నారు. కొత్త చిహ్నం పనిని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌కు, కళాకారులకు అప్పగించామన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన చేసే పనిని అందెశ్రీకి అప్పగించామని.. ఎవరితో సంగీతం చేయించుకుంటారో తమకు సంబంధం లేదన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీకి ఆహ్వానం అందిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జ్యూడీషియల్ విచారణ మూడు బ్యారేజీలకే పరిమితమని.. కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్లపై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. నివేదిక తర్వాత తదుపరి నిర్ణయం ఉంటుందన్నారు.

# రారెత్తిస్తున్న ఎండలు..

మొదటిపేజీ తరువాయి..

ఐదు రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసింది. విదర్భ, ఈస్ట్ ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని స్పష్టం చేసింది.విదర్భలో రాబోయే 5 రోజులు పొడి వాతావరణం ఉంటుందని.. మరి కొన్ని నగరాలు 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. విదర్భలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్‌లో 45.6 డిగ్రీల సెల్సియస్‌ను తాకింది. గత పదేళ్లలో ఈ స్థాయిలో ఉష్ణోగ్రత నమోదు కావడం ఇదే. అకోలా, అమరావతి, యావత్మాల్‌లో ఉష్ణోగ్రతలు దాదాపు 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా సాధారణ రుతుపవనాలు ముందే వస్తున్నాయి.. దీని వల్ల ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖతెలిపింది. ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని రాష్ట్రాల్లో రుతుపవనాల ప్రభావం తక్కువగా ఉండవచ్చని ఐఎండీ అధికారులు చెప్పుకొచ్చారు. జూన్, సెప్టెంబర్ మధ్య దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

అలాగే, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లోని గంగా ప్రాంతం, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఈశాన్య రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని చీఫ్ చెప్పారు. కాగా, జూన్- సెప్టెంబర్ మధ్య సగటు (ఎల్‌పీఏ)లో 106 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి చీఫ్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సహా వాయువ్య భారతదేశంలో సాధారణ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

ఇక, వర్షాధార వ్యవసాయ రంగంలో కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇందులో రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాలు ఉన్నాయి.జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ మధ్య దేశం మొత్తం 87 సెంటీ మీటర్ల సగటు వర్షపాతం నమోదు అవుతుందని ఐఎండీ చీఫ్ మహాపాత్ర చెప్పారు. మధ్య భారతం, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. నైరుతి రుతుపవనాలు దక్షిణ, తూర్పు మధ్య బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలకు విస్తరించాయని పేర్కొన్నారు. రాబోయే ఐదు రోజులలో రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరిలోని కొన్ని ప్రాంతాల్లో ఈశాన్య రాష్ట్రాలలోకి ప్రవేశించడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పాడుతాయి.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

మొదటిపేజీ తరువాయి..

ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళురల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొన్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాలను మార్చిన నేత ఎన్టీఆర్ అని కీర్తించారు. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని దుగ్గుబాటు పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని.. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళురల్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద రఘురామకృష్ణం రాజు నివాళులర్పించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ విజయం సాధించబోతోందన్నారు. ఏడు రోజుల్లో ఏపీలో టీడీపీ అధికారం చేపట్టబోతోందన్నారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి తాను ఎన్టీఆర్ అభిమానిని అని అన్నారు. 1991లో ఎన్టీఆర్‌ను కలిసిన సందర్భం తన జీవితంలో మధురమైన క్షణాలు అని రఘురామ పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాదిరి మానవత్వం ఉన్న నేతలు శతాబ్దంలోనే లేరన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది అతిపెద్ద స్థాయి అని.. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవిస్తోందన్న నమ్మకం తనకుందన్నారు. అంబేద్కర్, పూలే మాదిరి.. ఎన్టీఆర్ జయంతిని కూడా రెండు రాష్ట్రాలప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని రఘురామ డిమాండ్ చేశారు. టీడీపీ నేత కంభంపాటి రామ్మోహనరావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. జూన్ 4న ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. ఏపీలో అధికారంలోకి వచ్చాక తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి గౌరవం ఉండేలా చూస్తామన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి కంభంపాటి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ 101 జయంతి సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, ఎర్రబెల్లి దయాకర్రావు, కాట్రగడ్డ ప్రసూన, బక్కిన నరసింహులు తదితరులు నివాళురల్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన ఎర్రబెల్లి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌ను గొప్పతనాన్ని స్మరించుకున్నారు. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ తనకు దైవ సమానులు అని.. తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన నాయకుడు అని అన్నారు. తాను మెదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిని.. 25 ఏళ్ళ వయస్సుకే తనకు ఎన్టీఆర్ వరంగల్ జిల్లా పార్టీ పదవి ఇచ్చారని అన్నారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతోనే 26 ఏళ్ళకే తాను ఎమ్మెల్యేగా పోటీ చేశానని ఎర్రబెల్లి చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ తెలుగువారికి గర్వకారణం అని.. పెన్షన్లు, కిలో రెండు రూపాయల బియ్యం పరిచయం చేశారని కీర్తించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చెప్పుకొచ్చారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్మరించుకున్నారు. 'ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుణ్ణి స్మరించుకుంటున్నాం. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన.. ఎంతో దార్శనికత గల నాయకుడు. సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను ప్రజలు ఇప్పటికీ తలచుకుంటారు. ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం' అని మోదీ పేర్కొన్నారు. తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన



మహనీయుడని, ఎన్టీఆర్ పథకాలనే అందరూ అవలంబిస్తున్నారని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రంలో ఘనంగా జరుగుతున్నాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పిస్తున్నారు. నందమూరి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఘనంగా ఎన్టీఆర్‌కు అంజలి ఘటించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద తన తండ్రికి నివాళులు అర్పించిన బాలయ్య.. మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ అంటే ఒక శక్తి.. తెలుగువారి ఆరాధ్యదైవం. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా, అలాగే రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు. ఇప్పుడంతా ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలనే అవలంబిస్తున్నారు. చదువుకి ఆయన ఎంత ప్రాధాన్యత ఇచ్చారో అందరికీ తెలుసు. సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా ఉన్న సమయంలోనే రాజకీయాల్లోకి వచ్చి.. అక్కడ కూడా పెనుమార్పుని తీసుకొచ్చారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్నిచాటి చెబుతూ.. సామాన్య ప్రజలలో సైతం రాజకీయ చైతన్యం తీసుకొచ్చారు. ఎందరినో ఆయన రాజకీయాలలోకి తీసుకొచ్చారు. ముఖ్యంగా అధికారానికి దూరంగా ఉన్న బడుగు, బలహీనవర్గాలకు పదవులు ఇచ్చి.. ఎంతగానో ప్రోత్సహించారు. ఎన్నో సంస్కరణలు, మరెన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయనకే సొంతం. పార్టీ నాయకులతో కలిసి తన తండ్రికి నివాళులర్పించిన బాలకృష్ణ.. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఆ మహానుభావుడు నటకు విశ్వవిద్యాలయమని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని ఎంతోమంది అందిపుచ్చుకున్నారని వెల్లడించారు. తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. నాన్నగారి స్ఫూర్తితో మరింతగా ప్రజలకు సేవ చేస్తాం' అని నందమూరి బాలకృష్ణ చెప్పుకొచ్చారు.

## రఫాపై దాడి చేయడం తప్పే..

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. సాధారణ ప్రజలకు ఎలాంటి హాని చేయకూడదని అన్ని రకాలుగా ప్రయత్నం చేసిన కూడా ఈ విషాదకర ఘటన జరిగిపోయిందన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తామన్నారు. అలాగని అంతర్జాతీయ ఒత్తిడికి లొంగే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని స్పష్టం చేశారు. అంతిమ విజయం సాధించే వరకు యుద్ధం ఎట్టి పరిస్థితిలో ఆపబోమని చెప్పుకొచ్చారు. కాగా, మరోవైపు హమాస్ కమాండర్లు ఉన్నారనే సమాచారంతోనే ఈ దాడి చేశామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఇక, రఫాపై దాడిని తక్షణం నిలిపివేయాలని ఒకవైపు అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఆదేశాలు జారీ చేయగా.. ఇంకో వైపు.. అమెరికా సహా ప్రపంచమంతా యుద్ధం ఆపేయాలని కోరుతున్నా ఇజ్రాయెల్ పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో.. సురక్షిత ప్రాంతంగా ఇజ్రాయెలే ప్రకటించిన తల్ అల్ సుల్తాన్ ప్రాంతంలో దాడులు జరిగాయి. అప్పటికే అక్కడ గుడారాలు వేసుకుని ఉన్న పాలస్తీనా ప్రజలు 45 మంది మృతి చెందారు. 60 మందికి గాయాలయ్యాయి.ఇక, ప్రాణాలు కోల్పోయిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. ఈ దాడికి సంబంధించి హృదయ విదారక దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు, ఇజ్రాయెల్‌కు అత్యంత సన్నిహిత దేశాలైన అమెరికా, ఫ్రాన్స్ సహా స్పెయిన్, ఇటలీ, ఐర్లాండ్, నార్వే, ఈజిప్టు, ఖతార్, తుర్కియేలు తీవ్రంగా ఖండించాయి. అంతర్జాతీయ చట్టాలను గౌరవించడంతో పాటు తక్షణం కాల్పుల విరమణ పాటించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్ కోరారు. కాగా.. రఫాలో ఇజ్రాయెల్ దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. 45 మంది సామాన్య పౌరుల ప్రాణాలను బలిగొన్న ఈ ఘటనపై విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై ఐక్యరాజ్య సమితి ఇజ్రాయెల్ ప్రభుత్వ చర్యలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ దారుణాలను ఆపాలని వార్నింగ్ ఇచ్చింది. అనేక మంది మృతికి కారణమైన ఇజ్రాయెల్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని యూఎన్ వెల్లడించింది. గాజాలో అసలు సురక్షితమైన ప్రాంతమే లేదు.. ఈ ఘోరాన్ని తక్షణమే ఆపాలి అంటూ ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కోరారు. కాగా, రఫాలో ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ భీకర దాడులకు దిగింది. ఈ ఘటనలో 45 మంది పాలస్తీనా పౌరులు తమ ప్రాణాలను కోల్పోయారు. ఇందులో 200 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. దాడి జరిగిన తల్ అల్ సుల్తాన్ ప్రాంతాన్ని సురక్షితమైనదిగా ఇజ్రాయెలే వెల్లడించింది. దీంతో చాలా మంది ఇక్కడకు వచ్చి తలదాచుకోగా.. ఇప్పుడు ఆ ప్రాంతంపైనే దాడి చేయడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అయితే, ఎంత హెచ్చరించినా ఇజ్రాయెల్ పద్ధతి మార్చుకోవడం లేదు అని ఐరాస మానవ హక్కుల విభాగం హై కమిషనర్ వోల్కర్ టర్క్ అన్నారు. ఈ ఘటన జరిగిన ప్రాంతంలోని దృశ్యాలు చాలా భయానకంగా ఉన్నాయన్నారు.

## ఢిల్లీ లిక్కర్‌స్కాంలో మరో సంచలనం

మొదటిపేజీ తరువాయి..

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు కోర్టుకు చెప్పడం సంచలనంగా మారింది. ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసంలో కవిత తన టీం సభ్యులను కేసీఆర్‌కు పరిచయం చేశారని.. ఈ సందర్భంగా లిక్కర్ వ్యాపారం గురించి వారి వద్ద నుంచి కేసీఆర్ అడిగి తెలుసుకున్నారని ఈడీ తెలిపింది. కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనల సందర్భంగా ఈడీ కేసీఆర్ ప్రస్తావనను తీసుకు వచ్చింది.ఢిల్లీ




అధికారిక నివాసంలోనే లిక్కర్ స్కాం భాగస్వాములను కేసీఆర్‌కు పరిచయం చేసిన కవిత.ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక నిందితుడుగా ఉన్న గోపీ కుమరన్.. ఈ స్కాంలో కేసీఆర్ పాత్రపై స్పష్టంగా రికార్డు చేశారని ఈడీ తెలిపింది. కేసీఆర్ అధికారిక నివాసంలో జరిగిన భేటీలో మద్యం వ్యాపారంలో వివరాలతో పాటు లంచంగా ఇచ్చిన డబ్బులు.. ఇతర వివరాల గురించి మాట్లాడుకున్నారని ఈడీ స్పష్టం చేసింది. ఈడీ వాదనలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలోనూ సంచలనంగా మారనున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చినప్పటి నుండి ఎప్పుడూ కేసీఆర్ అనే పేరు ప్రస్తావన రాలేదు. ఈ వ్యవహారం అంతా కేసీఆర్‌కు తెలియదనే అనుకున్నారు. కేసు బయటకు వచ్చిన తర్వాత ఓ సందర్భంలో కవితపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారని మీడియాలో ప్రచారం జరిగింది. అయితే ఈ కేసు విషయంలో బీఆర్‌ఎస్ పార్టీ పూర్తిగా కవితకు అండగా నిలిచింది. న్యాయపరమన సాయం అందించింది. మొదట్లో ఈడీ విచారణకు పిలిచినప్పుడు అరెస్ట్ చేయకుండా న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకున్నారు. అన్నీ కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగినప్పటికీ.. ఎప్పుడూ ఆయన పేరు తెర ముందుకు రాలేదు. అనూహ్యంగా ఈడీ .. ఈ స్కాం గురించి మొత్తం ముందే కేసీఆర్‌కు తెలుసని వాదించడం అనూహ్యంగా మారింది. గోపికుమరన్ అనే నిందితుడు... ఎప్పుడో తన వాంగ్మూలంలో స్పష్టంగా రికార్డు చేసి ఉంటే ఇప్పటి వరకూ ఏ దశలోనూ ఆ విషయాన్ని కోర్టులకు చెప్పడం లేదా.. మరో విధంగా బయటకు తెలిసేలా చేయకపోవడం రాజకీయవర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. ఈడీ ఆషామాషీగా కేసీఆర్ ప్రస్తావన తీసుకు వచ్చి ఉండదని.. ఖచ్చితంగా ఆయనను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయని అందుకే కోర్టు ముందు పెట్టారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మార్చి పదిహేనో తేదీన ఈడీ అధికారులు కవితను అరెస్టు చేశారు. అప్పట్నుంచి జైల్లోనే ఉన్నారు. బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా కేసీఆర్ పేరు బయటకు రావడంతో బీఆర్‌ఎస్‌లోనూ గందరగోళం ఏర్పడే పరిస్థితి కనిపిస్తోంది.

## నిజామాబాద్ జిల్లా యువకుడి బరితెగింపు

మొదటిపేజీ తరువాయి..

ఆపరేటర్ బరి తెగించారు. స్కానింగ్ సెంటర్ కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు చేయడం మొదలు పెట్టాడు. స్కానింగ్ కు వచ్చే మహిళలు, యువతుల న్యూడ్ ఫోటోలు, వీడియోలను వారి తెలియకుండా చిత్రీకరించేవాడు. అతని కామానికి పసిగట్టలేని మహిళలు, యువతులు స్కానింగ్ చేస్తున్నాడు అనుకునేవారు. డాక్టర్ స్కానింగ్ రాసాడు.. స్కానింగ్ సెంటర్ కు వెళ్లామా.. తీసుకున్నామా.. వైద్యుడి దగ్గర చెకప్ చేయించుకుని మందులు తీసుకుందామా.. అనే అలోచనలోనే ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ చేసి, స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ తన వికృత బుద్దిని చూపించుకున్నాడు. యువతుల, మహిళల న్యూడ్ ఫోటోలు తీసి వారికి చూపించడం మొదలు పెట్టాడు. దీంతో భయంతో మహిళలు అతని వద్దకు వెళ్లేవారిపై తన కామాన్ని తీర్చుకునేవాడు. అలా కొద్దిరోజులుగా తన వ్యవహారం కొనసాగించాడు.తన మాట వినకుంటే వారి సోషల్ మీడియా లో వైరల్ గా ఫోటోలు పెట్టి ఇంకా వీడియోలు కూడా వున్నాయంటూ బెదిరించేవాడు. అయితే ఓ మహిళకు ఫోన్ ఇతని వద్దనుంచి ఫోన్ కాల్ వచ్చింది. నీ ఫోన్ చెక్ చేస్కో అంటూ మాట్లాడాడు. తన ఫోన్ చెక్ చేసుకున్న మహిళ షాక్ కు గురైంది. తన న్యూడ్ ఫోటోలు రావడంతో భయాందోళనకు గురైంది. అయితే మళ్లీ స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ నుంచి కాల్ రావడం ఆమెను తను చెప్పినట్లు చేయాలని బెదిరించాడు. ఈ విషయం ఎవరికి చెప్పకూడదని చెప్తే వీడియోలు కూడా బయట పెడతానని చెప్పాడు. అయితే బాధిత మహిళ పోలీసుకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ గా మారడంతో న్యూడ్ ఫోటో ల చిత్రీకరణ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్కానింగ్ సెంటర్ కు నోటీసు లు జారీ చేశారు. వివరణ ఇవ్వాలని జిల్లా వైద్య అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ వ్యవహారం నిజామాబాద్ లో చర్చకు దారితీసింది. స్కానింగ్ సెంటర్లకు వెళ్లాలంటే మహిళలు, యువతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## లాభాల వాటా జూన్ నెలలోనే చెల్లించాలి

మందమర్రి , మే 28(ప్రజాజ్యోతి) :
లాభాల వాటా జూన్ నెలలోనే చెల్లించాలని మందమర్రి ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ జే. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతీ సంవత్సరం లాభాల వాటా గత ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం సెప్టెంబరు, అక్టోబరు నెలలో ఓట్ల కోసం ఇవ్వడం జరిగిందన్నారు.



కానీ మార్చ్ నెలతోనే ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని, ఏప్రిల్ మే నెలలలో ఆడిటింగ్ చేసి ప్రతీ సంవత్సరం జూన్ నెలలోనే లాభాల వాటా ఇవ్వాలన్నారు. తద్వారా కార్మికుల పిల్లలు స్కూల్, కాలేజ్ లలో ఫీజుల భారం పడకుండా కార్మికులకు దోహదం కలుగుతుందన్నారు. కార్మికుల నుండి ఐ.టి. డబ్బులను ముందే ఎలా తీసుకుంటున్నారో అదేవిధంగా యాజమాన్యం లాభాల వాటాను జూన్ నెలలోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీ%డ%ఎండి ఎన్. బలరామ్ నాయక్ ఎలక్షన్ ముగింపు దశ తర్వాత ముఖ్యమంత్రిని కలిసి సింగరేణి లాభాల ఆడిటింగ్ వివరాలు తెలుపనున్న దృష్ట్యా వివరాలతో పాటు లాభాల వాటాను కూడా జూన్ నెలలోనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు వెల్దో సుదర్శన్, ఎర్ర శ్రీనివాసరెడ్డి ఏరియా నాయకులు చొప్పరి రామస్వామి, అశోక్ కుమార్, బిరుదుల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## శివైక్యం చెందిన శివుని నంది వాహనం

రామకృష్ణాపూర్, మే 28, ప్రజాజ్యోతి:–
రామకృష్ణాపూర్ పట్టణ పరిధిలోని (ఎద్దు) శివుని నంది వాహనము శివైక్యం



చెందినదని (ప్రాణం విడిచిందని) మూగజీవుల సేవా సంఘం వారికి తెలపడంతో సనాతన సంస్కృతి సాంప్రదాయాల పద్ధతిలో మంత్రోచ్చారణలతో పసుపు, కుంకుమ, కర్పూరం హారతి, కొబ్బరి కాయతో సగర్వంగా భూమాత ఒడికి చేర్చబడిందని తెలిపారు. మంచిర్యాల జిల్లా పట్టణ ప్రాంత వాసులకి వివరిస్తూ, మూగజీవులకు ఎలాంటి ఆపద వాటిల్లిన మూగజీవుల సేవా సంఘం మంచిర్యాల వారికి తెలియపరచవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మూగజీవుల సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ వేముల హరిప్రసాద్, కోశాధికారి రమణరావు, అసిస్టెంట్ కోశాధికారి మర్రి స్వామి, మహేష్, సన్నీ, శ్రావణ్ కుమార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం

మందమర్రి , మే 28(ప్రజాజ్యోతి) :
పది రోజుల పాటు విదేశీ పర్యటన ముగించుకొని మంగళవారం హైదరాబాదుకు వచ్చిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి అఖిల భారత యాదవ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ



నాయకులు బండి సదానందం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సదానంద మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా తమ ఎమ్మెల్యే కార్యచరణతో పని చేస్తున్నారని తెలిపారు. 3 చెన్నూరులో రైతు సంక్షేమం కోసం పక్కా ప్రణాళికలతో పని చేస్తున్నారని చెప్పారు. ఇటీవల అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి తగు విధంగా చేయూత అందించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్టులకు సన్మానం

మందమర్రి , మే 28(ప్రజాజ్యోతి) :
మున్నూరు కాపు జర్నలిస్టులను పట్టణ కాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం మందమర్రి పట్టణంలోని మున్నూరు కాపు



సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మిట్ట లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నుకోబడ్డ మున్నూరు కాపు జర్నలిస్టుల సన్మాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ గాండ్ల సంజీవ్ తో పాటు పట్టణ మున్నూరు కాపు విలేఖరులు సకినాల శంకర్, పార్వతి రాజిరెడ్డి, మాదాసు కుమార్, క్రాంతి కుమార్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మిట్ట లక్ష్మణ్ పటేల్, ప్రధాన కార్యదర్శి పార్వతి రాజిరెడ్డి పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకం సంతోష్, గౌరవాధ్యక్షులు పోలు శ్రీనివాస్, సారం సతీష్, యూత్ అధ్యక్షులు తోట సురేందర్, పట్టణ ఉపాధ్యక్షులు దాసరి జనార్ధన్, పాదం రవీందర్, సాతిని శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్యదర్శి బద్రి సతీష్, కాసార్ల శ్రీనివాస్,బట్టు రాజ్ కుమార్, బొలిశెట్టి రాజయ్య, డాక్టర్ శంకర్, గాండ్ల రవీందర్, బీరవేన వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ లో తవక్కల్ విద్యార్థుల ప్రతిభ

రామకృష్ణాపూర్, మే 28, ప్రజాజ్యోతి:–
సెమ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఇటీవల దేశ వ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ సెమ్స్ ఒలింపియాడ్ 2024లో మంచేరియల్ జిల్లాలోని తవక్కల్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ఆ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ తెలిపారు. రామకృష్ణాపూర్ బ్రాంచ్ కు చెందిన జె.అంబిక, జె.సాత్విక్ వర్మ ఆల్ ఇండియా మొదటి ర్యాంక్ సాదించారన్నారు. మంచేరియల్ బ్రాంచ్ నందు మాలీహ అంజూమ్, మందమర్రి బ్రాంచ్ లో పి.హర్షిత్ లు ఆల్ ఇండియా మొదటి ర్యాంక్ సాధించారని తెలిపారు. నేషనల్ మొదటి ర్యాంకులు సాధించిన నలుగురు విద్యార్థులను వారి తల్లిదండ్రులను మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. గత మూడేళ్ళుగా జాతీయస్థాయి లో నిర్వహిస్తున్న సెమ్స్ ఒలింపియాడ్ లో తవక్కల్ విద్యార్థులు నేషనల్ ర్యాంకులు ప్రతి సంవత్సరం సాధిస్తున్నారని తెలిపారు. ఈ నేషనల్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జులై నెలలో హైద్రాబాద్ లో జరిగే కార్యక్రమంలో కాష్ అవార్డ్ , గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రం అందిస్తారన్నరు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కేవలం ఒలింపియాడ్ లోనే కాకుండా తమ విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విషయం తెలిపారు. ఈ సంవత్సరం నుంచి తమ విద్యా సంస్థలన్నింటిలో పూర్తి స్థాయి లో ఐఐటీ



మొదలుపెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ అంగన్వాడి స్కూల్ ద్వారా పౌష్టిక ఆహారం అందజేస్తాం

### జిల్లా వెల్ఫేర్ అధికారి చిన్నయ్య

రామకృష్ణాపూర్, మే 28, ప్రజాజ్యోతి:
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ జ్యోతి నగర్ లో వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ దృష్టికి వార్డులోని కొంతమంది మహిళలు తమ కాలనీలో అంగన్వాడి సెంటర్ లేనందున అంగన్వాడికి



సంబంధించిన పౌష్టికాహారం అందరికీ అందడం లేదని తెలిపారు.కొంతమందికి మాత్రమే సుభాష్ నగర్ మార్కెట్ అంగన్వాడి సెంటర్ ద్వారా అందుతుందని అన్నారు. సమస్యపై స్పందించిన కౌన్సిలర్ పుల్లూరు సుధాకర్ జిల్లా వెల్ఫేర్ అధికారి చిన్నయ్య దృష్టికి సమస్యను ఫోన్ ద్వారా తెలిపారు.గత రెండు సంవత్సరాల క్రితం జ్యోతినగర్ లో అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలని అప్పటి జిల్లా వెల్ఫేర్ అధికారికి తెలియజేయగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన వెళ్లిందని అధికారులు తెలిపిన విషయాన్ని కౌన్సిలర్ వెల్ఫేర్ అధికారి చిన్నయ్యకు తెలపడం జరిగింది. ఇందుకు స్పందించిన జిల్లా వెల్ఫేర్ అధికారి రెండో వార్డ్ జ్యోతి నగర్ లో కౌన్సిలర్ సుధాకర్ తో కలసి పర్యటించి వార్డులోని కొంతమంది మహిళలతో అంగన్వాడి సెంటర్, పౌష్టికాహారం అందించే విషయంపై మాట్లాడి సమస్య ఉందని తెలుసుకొని సుభాష్ నగర్ అంగన్వాడి టీచర్ ను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జ్యోతినగర్ లో అంగన్వాడి సెంటర్ సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని తెలుసుకొని తక్కువ సంఖ్య ఉన్న అంగన్వాడి సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుమతితో జ్యోతి నగర్ లో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని దీనికి సంబంధించి పూర్తిస్థాయి రిపోర్టు ఇవ్వాలని అక్కడే ఉన్న అంగన్వాడి సూపర్వైజర్ సరితను వెల్ఫేర్ అధికారి ఆదేశించారు. తాత్కాలికంగా సుభాష్ నగర్ అంగన్వాడి సెంటర్ టీచర్ గీతా ద్వారా జ్యోతి నగర్ లోని అర్హులందరికీ అంగన్వాడి ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను నిబంధనను అనుసరించి అందజేయాలని తెలిపారు. తాత్కాలిక సెంటర్ ను ఏర్పాటు చేస్తే సహాయ సహకారాలు అందజేయాలని కౌన్సిలర్ ని వెల్ఫేర్ అధికారి కోరగా, అన్ని విధాలుగా సహకరిస్తామని కౌన్సిలర్ వెల్ఫేర్ అధికారికి తెలిపారు. సమస్య ఉందని తెలిపాగానే సమస్య పరిష్కారానికి కృషి చేసిన వెల్ఫేర్ అధికారికి చిన్నయ్యకు, సూపర్వైజర్స్ సరితకు కౌన్సిలర్ పుల్లూరు సుధాకర్ వార్డు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## రిటైర్డ్ కార్మికుల 11వ వేజ్ బోర్డ్ రివైజ్డ్ పెన్షన్, గ్రాట్యుటీ ఎప్పుడిస్తరు

### సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్–సిఐటియు

రామకృష్ణాపూర్, మే 28, ప్రజాజ్యోతి:–
రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తా నందు రిటైర్డ్ కార్మికులు సారయ్య, సత్యనారాయణ, కొప్పుల.రఘు, మహేందర్, కిష్టయ్య, రాములను కలుసుకున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, వడ్లకొండ.ఐలయ్య లు మాట్లాడుతూ 01జూన్ 2021 నుండి 31ఏప్రిల్ 2023 వరకు వివిధ కారణాల రీత్యా ఇన్ వాలిడేషన్ సర్వీసు పూర్తి చేసి దిగిపోయిన కార్మికులకు ఇప్పటివరకు 11వ వేతన ఒప్పందం ప్రకారం నూతన పెన్షన్ చెల్లించాల్సి ఉండగా చెల్లించడం లేదని అన్నారు.గతంలో రిటైర్డ్ కార్మికుల సమస్యల పట్ల సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఇచ్చిన లేఖకు స్పందించి రిటైర్డ్ కార్మికుల వివరాలను అడిగిన యాజమాన్యం మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు వారికు కొత్త పెన్షన్ ఇవ్వకుండా ఆలస్యం చేయడం, పెన్షన్ ఆర్డర్లు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. 20 లక్షల కన్నా గ్రాటేడ్ తక్కువ వచ్చిన వారికి కూడా కొత్త బేసిక్ ప్రకారం లెక్క చేసి మిగిలిన గ్రాట్యుటీ డబ్బులను వెంటనే చెల్లించాలని, యాజమాన్యం సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం చేసుకొని నూతన రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్లు ఇచ్చి కొత్త పెన్షన్ పెన్షన్ ఏరియర్స్ వెంటనే



చెల్లించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎంపిఎఫ్, గ్రాట్యుటీ మెడికల్ కార్డు పెన్షన్ ఆర్డర్ కాపీలను రిటైర్మెంట్ రోజునే గనుల పైన ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కౌంటింగ్ ప్రక్రియను పారదర్శ కంగా నిర్వహించాలి

### రిటర్నింగ్ అధికారి రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజాజ్యోతి)
ఎన్నికల కమిషన్ నిబంధన లను పాటిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను





సజావుగా నిర్వహిం చాలని అదిలాబాద్ పార్లమెం టు నియోజకవర్గ రిటర్నింగ్ అ ధికారి కలెక్టర్ రాజర్షిషా అధికా రులను ఆదేశించారు. స్థానిక టీటీడీసి లో అదిలాబాద్,బోథ్, పాల్ టెక్నికల్ కాలేజ్ లో నిర్మ ల్, ముదోల్, సోషల్ వెల్ఫేర్ కళాశాల లోఆసిఫాబాద్, సి ర్పూర్ ఏర్పాటు చేసిన కౌం టింగ్ కేంద్రాలలో జూన్ 4 న చేపట్టనున్న అదిలాబాద్ పార్ల మెంటు నియోజకవర్గ ఓట్ల లె క్కింపును పురస్కరించుకుని కౌంటింగ్ సూపర్వైజర్లు, సహా యకులు, మైక్రో అబ్జర్వర్లకు మంగళవారం మూడు జిల్లాల కౌంటింగ్ సిబ్బందికి అదిలాబా ద్ కలెక్టరేట్ సమావేశం మంది రం లో శిక్షణ తరగతులు నిర్వ హించారు. కౌంటింగ్ నిర్వహణ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అనుసరించా ల్సిన పద్ధతులపై పవర్ పా యింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈవీ ఎం ల ఓట్ల లెక్కింపు ఎలా చే యాలి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ఎలా చేపట్టాలి అనే అంశాలపై సంబంధిత అధికారులు, సిబ్బందికి వేర్వే రుగా శిక్షణ అందించారు. పలు వురు కౌంటింగ్ సిబ్బంది వ్యక్త పరిచిన సందేహాలను మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్ నివృత్తి చేశా రు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ అది లాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజ కవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని, ఉదయం 6 గంటలకు కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు చేరుకోవాలని, రాండమైజేషన్ జరిపిన మీదట ఆ జాబితాను అనుసరిస్తూ వారికి ఆయా ని యోజకవర్గాల వారీగా టేబుళ్ల ను కేటాయించడం జరుగు తుందన్నారు. ఓట్ల లెక్కింపు కోసం అదిలాబాద్ 7అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధిం చి 14 టేబుళ్ళు ఏర్పాటు చేస్తు న్నామని తెలిపారు. నిర్ణీత స మయానికి ఓట్ల లెక్కింపు ప్రా రంభించేందుకు వీలుగా సిబ్బం ది అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ముందుగా పో స్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును చేపట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా సమయం వృధా చేయ కూడదని, అదే సమయంలో పొరపాట్లకు ఆస్కారం ఉండ కుండా పూర్తి అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకా శం లేకుండా నిబంధనలను తు.చ తప్పకుండా పాటించా లని, పోస్టల్ బ్యాలెట్ ఓటు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను అభ్యర్థులు, వారి ఏజెంట్లకు స్పష్టంగా తెలి యజేయాలని సూచించారు. ఈవీఎం ల ఓట్లను ఒక్కో రౌండ్ వారీగా జాగ్రత్తగా లెక్కిస్తూ, ప్ర తి రౌండ్ కు ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎం లలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణు లు వచ్చి సరిచేస్తారని, కౌంటిం గ్ ప్రక్రియను యధాతథంగా కొనసాగించాలని తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సి బ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియ మించ బడిన ప్రతి ఒక్కరూ వారివారి విధులను అంకితభావంతో ని ర్వర్తించాలని, ఎట్టి పరిస్థితు ల్లోనూ సెల్ ఫోన్లు అనుమతిం చబడవని కలెక్టర్ స్పష్టం చేశా రు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి సమస్య ఎదురైనా వెం టనే సహాయ రిటర్నింగ్ అ ధికారులను సంప్రదించి వారి దృష్టికి తీసుకురావాలని, ము ఖ్యంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు ఓట్ల లెక్కిం పు ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ సెంటర్ లో అన్ని సదు పాయాలు అందుబాటులో ఉం టాయని, సిబ్బందికి అల్పాహా రం, భోజనాలు ఏర్పాట్లు చేశా మని అన్నారు. ఎలాంటి పొర పాట్లకు తావులేకుండా పక్కా గా నిబంధనలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధత తో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చే యాలని ఆన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో మూడు జిల్లాల అదనపు కలెక్టర్ లు శ్యామలా దేవి, ఫైజాన్ అహ్మద్, తహసీ ల్దార్లు , ఎన్నికల సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ కు సన్మానం

మందమర్రి , మే 28(ప్రజాజ్యోతి) :
మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ ను మంగళవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండిల్ల శ్రీనివాస్ వర్కింగ్



ప్రెసిడెంట్ సకినాల శంకర్ గౌరవ అధ్యక్షులు బొల్లి శెట్టి రాజన్న ఉపాధ్యక్షులు దామరపల్లి ప్రభాకర్ జాడ క్రాంతి కుమార్ కోశాధికారి వద్యం సాగర్ మీడియా ఇన్చార్జి ఎండి హుస్సేన్ కార్యదర్శులు మహారాజ సంపత్ సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు శంకర్ సారంగపాణి కోలా రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## సండ్రోన్ పల్లిలో ఆరోగ్య శిబిరం

మందమర్రి , మే 28(ప్రజాజ్యోతి) :
మందమర్రి మండలం సండ్రోన్ పల్లిలో మంగళవారం డా. రమేష్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. టిబి వ్యాధి



నిర్ధారణ అయిన సందర్భంలో వారికి ఉచిత మందులు అందజేస్తారని ఎంఎల్ హెచ్ పి పాటిల్ శ్యామల తెలిపారు. రెండు వారాల కన్నా ఎక్కువ రోజులు దగ్గుతో బాధపడుతున్న వారికి కళ్లె పరీక్షలు నిర్వహించారు. మంగళవారం ఋతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మహిళలకు రుతుక్రమం రోజులలో తీసుకోవలసిన వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం గ్లోరీ హెల్త్ అసిస్టెంట్ కుమార్, ల్యాబ్ టెక్నిషియన్ చంద్రశేఖర్, స్వప్న, తార, సరస్వతి, రజిత, కే పద్మ, సుజాత ఆశాలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

ప్రజాజ్యోతి మే 28(చెన్నూరు)
మహారాష్ట్ర నుండి మంచిర్యాలకు అక్రమంగా తరలిస్తున్న ఐదున్నర క్వింటాల నకిలీ పత్తి విత్తనాలను చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బతుకమ్మ వాగు సమీపంలో టాస్కఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న మరియు సిబ్బంది మాటు వేసి పట్టుకున్నట్లు రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాస్ రామగుండం కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా



లక్షెట్టిపేట్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సొల్లు పెద్దయ్య, సొల్లు హరి కుమార్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, డీసీఎం వ్యాను, 1లక్ష 80వేల రూపాయల నగదు, రెండు మొబైల్ ఫోన్లు సీజ్ చేశామని, నకిలీ పత్తి విత్తనాలను సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, నకిలీ పత్తి విత్తనాలు ఎవరైనా అమ్మినట్లు గానీ, నిల్వ చేసినట్లు గానీ తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని, వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం టాస్కోఫర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న మరియు సిబ్బందికి కమిషనర్ శ్రీనివాస్ రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్, అడిషనల్ డీసీపీ రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు సిఐ రవీందర్, చెన్నూరు ఏవో గ్లాడ్సన్ పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి వ్యక్తికి గాయాలు

నేరడిగొండ మే 28( ప్రజా జ్యోతి ):
జాతీయ రహదారి 44 పై బోథ్ ఎక్స్ రోడ్ వద్ద బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉట్నూరు మండలం గొట్టిపటార్ గ్రామానికి చెందిన రాజ్ ప్రసాద్ (40) సా ర ం గా ప్ూ ర్ మండలం బీరెల్లి గ్రామానికి వెళ్తుండగా బోథ్ ఎక్స్ రోడ్ వద్ద



ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలయ్యాయని పేర్కొన్నారు, స్థానికులు 108 అంబులెన్స్ కి కాల్ చేయగా హుటా హుటిన అంబులెన్స్ సిబ్బంది చేరుకొని ప్రథమ చికిత్స నిర్వహించి రిమ్స్ ఆస్పత్రికి తరలించడం జరిగిందని పేర్కొన్నారు.

## ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాక ముందే రైతులకు తిప్పలు

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజాజ్యోతి)
ఖరీఫ్ సీజన్ సన్నద్ధం కంటే ముందే అన్నదాతలకు విత్త నా ల నుండి కష్టాలు మొదలైనట్టు పరిస్థితి ఉన్నదని ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. మంగళ వారం అదిలాబాద్ పట్టణంలో విత్తనాల షాపు వద్ద అన్నదాత లతో ఆయన మాట్లాడారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారితో మాట్లాడి వివరాల ను సేకరించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే అన్ని శాఖల సమన్వయంతో రాష్ట్రంలో ఏ విత్తనాలకు డి మాండ్ ఉందో వాటి కొరత లే కుండా చూడాలని ముందుగా నే సూచించినట్లు ఎమ్మెల్యే తెలి పారు. రైతులకు నకిలీ విత్తనా లు సరఫరా కాకుండా అధికా రులు చర్యలు చేపట్టాలన్నారు. పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రభు త్వం దృష్టికి సమస్యను తీసుకె ళ్తా మన్నారు. బిజెపి నాయకు లు కిసాన్ మోర్చా అధ్యక్షుడు దయాకర్, ఆదినాథ్, అశోక రెడ్డి, ముకుందరావు, వెంకన్న, మహేష్, భూమన్న తదితరులు ఉన్నారు.



## జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష..

**- అభ్యర్థులు సందేహాలను నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలి.**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

వనపర్తి టౌన్, మే 28 (ప్రజా జ్యోతి):
వనపర్తి జిల్లాలోహూన్ 9వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్ష కేంద్రం విషయంలో లేదాహూరేదైనా సందేహాలు నివృత్తి కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడొక ప్రకటనలో తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్ 08545-233525హూ సేవలు పరీక్ష ముందు రోజు అనగా జూన్ 8న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరిగిహూ9-6-2024 నాడు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఆయనహూ తెలియజేశారు. అభ్యర్థులకుహూరీక్ష కేంద్రం వివరాలు లేదాహూరేదైనా సందేహాలుహూవృతి కోసం అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చనీహూతెలిపారు.



## గుండే పోటు తో హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ మృతి

– కుటుంబానికి సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి టౌన్, మే 28(ప్రజా జ్యోతి):
వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో డీ సీ ఆర్ బీహూవిభాగంలోహూధులు నిర్వర్తిస్తున్న ఆనంద్ ఆదివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. హెడ్ కానిస్టేబుల్ మరణ వార్త తెలుసుకున్న ఎస్పీ రక్షిత కె మూర్తి వారి



కుటుంబానికి సంతానం, సానుభూతి తెలిపారు. వనపర్తి పట్టణం లో పాత బజార్ పోచమ్మ గుడి దగ్గర ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ ఇంటికి వెళ్ళి ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి అంత్యక్రియ ఖర్చులకు గాను 20 వేల నగదు అందజేశారు. పోలీసు సంక్షేమం విభాగం నుంచి ఈ నగదును మృతుని కుటుంబానికి అందజేసినట్లుగా ఆమే తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ సతీమణి రత్న మాల ను ఎస్పీహూదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆమేహూకోరారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లాహూఎస్పీహూ వెంకటేశ్వరరావు, డీసీఆర్బి డిఎస్పి శ్రీ కృష్ణహూ కిషోర్,హూరిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు,హూమ్మడి మహబుబ్ నగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 7 వరకు ప్రజావాణి ఉండదు:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే28:
జూన్ 2 వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు,అలాగే జూన్ 4వ తారీఖున పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం అధికారులు,సిబ్బంది మహబూబ్ నగర్ లో స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉన్నందున జూన్ 7 వ తేదీ వరకు ప్రజావాణీ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష నేడొక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలు ఎవరు కూడా సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన సూచించారు.పై విషయాన్ని గమనించాలని, ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ కోరారు. ఎన్నికల లెక్కింపు పూర్తయ్యాక ప్రజలు సమస్యలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించుకోవచ్చని ఆయన తెలిపారు.



## తెలంగాణ సాహితీ కిరీటం సురవరం

– బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వజ్రాల రమేష్

వనపర్తి టౌన్, మే 28 (ప్రజా జ్యోతి):
బహు భాషా కోవిదుడు గోల్కొండ కవుల సంచిక వ్యాహకర్త సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతిని మంగళవారం యువ నాయకుడు వజ్రాల రమేష్ ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వజ్రాల రమేష్ వనపర్తి జిల్లా కేంద్రంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ స్ఫూర్తిని రగిలించిన తేజోమూర్తి గోల్కొండ కవుల సంచిక ముద్రించి తెలంగాణ కవుల ఆత్మ గౌరవాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లిన యోధుడు పత్రికా సంపాదకుడు రచయిత కవి పరిశోధకుడు అనువాదకుడు స్వాతంత్ర సమరయోధుడు న్యాయవాది అనువాదకుడు సురవరం ప్రతాపరెడ్డి అని అన్నారు.



## అకాల వర్షానికి అపార నష్టం

### కల్వకుంట తండాలో కూలిన ఇండ్లు పరిశీలించిన ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 28:
నాగర్ కర్నూల్ జిల్లాలోని వట్టెం గ్రామం కల్వకుంట తండాలో భారీ వర్ష బీభత్సానికి నీలమట్టమైనా ఇళ్లను మంగళవారం ఆ తండాలో నాగర్ కర్నూల్



జిల్లా ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి బాధితులతో కలిసి సందర్శించి కూలిన ఇండ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షం బీభత్యానికి పూర్తిగా నిలబట్టమైన ఇండ్ల బాధితుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించడంతోపాటు, బాధితులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఆయన వెంట బాధితులు నాయకులు తదితరులు ఉన్నారు

## వనపర్తిలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకలు

వనపర్తి టౌన్, మే 28 (ప్రజా జ్యోతి):
సురవరం ప్రతాప్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి మొట్టమొదటి ఎమ్మెల్యేగా ఎన్నికై వనపర్తి సేవలు అందించారని వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో ఉన్న సురవరం ప్రతాప్ రెడ్డి స్మారక చిహ్నానికి వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ సోషల్ మీడియా కన్వీనర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి సురవరం ప్రతాప్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చీర్ల చందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాజకీయ సాంఘిక చైతన్యానికి మారుపేరుగా నిలిచి రచయితగా హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ్యునిగా గోలకొండ పత్రిక వ్యవస్థాపకునిగా ఈ ప్రాంతానికి విశిష్ట సేవలు అందించారనీ కొనియాడారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వకారంగా ఉందనీ వనపర్తి నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేశారనీ వనపర్తి అభివృద్ధికి ఎంతో పాటుపడరని ఆయన ఆశలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్, జయసుధ మధు గౌడ్, నక్క రాములు, నందిమల్ల శ్యామ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్



మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, రాజసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అమ్మడి రమేష్, ఏ ఆర్ గౌడ్, ప్రసాద్ రాంబాబు, చుక్క రాజు, డాక్టర్ లతీఫ్, అఖిల్, రఘు యాదవ్, ప్రతాప్ రెడ్డి, ఆదిత్య ప్రసాద్, రవి ప్రసాద్, చిరంజీవి, రాజు, షకీల్, మహమూద్, వెంకటేష్, లతీఫ్, కొరటి నరేష్, అస్లం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

– జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్

వనపర్తి టౌన్, మే 28 (ప్రజా జ్యోతి):
జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని, ఇట్టి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు



నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ)లోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సన్నద్ధతపై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల్ని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ)లో చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం ఉదయం 9:30 గంటలలోపే జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేయాలని చెప్పారు. మండల కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీ ల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) ఎం నగేష్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రైతులు విత్తనాల విషయంలో జాగ్రత్త వహించాలి

అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) మే 28:
జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం,వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక క్లస్టర్ పరిధిలో ఆయా గ్రామాల్లో రైతుల దగ్గరకు వెళ్లి రైతులకు కొన్ని సూచనలు ఇస్తూ తీసుకోవలసిన జాగ్రత్తలు, మొదటగా1) లూజుగా ఉన్న సంచుల్లో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదు. 2) రైతులు కొనుగోలు చేసిన దుకాణం నుంచి తప్పనిసరిగా రసీదు తీసుకొనవలెను. 3) మనం కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్టు మరియు రసీదును పంట కాలం పూర్తయ్యే వరకు





మాట్లాడుతూ.. వానకాలం సాగుకు విత్తనలు కొనుగోలు సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక తిమ్మాపురం క్లస్టర్ పరిధిలో ఉన్న తిమ్మాపురం, బొచ్చు వీరాపురం,రాజశ్రీ గార్లపాడు గ్రామాలలో. సందర్శించి రైతులు వానకాలం సాగుకు సిద్ధమవుతున్న వేళ ముందస్తుగా రైతులకు అవసరమైన మొదటి ప్రాధాన్యత విత్తనం కాబట్టి సిద్ధమవుతున్న రైతులు మీరు తొందరపాటు వల్ల చాలా నష్టపోతున్నారు. మీరు నష్టపోకుండగా మీరు విత్తనం కొనుగోలు చేసేటప్పుడు ముందస్తుగా భద్రపరచుకొనవలెను. 4) వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయవలెను.
ఈ వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న ప్రతి రైతులు తొందరపాటు పడకుండగా ఎక్కడపడితే అక్కడ విత్తనాలు కొనుక్కొని నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకొవలని వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక రైతులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## పగడ్బందీగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి:ఆర్డీవో మధుమోహన్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే28:
పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పగడ్బందీగా పూర్తి చేయాలని రిపోర్ట్,పోలింగ్ ప్రారంభమైన సమయం,ముగిసిన సమయం చూసుకోవాలని చెప్పారు.అలాగే పోలింగ్ రోజున వినియోగించిన ఈ వి ఎం,కౌంటింగ్ చేసే






నారాయణపేట ఆర్డీవో మధుమోహన్ అన్నారు.జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కౌటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ లు,మైక్రో అబ్జర్వర్ల కు ఎన్నికల ఓట్ల లెక్కింపు పై మంగళవారం శిక్షణ ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ... ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటించి ఓట్ల లెక్కింపు చేపట్టాలన్నారు.జూన్ 4 న జరిగే ఓట్ల లెక్కింపు మొదటగా పోస్టల్ బ్యాలెట్ ల కౌంటింగ్ తో ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.ఓట్ల లెక్కింపు కంటే ముందు పోలింగ్ ఏజెంట్ల తో సంతకాలు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.మాక్ పోల్ సమయంలో ఉన్న ఈ వి ఎం ఒక్కటే అని పోలింగ్ ఏజెంట్ కు చూపించి మరి సంతకాలు తీసుకోవాలన్నారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ లో ఎలాంటి చిన్న తప్పులకు ఆస్కారం ఇవ్వరాదని,నిర్లక్ష్యంగా వ్యవరి%శీ%చ వద్దని ఆర్డీవో సూచించారు.కాగా శిక్షణలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ సెక్షన్ 64, 65,66,67,129,136,ఫామ్ 13 ఏ, సీ డీ ల గురించి కౌంటింగ్ సూపర్ వైజర్లు,అసిస్టెంట్లు , మైక్రో అబ్జర్వర్ల కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ శిక్షణలో జిల్లా అధికారి కృష్ణమాచారి,ఎన్నికల విభాగం అధికారి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ కమిటీ ఆకస్మిక తనిఖీలు

నేరడిగొండ మే 28 (ప్రజా జ్యోతి ):
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చేనెల వానాకాలం పంటల సాగుకు రైతులకు అవసరమయ్యే విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు మార్కెట్లో వ్యాపారస్తులు కృత్రిమ కోరత సృష్టించకుండా మంగళవారం మండల కేంద్రంలో విత్తన టాస్కోర్స్ కమిటీ ఆధ్వర్యంలో అకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ పేర్కొన్నారు,మండలంలోని విత్తన ఎరువుల దుకాణలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని,ఈ సందర్భంగా టాస్కోర్స్ అధికారులు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మినా, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నిరంతర నిఘ ఉంటుందని విత్తనాల లభ్యత ధరల బోర్డు షాపులలో విధిగా పెట్టాలని రోజువారి రిజిస్టర్ లను పరిశీలించడం జరిగిందని, రైతులకు పూర్తి వివరాలతో కూడిన రసీదులను ఇవ్వాలని, ఈ సందర్భంగా రైతు సోదరులు రసీదు తీసుకొని పంట పూర్తి కాలం అయ్యేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు, మండలంలోని రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏ రైతు కూడా అధైర్య పడకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సంతోష్ రెడ్డి, పోలీస్ అధికారులు, టాస్క్ ఫోర్స్ కు సంబంధించిన ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి టౌన్, మే 28(ప్రజా జ్యోతి):
బహుముఖ ప్రజ్ఞాశాలి, వనపర్తి మొట్ట మొదటి శాసన సభ్యులు సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ రాజకీయ, సాంస్కృతికంగా, పత్రిక సంపాదకుడిగా పేరు గడించిన వ్యక్తి అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లెల చిన్నారెడ్డి



మాట్లాడుతూ.. తెలంగాణ రాజకీయ, సాంస్కృతికంగా, పత్రిక సంపాదకుడిగా గొప్ప పేరు గడించిన వ్యక్తి అని అలాంటి నాయకుని మనం వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలనీ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. వారి ఆశయాలను కొనసాగిస్తూ, వారు చేసిన సేవలను స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీర్ల జనార్దన్, రాగి వేణు, మండల అధ్యక్షులు నారాయణ, ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పెంటన్న యాదవ్, విజయకుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్, సేవాదళ్ జానకి రాములు, %వీణ%బాబా, హనీస్, అబ్దుల్లా, జానంపేట నాగరాజు, మెంటేపల్లి రాములు, ఎల్లయ్య, సురేష్ గౌడ్, సహదేవుడు, కృపాకరరెడ్డి, గద్దం వినోద్, నరసింహ, చంద్రశేఖర్, బాలరాజు, నవీన్, నాగార్జున, %చీూఖ×% చరణ్, రవి, కార్తీక్, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో ముందంజలో మక్తల్ భీమా క్లబ్

-ప్రశంసించిన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్ భట్టడ్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి):
లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉ ఒదని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్ భట్టడ్ ప్రశంసించారు. లయన్స్ క్లబ్ మక్తల్ భీమా అధ్యక్షుడు బి.అంబాదాస్



రావు ఆహ్వానం పలుకగా మంగళవారం మక్తల్ క్లబ్ విజిట్ సందర్భంగా రికార్డులను గవర్నర్ పరిశీలించారు. 2023-2024 ఏడాదికి సంబంధించి మక్తల్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో సభ్యుల హాజరు శాతం గురించి తెలుసుకున్నారు. మక్తల్ క్లబ్ పరిధిలో ప్రతి నెలా క్రమం తప్పకుండా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు సుమారు 3000 మంది వరకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, సుమారు 1200 మంది వరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. లయన్స్ క్లబ్ క్యాలెండర్ ఇవెంట్లతోపాటు ఇతర కార్యక్రమాలు సైతం చేపట్టామని తెలిపారు. అనంతరం గవర్నర్ హరినారాయణ్ భట్టడ్, ఆత్మారాం హెడ్కే ను అధ్యక్షుడు బి.అంబాదాస్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు . కార్యక్రమంలో సెక్రటరీ మఠం వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, నాగరాజ్ రీజన్ సెక్రెటరీ జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, డీవీ చారి, డిస్టిక్ చైర్ పర్సన్ ,సూగురు జైపాల్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్, సత్యాంజనేయులు, నరేందర్ డిస్టిక్ చైర్ పర్సన్,సిద్దలింగప్ప , కట్టా వెంకటేష్, శరణప్ప, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి ఇద్దరూ చిన్నారుల మృతి

**- బిజ్జా పల్లి మండలంలో ఘటన చోటుచేసుకుంది**
**- మృతదేహాలకు ఆసుపత్రికి తరలింపు**
**- చిన్నారుల మృతితో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అల్ముకున్నాయి**

నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 28:
నాగర్ కర్నూల్ జిల్లాలోని బీజనాపల్లి మండల కేంద్రంలో మంగళవారం నీటి గుంతలు ఈతకు వెళ్లి చిన్నారి మతిన్(10) మరో చిన్నారి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల గ్రామస్తుల వివరాల ఇలా ఉన్నాయి జడ్చర్ల గ్రామానికి చెందిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి కుమారుడు మతితోపాటు మరో ఇద్దరు చిన్నారులు గుంతలో ఈతకు వెళ్ళగా ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందగా మరో చిన్నారికి గ్రామస్తులు కాపాడి నాగర్ కర్నూల్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో చిన్నారుల గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఏఆర్ఎస్ఐ కుటుంబానికి భద్రత చెక్కు అందచేత

మల్కాజిగిరి, మే 28, (ప్రజాజ్యోతి):
రాచకొండ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఏఆర్ఎస్ఐ ఫైజల్ అలీ కుటుంబ సభ్యులకు రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి చేతులు మీదుగా భద్రత చెక్కును అంద చేశారు.ఫైజల్ అలీ 2023 నవంబర్ లో ప్రమా దవశాత్తూ చనిపోయారు. ఈ మేరకు మంగళవారం సీపీ , మృతుడి కుటుంబానికి రూ 7,90,000/ చెక్ ను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఫైజల్ కు రావాల్సిన పెన్షన్, ఇతర ప్రయోజనా లను అందే విధంగా తగు చర్యలు తీసుకుంటానని చెప్పారు. మృతుడి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్య క్షుడు భద్రారెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కౌన్సిలర్ దంపతులకు పరామర్శ



**శాయంపేట మే 28 ప్రజా జ్యోతి:** మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల సాయి సుజాత తిరుపతిరెడ్డి దంపతులను పలువురు పరామర్శించారు. చందుపట్ల సుజాత తండ్రి మట్ట చిన్న వీరారెడ్డి ఇటీవల స్వగ్రామం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా పరకాలకు చెందిన పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులు చందుపట్ల సుజాత తిరుపతిరెడ్డి దంపతులను పరామర్శించి వీరారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు భోజ శ్రీనివాస్ రెడ్డి, పోచంపల్లి రాజ్ కుమార్, దంచనాల రాజు, టిఆర్ఎస్ నాయకులు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, కౌన్సిలర్లు శనిగరపు రజిని నవీన్, గొర్రె స్రవంతి రాజు, అడప రాము, టిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు దుంపేటి నాగరాజు, కాంగ్రెస్ నాయకుడు పావుశెట్టి సునీల్, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు మోఫీనా ఫాతిమా హమీద్, బొబ్బిలి, నగేష్, బాబు, నక్క చిరంజీవి, దుప్పటి సుజయ్ రానాతదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన



**వాజేడు, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు రైతు వేదిక నందు మండల వ్యవసాయ అధికారి జి.నరసింహారావు ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.హరీష్ మంగళవారం విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు మాట్లాడుతూ రైతులు ఆధికృత డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, కొన్న విత్తనాలకు తప్పనిసరిగా రసీదు పొందాలని, అట్టి రసీదు, విత్తన ప్యాకెట్ లేదా భస్తాను వానకాలం పంట కోత అయ్యే వరకు జాగ్రత్తగా దాచుకోవాలని, లూజు సంచులలో లేదా ప్రైవేట్ వాహనాలలో వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మినట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారికి లేదా పోలీస్ లకు వెంటనే తెలియపరచాలని, విత్తన ప్యాకెట్లపై లాట్ నెంబర్, గడువు తేదీలను సరిచూసుకోవాలని, గడువు ముగిసిన విత్తనాలను కొనవద్దని సూచించారు. అలాగే మండలంలోని విత్తన డీలర్లు స్టాక్ బోర్డు నందు సరుకు వివరాలను పొందుపరచాలని, ఎమ్మార్పీ ధరకు మించి విత్తనాలను అమ్మితే శాఖపరమైన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వాజేడు నందు జీలుగు విత్తనాలు లభిస్తున్నాయని, రైతులు పట్టాదారు పాస్ బుక్ సమర్పించి విత్తనాలను కొనుక్కోవచ్చని, ఒక్క బస్తాకి 1116/- రూపాయలు చెల్లించి కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట మే 28 ప్రజా జ్యోతి:** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన దురిశెట్టి కుమారస్వామి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మరణ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, వరంగల్ జడ్పిఛైర్పర్సన్ గండ్ర జ్యోతి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆదేశానుసారం మృతుడి కుటుంబానికి 2000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు బండ నారాయణ రెడ్డి, మాందాడి రాజు, అంకెశ్వరపు మొగిలి, వైద్యుల తిరుపతి రెడ్డి, బండ రజినికర్ రెడ్డి, కుసుమ రమేష్ భోగం సాంబరాజు, తుడుం రవీందర్, గజ్జి రమేష్, ఆకుల శివ బ్రదర్స్, రజక సంఘం సభ్యులు పున్నం సాంబయ్య, రాజయ్య, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# బాల,బాలికలకు ఉచిత క్రీడా శిక్షణ

**- కోచ్ ఉయిక నవీన్**

**వాజేడు: మే 28, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని కోయవీరాపురం క్రీడా మైదానంలో 14 సంవత్సరాల లోపు బాల, బాలికలకు ఉచిత వేసవి క్రీడా క్యాంపు ఉత్సాహంగా కొనసాగుతుంది. మే 1వ తేదీన ప్రారంభం కాగా సుమారు 60 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉదయం, సాయంత్రం శిక్షణలో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్, క్రీడా విభాగం అధికారి నేతృత్వంలో క్రీడలను అభివృద్ధి చేయడం కొరకు బాలబాలికలలో ఫిట్నెస్ పెంచుతు క్రీడాకారులు ఆసక్తిగా పాల్గొంటున్నారు. ఈనెల 31 వ తేదీ వరకు క్యాంపు కొనసాగుతుందని క్యాంపు కోచ్ ఉయిక నవీన్ అన్నారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ రోజు క్రీడాకారులకు వాలీబాల్, ఫిట్నెస్ పై ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. క్యాంపు ముగిసిన తర్వాత క్రీడాకారులకు సర్టిఫికెట్ అందజేస్తామని ఉన్నారు.



# భారీ కోళ్ల ఫారము నిర్మాణాన్ని ఆపు చేయాలి

**పన్న నాయక్ తండా ప్రజలను రక్షించండి**



**రాయపర్తి మండలం మే 28 (ప్రజాజ్యోతి):** రాయపర్తి మండలం లోని పన్యానాయక్ తండాకు సమీపంలో పారిశ్రామిక వేత్త, నాంచారి మడూరులోని నవోదయ స్కూల్ కరస్పాండెంట్ చిత్తలూరి సతీష్ నిర్మిస్తున్న భారీ కోళ్ల ఫారాన్ని వేంటనే బంద్ చేయాలని వీధుల గుండా ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ తండా వాసులు మంగళ వారం ఆందోళన వ్యక్తం చేశారు. కోళ్ల ఫారాల వల్ల ప్రమాదం పొంచి ఉందని, అందులో నుంచి వచ్చే వ్యర్థాల ద్వారా గాలి, నేల, నీరు కాలుషిత మై పర్యావరణం దెబ్బతింటుందని తండా ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని అందుకే ఈ కోళ్ల ఫారాన్ని నిర్మించకూడదని తండా ప్రజలుప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ ప్రజలందరూ కలిసి పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందజేసి కోళ్ల ఫారం నిర్మాణాన్ని నిలిపి వేయడానికి వేంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అనంతరం వీధుల గుండా కోళ్ల ఫారం వద్దు ఆరోగ్యం ముద్దు, కోళ్ల ఫారం అంతం చేద్దాం తండాను రక్షించుకుందాం అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ కోళ్ల ఫారం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కోళ్ల ఫారం నుంచి వచ్చే దుర్గంధమైన వాసన, దోమలు, ఈగలు తమ ఇళ్లల్లో వాలి చికెన్ గునియా, బర్డ్ ఫ్లూ, కరోనా లాంటి భయంకరమైన వైరస్ లు ప్రబలి తమ ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుందని పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. సతీష్ కోళ్ల ఫారంను బందు చేసి తండా ప్రాణాలను కాపాడండి అంటూ దండాలు పెట్టి వేడుకున్నారు. కోళ్ల ఫారం చుట్టూ ఉన్న రైతుల ఆమోదం తీసుకోకుండా, గ్రామపంచాయతీ నుంచి ఎటువంటి ఆమోదం తీసుకోకుండా, ప్రభుత్వ కనీస నిబంధనలను పాటించకుండా నిర్మిస్తున్న ఈ కోళ్ల ఫారాన్ని వెంటనే నిలిపివేయాలని, ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఈ కోళ్ల ఫారాన్ని రద్దు చేయాలని వేడుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలి

**కొత్తగూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్**



**కొత్తగూడ మే 28(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అన్న నెహ్రూ నాయక్ రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను ముఖ్యమంత్రి పట్టించుకోవాలని కోరారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపై ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలని నెహ్రూ నాయక్ డిమాండ్. రైతన్నలపైన లాఠీ చార్జ్ చేసిన అధికారులపై కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని నెహ్రూ నాయక్ డిమాండ్. రైతన్నలపైన ప్రభుత్వ దాడులు బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించిన నెహ్రూ నాయక్ విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అన్న నెహ్రూ నాయక్ , ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయం ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజా పాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తామన్న మార్పా అని నెహ్రూ నాయక్ ప్రశ్నించారు.గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా అందుకున్నదని, కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారు అయిందన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని నెహ్రూ నాయక్ మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని నెహ్రూ నాయక్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలపై చేసిన లాఠీ చార్జ్ పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలని నెహ్రూ నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఈ సందర్భంలో, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం పేరిట, ఢిల్లీ పర్యటన పేరిట రైతాంగాన్ని పట్టించుకోకపోవడంపై నెహ్రూ నాయక్ మండిపడ్డారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపైన వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతన్నల కష్టాలు తొలగించాలని నెహ్రూ నాయక్ డిమాండ్ చేశారు. ఈరోజు రైతన్నల పైన లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారుల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని నెహ్రూ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని.. రాష్ట్ర రైతన్నలకు అండగా ఉంటామని అన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో పేరుకుపోతున్న చెత్త

**-అధికారుల పర్యవేక్షణ కరువై గ్రామాలలో అటకెక్కిన పారిశుద్ధ్య పనులు**

**-వచ్చామా..అటెండెన్స్ వేసుకున్నామా..వెళ్ళామా..కార్యదర్శుల నుండి..స్పెషల్ అధికారుల వరకు ఇదే తంతు**

**-అధికారుల హాయంలో కంటే..సర్పంచుల పాలనే బావుండేదంటున్న ప్రజలు**

**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 28ప్రజాజ్యోతి:** అధికారుల అలసత్వం వల్ల చెత్తాచెదారం పేరుకుపోయి గ్రామాలు కంపు కొడుతున్నాయి. పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం వల్ల గ్రామ కార్యదర్శులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడంతో పల్లెల్లో పారిశుద్ధ్య పనులు దాదాపు పూర్తిగా కుంటిపడిపోతున్నాయి. డ్యూటీకి వచ్చామా..అటెండెన్స్ వేసుకున్నామా..ఇంటికి వెళ్ళామా..నెలకు జీతం తీసుకున్నామా..అన్న చందంగా తయారైంది జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని కొందరు ప్రభుత్వ అధికారుల తీరు, ఫలితంగా ఎక్కడ చూసినా గ్రామాలలో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోయి కనిపిస్తుంది. ప్రభుత్వ అధికారుల బాధ్యతరాహిత్యం పట్ల ప్రజల్లో తీవ్రమైన అసహనం వ్యక్తం అవుతుంది. వివరాల్లోకి వెళితే..మొగుళ్ళపల్లి మండలంలో 25 గ్రామపంచాయతీలున్నాయి. సర్పంచుల పదవీకాలం పూర్తయిన తర్వాత ప్రభుత్వం సర్పంచుల స్థానంలో గ్రామపంచాయతీకొక ప్రత్యేక అధికారిని నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రత్యేక అధికారులుగా నియమించబడ్డ మండల స్థాయి అధికారులు ఏమాత్రం గ్రామపంచాయతీ పాలన పట్ల శ్రద్ధ చూపకపోవడంతో.. ఇష్టారీతిన కార్యదర్శులు మెలుగుతుండడంతో..గ్రామ పరిపాలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారవుతుంది. సర్పంచుల హాయంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను రెండు రోజులకు ఒకసారి గ్రామంలోని వీధుల గుండా తిప్పుతూ..గ్రామంలోని చెత్తనంతా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించేవారు. ప్రస్తుతం చెత్తను సేకరించేందుకు నెలకొకసారి కూడా అధికారులు ట్రాక్టర్లను గ్రామంలో తిప్పడం లేదు. ఫలితంగా ఇళ్లల్లో, వీధుల్లో చెత్త చెదారం పేరుకుపోతుందని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో వీధిలైట్లు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు కూడా సిబ్బందితో చేయించలేకపోతే పంచాయతీ కార్యదర్శులు ఇంకేం చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలోని ఏదైనా సమస్యను కార్యదర్శికి విన్నవించాలనుకున్న, ఏదైనా సంతకం అవసరమైతే పంచాయతీ ఆఫీస్ కు వెళ్లిన కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదని, ఎప్పుడు వస్తాడో..ఎప్పుడు వెళతాడో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

# జాతీయస్థాయిలో మెరిట్ స్కాలర్ షిప్ ఫలితాలలో మొట్లపల్లి పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతికి చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో చదువుతున్న గోనె రేష్మ, మహమ్మద్ ఆఫీఫా తబుసం, మునిగాల స్టేయిన్స్ దినకరన్, నల్రావుల రాకేష్ లు ఎంపిక కావడం మొట్లపల్లి ఉన్నత పాఠశాల ప్రతిభకు నిదర్శనమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున.. నాలుగు సంవత్సరాలకు అనగా 9వ,10వ, 11వ,12వ తరగతులకు గాను 48 వేల రూపాయలు ఉన్నత చదువులు చదువుకోవడానికి..ఉపకార వేతనంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఈ మెరిట్ స్కాలర్ షిప్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపకార వేతనానికి ఎంపికైన నలుగురు విద్యార్థులతో పాటు గైడ్ గా వ్యవహరించిన ఉమారాణి, వీరయ్యలను మరియు ఉపాధ్యాయ బృందంను ఆయన అభినందించారు. అదేవిధంగా ఎస్ ఎస్ సి 2024 లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన వడ్డేపల్లి పవిత్ర, మెండు జయ ఆదిత్య, జన్నే రోహిత్, ఎండి రజాక్, నాగపురి అక్షితలు పాఠశాల మొదటి, ద్వితీయ స్థానాలలో నిలిచి పాఠశాలకు పేరు ప్రఖ్యాతులను తీసుకువచ్చారని అభినందనలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కే సదానందం, పాఠశాల ఉపాధ్యాయులు వి నరసింహస్వామి, ఏ సంపత్ కుమార్, బి వీరయ్య, ఎం మధుసూదన్, జి రాజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ తప్పదు...

**- ఎస్ఐ గోదరి రాజకుమార్..**

**ఎల్కతుర్తి, మే28(ప్రజా జ్యోతి):** ఆరుగాలం కష్టాన్నే నమ్ముకొని వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించి నష్ట పరిస్తే విక్రయదారులపై పీడీ యాక్టు తప్పదని రాజ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ సంయుక్త అధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి రాజకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఎరువులు, ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ డీలర్లకు అవగాహన సదస్సులో ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ మండల డీలర్లు వారి పరిధిలో వ్యవసాయం చేస్తున్న రైతులకు మేలైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు విక్రయించి వాటి వాడకంపై అవగాహన కల్పించి పంట దిగుబడికి నష్టం కలుగకుండా చూడాలన్నారు. ఎవరైనా అధిక కమీషన్లకు కక్కుర్తిపడి రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించి వారిని నష్టపరిచే విధంగా వ్యవహరిస్తే సంబంధిత డీలర్లు, బ్రోకర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా పీడీ యాక్ట్ ప్రయోగించి రిమాండ్ కు తరలిస్తామని హెచ్చరించారు. రైతులు కూడా ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీలకు చెందిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసి అధిక పంట దిగుబడి పొంది లాభాలు అర్జించాలని కోరారు. ఏడీఏ దామోదర్ మాట్లాడుతూ, మండల పరిధిలోని డీలర్లు రైతులకు విక్రయించే విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలు, కంపెనీ, రైతు వివరాలను తప్పనిసరిగా తమ రిజిష్టర్ లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు. పంజాల రాజు గౌడ్, తిరుపతి, కళ్యాణి, రోజా, మండల పరిధిలోని ఆయా గ్రామాల డీలర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య..



**ఎల్కతుర్తి, మే28 (ప్రజా జ్యోతి ) :** అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్సై గోదరి రాజకుమార్ తెలిపిన వివరాల మేరకు, అదే గ్రామానికి చెందిన పెండ్యాల నాగరాజు (37) గత రెండు సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తే సరిగా పంటలు పండక సుమారు మూడు లక్షల అప్పు అయ్యింది. ఇద్దరు ఆడపిల్లల చదువు, పెళ్లి ఎలా చేయాలనే మనస్తాపముతో ఉదయం వ్యవసాయ బావి వద్ద ఉరివేసుకొని చనిపోయాడు. భార్య కళ్యాణి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నా రు. మృతునికి 10 సంవత్సరాల, 8 సంవత్సరాల ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# ప్రజా సమస్యల పై పోరాడేది కమ్యూనిస్టులే

**✻ సాదం రమేష్**

**✻ సిపిఎం పార్టీ జిల్లా స్థాయి క్లాస్ లను జయప్రదం చేయండి**



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి ) :-** చిల్పూర్ మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామంలో మంగళవారం గద్ద కుమార్ అధ్యక్షతన సిపిఎం పార్టీ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిల్పూర్ మండల సిపిఎం పార్టీ కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ ఈ నెల మే 31 న, జూన్ 01 వ తేదిన స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో జనగామ జిల్లా స్థాయి శాఖ కార్యదర్శులు మండల, పట్టణ కమీటి సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈ రాజకీయ శిక్షణ తరగతులలో ప్రస్తుతం దేశంలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితిలు శా స్త్రీయ ఆలోచన, పార్టీ పద్ధతులు బోధించబడుతాయని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పైన దృష్టి సారించి మండల కేంద్రంలో ఎమ్మార్వో , ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ లకు కొత్తగా ఆఫీస్ లు నిర్మాణం చేపట్టే విధంగా, వాటిలో ఖాళీలను భర్తీ చెయ్యాలని, ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే మండలంలోని ప్రజా సంఘాల నాయకులు పాల్గొని గ్రామాలలో రైతుల, కార్మికుల, ప్రజా సమస్యలను సమీకరించి వాటికి సంబందించినవి పరిష్కరించాలన్నారు. ఆయా సమస్యలు తీరే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారిగా ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముడిక భీమయ్య, సాదం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఇద్దరు మృతి





**శాయంపేట మే 28 ప్రజా జ్యోతి:** ప్రమాదవశాత్తు ఇద్దరు మృ తి చెందిన సంఘటన మండలంలోని పత్తిపాక మరియు కొ ప్పుల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన దురి శెట్టి కుమారస్వామి 35 అను అతను సోమవారం సాయం త్రం రోడ్ పై నడుచుకుంటూ వెళ్తుండగా కోతుల మంద మీదికి రాగ కుమారస్వామి ప్రమాదవ శాత్తు కింద పడగా తలకి బల మైన గాయమై అక్కడి కక్కడే మృతి చెందాడు, మృతుడి తల్లి అయినా దురిశెట్టి అరుణ దరఖాస్తు మేరకు ఎస్సై ప్రమోద్ కు మార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా కొ ప్పుల గ్రామానికి చెందిన బేతి బుచ్చిరెడ్డి 50, వృత్తి డ్రైవ ర్,అతను ఈనెల 15 న తన ద్విచక్ర వాహనంపై శాయంపేట నుండి కొప్పుల గ్రామానికి వెళ్తుండగా మైలారం గ్రామానికి వెళ్ళగానే కుక్క అడ్డం రాగానే ప్రమాదవశాత్తు వాహనం అదుపు తప్పి కింద పడగ బలమైన గాయాలు కాగా కోమాలోకి వెళ్ళగా వరంగల్ ఎంజిమ్ హస్పిటల్ కి తీసుకెళ్లారు.ఆ రోజు నుండి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు, మృతిని భార్య అయిన బేతి సుజాత దరఖాస్తు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# హనుమాన్ భక్తుల సందడితో శోభాయాత్ర

**చిట్యాల ( ప్రజా జ్యోతి) మే 28,** మండల కేంద్రంలో హనుమాన్ భక్తులు స్వామివారి శోభాయాత్రను మంగళవారం ఘనంగా నిర్వహించారు. చింతలపల్లి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించిన అనంతరం అక్కడి నుండి ప్రారంభమైన శోభాయాత్ర గ్రామంలోని వీధుల్లో కొనసాగించారు. మహిళలు కొబ్బరికాయలు, పూలమాలలతో ఘన స్వాగతం పలుకుతూ మొక్కలు చెల్లించుకున్నారు హనుమాన్ భక్తులు నేపాలి వేణు సింగ్ పిట్టల నాగరాజు ఆకుల రాజు గడ్డం కొమురయ్య, పాముకుంట్ల రవీందర్ కోడెల నరేష్ తాటిపల్లి శ్రీనివాస్ ప్రవీణ్ సుమన్ ఎల్లయ్య సదానందం సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్ మే 28 (ప్రజా జ్యోతి)

కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలోహౌమంగళవారం కావడంతోహౌభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు



నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఆకు పూజ, పంచామృత అభిషేకాలు, తిరొక్క పూలతో ప్రత్యేక అలంకరణ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు వల్లభనేని. కోటేశ్వరరావు, సీతమ్మ,కొల్లు. వీరయ్య, పద్మావతి,తెల్లాకుల. కార్తీక్,బోనాల. సైదారావు, చిత్తలూరి. రాజారావు,రాజకుమారి,యధా. రంగారావు,పార్వతి నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావుహౌఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ జన్మదినోత్సవ శోభాయాత్రను విజయవంతం చేయాలి

తుర్కపల్లి , మే 28(ప్రజాజ్యోతి ):

శ్రీ హనుమాన్ జన్మ దినోత్సవ శోభాయాత్రను విజయవంతం చేయాలని తుర్కపల్లి శ్రీ హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 1వ తేదీన తుర్కపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శోభాయాత్రను నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు .

## తెలుగుజాతి ఖ్యాతిని చాటిన ఎన్టీఆర్ :ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, మే 28,( ప్రజా జ్యోతి ):

తెలుగు జాతిఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిన ఘనత దివంగత నేత నందమూరి తారక రామారావుదే అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు.మంగళవారం ఎన్టీఆర్ 101 వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ నటుడిగా ప్రస్తావన ప్రారంభించి కోట్లాదిమంది ఆదరణ చురగొని, ఆపై రాజకీయాల్లో అడుగుపెట్టి తనదైన శైలిలో ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని నింపిన ఘనత ఆయనదేనన్నారు. తెలుగుజాతి ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింపజేసిన ఎన్టీఆర్ మార్గం భావితరాలకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలోచలపతిరావు, టిడిపి పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, నసీరుద్దీన్ బాబా, చిలకల వెంకన్న, నూక పొంగు కాశయ్య, మచ్చ సైదులు, ఉప్పలపాటి గోపాలకృష్ణ, జడ రాములు యాదవ్, పోగుల సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్

**కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్**
**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి**

కోదాడ, టౌన్ మే 28 (ప్రజాజ్యోతి):

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఓరుగంటి. ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు వన్నె తెచ్చిన మహనీయుడని,బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో పెద్దపీట వేసి సినీ రంగం, రాజకీయ రంగంలో తనదైన శైలిలో ప్రజల ఆధర అభిమానాలు పొందడంతో పాటు రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో తెలుగు ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని, తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జనపనేని. కృష్ణారావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొల్లు. వెంకటేశ్వరరావు, ముంద్రా. మల్లికార్జున్, వేమూరి. సురేష్,యర్ర.లక్ష్మీనారాయణ, మైక్. నాగుల్, గౌను. శ్రీనివాస్ గౌడ్, రంగాచారి, అప్పారావు, టేకుమట్ల. దుర్గారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్
తోటి ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందజేత

కోదాడ, టౌన్ మే 28 (ప్రజాజ్యోతి):

ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతను అందించి ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఫోటోగ్రాఫర్ కు,హౌ దొరకుంట గ్రామానికి చెందిన మరొక ఫోటోగ్రాఫర్ కు ఆ సంఘ కుటుంబ భరోసా నిధి నుండి ఇరువురి కుటుంబాలకు పదివేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ లను ప్రభుత్వం గుర్తించి ఆపదలో ఉన్న వారిని ఆదుకొని చేయూతను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తోటి ఫోటోగ్రాఫర్లకు సహాయం చేద్దామనే ఉద్దేశంతో తెలంగాణ వ్యాప్తంగా కుటుంబ భరోసా అనే ఒక పథకాన్ని రూపొందించి తెలంగాణలో ఏ ఫోటోగ్రాఫర్ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న ఘనత తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ది ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ ఆపదలో ఉన్న తోటి ఫోటోగ్రాఫర్లను ఆదుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుంకుంట్ల. లాలు, కోదాడ అధ్యక్షులు పిల్లుట్ల. వెంకట్, ప్రధాన కార్యదర్శి



మరికంటి లక్ష్మణ్, గొట్టం. రవి, నగేష్, ఉపేందర్, సప్తగిరి, కలర్ ల్యాబ్ వాసు, శ్రీరామ్, పద్మ ఆర్ట్ శ్రీను, ఎస్.ఎస్. శ్రీను, హరీష్ రమేష్ అహ్మద్ అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే

భువనగిరి,మే 28(ప్రజాజ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే ఆదేశించారు.



వచ్చే జూన్ 3 వ తేది నుండి 11వ తేదీ వరకు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగు తాయని,వేసవి దృష్ట్యా విద్యార్థుల కోసం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయానుకూలంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. విద్యార్థులకు తగిన వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.జిల్లా విద్యా శాఖాధికారి నారాయణ రెడ్డి తెలియ జేస్తూ.జిల్లాలో అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు గాను 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, జిల్లాలో మొత్తం,1,070 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్,బృందం, సిట్టింగ్ స్క్వాడ్స్ నియమిం చినట్లు,చెప్పారు.పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలములో చేరుకోవాలని సూచించారు.

## శిఖం భూములు కబ్జా చేస్తున్నారంటూ

# చెరువు సొసైటీ సభ్యుల ఆరోపణ

అవి తమ పట్టా భూములంటూ రైతు ఆందోళన
పరిశీలించిన ఆర్డీవో.. సమగ్ర సర్వేకు ఆదేశం

మిర్యాలగూడ, మే 28,( ప్రజా జ్యోతి ):

చెరువు శిఖం భూములు రాత్రికి రాత్రే కబ్జా చేస్తున్నారంటూ మత్స్యకార సహకార సంఘం సభ్యులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు... మరోవైపు ఇవి తమ పట్టా భూములే అని వాటికి సంబంధించిన రికార్డులు చూపుతూ రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు.... కబ్జాలపై ఫిర్యాదులు అందుకున్న మిర్యాలగూడ





ఆర్డీవో పోలీస్, ఇరిగేషన్ శాఖ అధికారులతో ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి సమగ్ర సర్వేకు ఆదేశించారు. అధ్యంతం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్న ఈ సంఘటన మంగళవారం మిర్యాలగూడ పట్టణ శివార్ల లోని పందిర్ల పల్లి చెరువు వద్ద చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సువిశాలమైన విస్తీర్ణం ( దాదాపు 743ఎకరాలు )లో ఉన్న పందిర్ల పల్లి చెరువు ఒకవైపు మిర్యాలగూడ పట్టణం, మరోవైపు యాద్గారిపల్లి గ్రామాన్ని అనుకొని ఉండగా ఏళ్ల తరబడి ఏదేచ్ఛగా కొనసాగిన కబ్జాలతో చెరువు కుంచించుకుపోయి కేవలం దాదాపు 400 ఎకరాలకే పరిమితమైంది. పట్టణ సమీపంలో ఉన్న చెరువు పక్కనే ఉమామహేశ్వరాలయం, బోటింగ్ పార్క్ ఏర్పాటు చేసి మినీ ట్యాంక్ బాండ్ గా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా అప్పట్లోనే పాత రోడ్డును మార్చి నూతనంగా రోడ్డును ఏర్పాటు చేశారు. కాగా పరసనబోయిన ఎల్లయ్య అనే వ్యక్తి సోమవారం రాత్రి రోడ్డు పక్కనే పెద్ద ఎత్తున యంత్రాలతో మట్టి పోసి భూమిని చదును చేశాడు. మంగళవారం అక్కడికి చేరుకున్న మత్స్య సహకార సంఘం సభ్యులు, ఎం సిపిఐ ( యూ) నాయకులు వస్కుల మట్టయ్య తదితరులు చెరువు శిఖం భూములు కబ్జా చేస్తున్నారంటూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో మిర్యాలగూడ ఆర్డీవో జి.శ్రీనివాసరావు, రెవిన్యూ, వన్ టౌన్ పోలీసులు, ఐ బీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ముందస్తు అనుమతి లేకుండా మట్టి తోడుతున్న జెసిబి ని అదుపులోకి తీసుకున్నారు. ఇవి తమ పట్టా భూములు అంటూ రైతు తన వద్ద ఉన్న ఆధారాలను అధికారులకు చూపారు. చెరువు భూముల లెక్క తేల్చేందుకు సమగ్ర విచారణ, సర్వే చేపట్టాలంటూ రెవెన్యూ అధికారులను ఆర్డివో ఆదేశించారు.

**చెరువు భూములను కాపాడాలి**
**– మత్స్య సహకార సంఘం సభ్యులు**



పందిర్లపల్లి చెరువు సొసైటీలో సుమారు 250 మత్స్యకార కుటుంబాలు చెరువును నమ్ముకొని జీవిస్తున్నామన్నారు.అధికారుల అండదండలతో శిఖం భూములన్ని కబ్జా అవుతూ దాదాపు 700 ఎకరాలు ఉన్న చెరువు కాస్త 400 ఎకరాలకు చేరుకుందని ఆరోపించారు. ఇప్పటికీ ఇంకా కబ్జాలు కొనసాగుతున్నాయని, అధికారులు చొరవచూపి కబ్జాల చెరువు నుండి చెరువును కాపాడాలని మత్స్యకార సొసైటీ సభ్యులు అంజయ్య, ఎస్. కె ఖాజా, జానీ తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అవి శిఖం భూములు కాదు మా సొంత పట్టా భూములు :–**

చెరువు పక్కన మట్టి పోసి చదను చేస్తున్నవి శిఖం భూములు కావని, వంశపారంపర్యంగా తమకు చెందిన పట్టా భూములని పర్సనబోయిన ఎల్లయ్య, కూతురు లింగమ్మలు పేర్కొంటున్నారు. వాటికి సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు చూపుతున్నారు. రోడ్డు వేసే సమయంలో 2018 లోనే తాము హైకోర్టును ఆశ్రయించగా తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందని, చెరువులో నీరు తగ్గిన తర్వాత భూమి చదును చేసుకోవాలని అప్పటి అధికారుల తెలిపిన విధంగానే తాము ఇప్పుడు తమ భూమిలో మట్టిపోసి చదును చేసుకుంటున్నామని రాజకీయ దురుద్దేశంతో కొందరు తమపై లేనిపోని ఆరోపణలు చేస్తూ అబాసుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా సమగ్ర సర్వే జరిగిన తర్వాతే చెరువు భూములపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్

తెలుగుదేశం రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉపగండ్ల సరోజ

కోదాడ టౌన్ మే 28 ( ప్రజా జ్యోతి)

తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలంగాణ టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉపగండ్ల సరోజ అన్నారు. మంగళవారంతెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ఎస్వీ జూనియర్ కాలేజీలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు వన్నె తెచ్చిన మహనీయుడని,బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో పెద్దపీట వేసి సినీ రంగం, రాజకీయ రంగంలో తనదైన శైలిలో ప్రజల ఆధర అభిమానాలు పొందడంతో పాటు రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో తెలుగు ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని, తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షులు చాపల శ్రీను, చిలుకూరు మండల నాయకులు కొండ సోమయ్య, ఉపగండ్ల శ్రీనివాసరావు, సహదేవ్ షేక్. బాబా షరీఫ్ ఉద్దీన్, ముంద్రా రవికుమార్, కొత్త శ్రీనివాస్, గంధం రామకృష్ణ, కొత్త రాంబాబు, సజ్జ రామ్మోహన్రావు, నెల్లూరీ వెంకటేశ్వరరావు, చావా అర్జాలు కొత్త నరేష్ రెడ్డి కొత్త హనుమాన్ రెడ్డి తమ్మరకు చెందిన నాయకులు కోదాటి లక్ష్మీనారాయణ, తూమాటి పున్నయ్య, కనగాల శ్రీనివాసరావు, తమ్మినేని బాబు, ముత్తవరపు





కోటేశ్వరరావు, బుర్ర హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటిన గాంధీజీ ఫౌండేషన్

–ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు, మే, 28(ప్రజాజ్యోతి):

స్థానిక మున్సిపాలిటీ పరిధిలో నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన చిలుకూరి పరమేశ బాబు గత మూడు రోజుల క్రితం అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న మరుక్షణం గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం



మరియు నిత్యావసర సరుకులు అందించారు. మరో మారు మానవత్వం చాటుకున్న గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంటి పెద్ద మరణించడం దురదృష్టకరమని,ఇటువంటి కుటుంబాలను ఆర్థికంగా ఉన్నవారు ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, పున్నభిక్షమయ్య, రావిరాల రాజేంద్రప్రసాద్, ఏలె సుధాకర్, జూలూరు వెంకటేశం, యాదగిరి, తిరందాసు ఉమాశంకర్, చెరుపల్లి సాయి, గంజి నరసింహ, గంజి బిక్షం, జూలూరు మల్లేష్, గుండు సంతోష్, కర్నాటి రామకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉపఎన్నిక

బ్యాలెట్ బాక్సుల స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ఠ భద్రత

నల్లగొండ, మే 28(ప్రజాజ్యోతి):

వరంగల్– ఖమ్మం–నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఓటింగ్ ప్రక్రియకి జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతను






ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పి తెలిపారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాలెట్ బాక్స్ లు అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా 24/7 సాయుధ రక్షణలో ఉంటూ ప్రహర కాస్తూ, సి సి టీవీ. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు.

## బాధితుల కుటుంబాలను పరామర్శించిన నాంపల్లి జెడ్పిటీసీ ఏవి రెడ్డి

నాంపల్లి,మే,28(ప్రజాజ్యోతి):

మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన కూడికల పార్వతమ్మ గత కొన్ని రోజులుగా కాలు విరిగి లేవలేని పరిస్థితుల్లో



ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న నాంపల్లి మండల జెడ్పిటీసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి బాధితురాలిని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం వైద్య ఖర్చులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. మంగళవారం అదేవిధంగా అదే గ్రామానికి చెందిన కుంచకూరి కృష్ణమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకున్న జడ్పిటిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన, అనంతరం మృతుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్బాస్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధనంజయ చారి, సాలయ్య, శేఖర్, వెంకన్న, ఎస్కే జానీ, తదితరులు పాల్గొన్నారు.

## మంద ఎల్లయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

నార్కట్ పల్లి మే 28 (ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం చిన్న తుమ్మల గూడెం గ్రామానికి చెందిన మంద ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నేడు స్థానిక నాయకులు చే వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ( తాజా) సర్పంచ్ దాసరి రాజు, వస్కుల, సురేష్, మహేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కబ్జా కోరల్లో హాజీపూర్ సురాయి చెరువు

- కబ్జాకు గురవుతున్న సురాయి చెరువు - అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం
- అధికారుల నిర్లక్ష్యమే అంటున్న గ్రామస్తులు







**ఎల్లారెడ్డి మే 28 (ప్రజా జ్యోతి)** సాగునీటి ప్రధానమైనవి చెరువులు, కుంటలు చాలావరకు కబ్జా కోరల్లో చిక్కుకుంటున్నారు. వందల ఇళు ్ళగా పంటల సాగు ఆధారంగా ఉన్న వీటికి రక్షణ లేకుండా పోతుందని పలువురు రైతులు చెబుతున్నారు. అందరూ అక్రమార్కులు చెరువు భూముల్లో సాగు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ గ్రామ శివారులో ఉన్న సూరాయి చెరువు కబ్జాదారులకు గురవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఎక్కువ శాతం చెరువులు కుంటలు ఆధారం, ఇంతటి ప్రాధాన్యమున్న వాటిని అధికారులు పట్టించుకోకపోవడంతో ఉనికి ముప్పు వాటిల్లుతోంది. భూముల ధరలు రెక్కలు రావడంతో అక్రమార్కుల కన్ను శిఖం భూములపై పడింది. దీంతో చెరువు చుట్టుపక్కల ఉన్న పొలాల రైతులు కొందరు అక్రమణులు సుమారు 20 ఎకరాల పైన కబ్జాకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. చెరువుని ఆనుకొని ఉన్న పొలాల రైతులు చెరువు శిఖం భూమిని కబ్జాకు గురవుతుంది. చదును చేసి శిఖం భూములలో పంటలను సాగు చేస్తున్నారు.దీనివల్ల చెరువు విస్తీర్ణం తగ్గిపోయి నీటి నిలువ సామర్థ్యం కూడా తగ్గుతుందని అంటున్నారు. చెరువు శిఖం కబ్జా అవుతున్న విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. సర్వే నంబర్ 65 లో ఉన్న సురాయి చెరువు సుమారు 83.05 ఎకరాల్లో చెరువు విస్తరించి. ఇందులో ఇప్పటికే 20 ఎకరాల పైన కబ్జాకు గురైంది. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పూర్తిస్థాయిలో పరిష్కారం లభించడం లేదు చెరువుల రక్షణ బాధ్యత రెవెన్యూ, నీటిపారుదుల శాఖల అదే ఈ రెండు శాఖల అధికారుల మధ్య సమన్వయం లోపం అక్రమార్కులకు వరంగా మారుతోంది. ఫలితంగా వారు కబ్జాలు చేస్తూ సాగు చేసుకుంటున్నారు. ఇరు శాఖల అధికారులు వెంటనే స్పందించి సర్వేలు చేపట్టి కబ్జాలను అరికట్టేందుకు పక్కడబంది చర్యలకు శ్రీకారం చుట్టాల్సిన అధికారులే కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు పలు అనుమాన వ్యక్తం చేస్తున్నారు.

**ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం**

మండలంలోని హాజీపూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని హాజీపూర్, కట్టకింద తండా, జేత్య తండా, హాజీపూర్ తండాలకు కలిసి ఒకటే చెరువు ఉంది. సర్వే నంబర్ 65లోని ఈ చెరువు కింద సుమారు 83.05 ఎకరాలు విస్తరించి ఉన్నాయి. చెరువు శిఖం భూములు అక్రమంగా కబ్జాలు చేస్తున్న విషయమై గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు సేకరించిన క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడం లేదని తాండవాసులు ఆందోళన చెందుతున్నారు. పరిశీలన చేపట్టి చెరువు శిఖముని అన్యాక్రాంతం కాకుండా చూస్తామని హామీ ఇస్తున్నప్పటికీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఇలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమాలకు తావిస్తోంది.

**అధికారుల నిర్లక్ష్యం**

హాజీపూర్ చెరువు కబ్జాకు గురవుతుందని గత ప్రభుత్వంలో చాలాసార్లు అధికారులకు ఫిర్యాదు చేశామని, ఫిబ్రవరిలో కూడా మరోసారి అధికారులకు ఫిర్యాదు చేశామని అధికారులు మాత్రం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో గ్రామస్తులకు ప్రశ్నగానే మిగులుతుంది. రెవెన్యూ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేపట్టి అందులో శిఖం భూమి ఎంత ఉందో నిర్ధారించాలని అంటున్నారు. అధికారుల సమన్యా లోపాన్ని అలుసుగా తీసుకొని కబ్జాదారులు చెరువులను కబ్జా చేస్తూ పంటలను చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**హద్దులతో అడ్డుకట్ట**

కబ్జాలకు గురవుతున్న సురాయి చెరువు సికప్ భూములు వాస్తవంగా ఎంత ఉన్నాయో గుర్తించి సర్వే చేసి హద్దులు నాటించాలి. రికార్డుల పరంగా రెవెన్యూ నీటిపారుదుల శాఖ అధికారులు సంయుక్తంగా ఈ చర్యలకు ఉపక్రమించాలి. ఉపాధి హామీ పథకంలో ఈ చెరువును పునరుద్ధరణ కొనసాగుతుంది. అయినప్పటికీ హద్దులు విధిగా గుర్తించి సరిహద్దుల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**సర్వేకు ఆదేశించాం**

చెరువు శిఖం కబ్జా అవుతున్న విషయం నా దృష్టికి వచ్చింది. చెరువు శిఖాన్ని కాపాడేందుకు భూమిని సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించాం. సర్వే పూర్తయ్యాక హద్దులు ఏర్పాటు చేస్తాం. చెరువు శిఖం కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకుంటాం.

**ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు ఎల్లారెడ్డి**

**సర్వే చేయించి హద్దులు చూపాలి.**

హాజీపూర్ గ్రామ శివారు లో ఉన్న సురాయి చెరువును సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల వారు ఉమ్మడి సర్వే చేయించి హద్దులు చూపాలని గ్రామానికి చెందిన గిరిజన రైతు సబావత్ కిషన్ అధికారులను కోరుతున్నారు. గతంలో 2021 నుంచి చెరువు శిఖం భూమి కొందరు అక్రమార్కులు సాగు చేసి ,బోర్లు వేసి పంటలు పండిస్తున్నారని, ఈ విషయం అధికారులకు విన్నవించినప్పటికి ఎలాంటి చర్యలు మాత్రం తీసుకోలేదు. ఇరిగేషన్ డీ ఈ కి వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది. ఈ విషయమై డీ ఈ రెవెన్యూ వారికి జయింట్ సర్వే కోసం తెలిపినప్పటికి ఎలాంటి పురోగతి లేదని, వెంటనే జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకుని సురాయి చెరువు శిఖం భూమి కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

# త్రాగునీటి కోసం రోడ్డెక్కిన కాలనీవాసులు..!

- తక్షణమే స్పందించి పరిష్కరించిన అధికారులు





**నాగిరెడ్డిపేట్ మే 28 (ప్రజా జ్యోతి)** మండలంలోని గోపాల్ పేట్ గ్రామంలోని సాయి నగర్ కాలనీలో గత నాలుగు రోజుల నుంచి తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు మంగళవారం బోధన్ -హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మా కాలనీలో గత నాలుగు రోజుల నుంచి మంచినీటి సరఫరా రాకపోవడంతో తాగు నీటి సరఫరా పునరుద్ధరణ కోసం స్థానిక పంచాయతీ కార్యదర్శి కిష్టయ్యను ఫోన్ ద్వారా సంప్రదించగా తాగునీటి సరఫరా విషయంపై పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని తాగునీరు అందించడం అంటే చెట్లపైనుండి ఇస్తార్లు కుట్టినట్టు కాదని నీళ్లు వచ్చేటప్పుడు వస్తాయని మీ ఇష్టం ఎవరికి ఫిర్యాదు చేస్తారో చేసుకోమని నిర్లక్ష్యంగా వ్యవహరించాడని కాలనీవాసులు తీవ్రంగా మండిపడ్డారు. పంచాయతి కార్యదర్శి కిష్టయ్య పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. అనంతరం పోలీస్ శాఖ ఈ విషయంపై డిఎల్పిఓ సురేందర్ సంప్రదించగా సమస్య పై తగు చర్యలు తీసుకునేలా చూస్తామని వెల్లడించడంతో కాలనీవాసులు ధర్నాను విరమించారు.

**తక్షణమే స్పందించిన అధికారులు**

మండల కేంద్రంలో గోపాలపేట గ్రామంలోని సాయినగర్ కాలనీలో తాగు నీటి సమస్య ఉందని కాలనీ వాసులు ధర్నా చేయడంతో అధికారులు తక్షణమే స్పందించి కాలనిలో కాలిపోయిన పంపు సెట్ మోటారును 12 గంటల వ్యవధిలోనే మరమ్మత్తులు చేయించి త్రాగు నీటి సమస్యని పరిష్కారంచారు. త్రాగు నీరు సరఫరా చేసినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపిడివో పర్భన్న,ఎంపీవో ప్రకాష్,మరియు మిషన్ భగీరథ ఏఈ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యమును క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రత్యేక బృందం

- పౌర సరఫరాల శాఖ జీఎం ఫైనాన్స్ ట్రాన్స్పోర్ట్ బృందం



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 28.** అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం ను క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఆహార, పౌరసరపరాల శాఖ జిఎం ఫైనాన్స్, టాస్ఫోర్స్ బృందం ప్రతినిధులు పరిశీలించారని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తెలిపారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో టాస్ఫోర్స్ బృందం ప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తడిసిన, మొలకెత్తిన వరి నమూనాలను బృందం ప్రతినిధులు సేకరించారని తెలిపారు. బిక్కనూరు మండలం జంగంపల్లి, కాచాపూర్, రాజంపేట మండలం తలమడ్ల, బిబిపేట మండలం మాందాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను టాస్క్ ఫోర్స్ బృందం ప్రతినిధులు మంగళవారం పరిశీలించారని చెప్పారు. సమావేశంలో మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అండ్ పిడిఎస్ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ ఏంజెడ్. ఖాన్, టెక్నికల్ అధికారి రోబిన్ సింగ్, రాష్ట్ర మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఈ. భాస్కర్ రావు, ఎం. ఏ. రషీద్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, ఇంచార్జ్ పౌరసరఫరాల మేనేజర్ నిత్యానందం, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ కిష్టయ్య, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

# జీలుగా విత్తనాలు దొరికేనా..?

- జీలుగ విత్తనాల కోసం రైతులు పడిగాపులు
- ఎల్లారెడ్డి సొసైటీ కింద 600 బస్తాల కు, వచ్చింది 333 మాత్రమే
- మరిన్ని జీలుగా విత్తనాలు కావాలని వైనం
- విత్తనాల కొరత తీవ్రంగా ఉందని చెబుతున్న వ్యవసాయ శాఖ అధికారులు
- అదును దాటుతోందన్న ఆందోళనలో రైతులు



**ఎల్లారెడ్డి మే 28 ( ప్రజా జ్యోతి)** భూమిలో సారం పెరిగేందుకు పచ్చిరోట్ల ఎంతో ఉపయోగపడుతుంది. ఇది సేంద్రియ ఎరువుగాను సహాయపడుతుంది. ఈట వర్షాకాలం ప్రారంభంలో రైతులు పచ్చిరోట్ల ఇరువైన జీలుగా సాగు చేస్తుంటారు. కానీ ఇప్పుడు వీటి విత్తనాలు కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడైనా విత్తనాలు వస్తే వెళ్లి బారులు తీరుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కోరడంతో రైతులు తమ భూమిలో పచ్చి రోట్ల సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఎల్లారెడ్డి మండలంలోని ఎల్లారెడ్డి, ఆజామాబాద్, మత్తమల్ సొసైటీలు ఉండగా రైతులకు 600 జీలుగు బస్తాల కోసం ప్రతిపాదన చేయగా అందులో 333 బస్తాలు మాత్రమే వచ్చాయని అధికారులు చెబుతున్నారు. గతంలో కొందరి వీటిని వేసేవారు పంట దిగుబడులు బాగా వస్తుండడంతో మిగతా రైతులు కూడా వాటిని సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే రచన ఎరులను వేయడంతో భూమిలో రసాయన ఎరువులు వేయడంతో భూమిలోని సారం పూర్తిగా తగ్గిపోయింది. సేంద్రీయ ఎరువులు వేయాలన్న అనుకున్నంత పంటల దిగుబడి లభ్యత ఉండటం లేదు అందుకు బదులుగా పచ్చిరొట్టను సాగుచేస్తూ భూమిలో సారం పెరిగి మంచి దిగుబడును వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పడంతో రైతుల సైతం ముందుకొచ్చి సాగు చేస్తున్నారు. సొసైటీ లో వచ్చింది తక్కువ జీలుగు ప్రస్తుతం అడపదడపా వర్షాలు కురవడంతో ఎల్లారెడ్డి మండలంలోని చాలామంది రైతులు జీలుగ జనుము విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారు. మొదటగా 600 బస్తాల పచ్చి రొట్ల విత్తనాలు కేటాయించారు. కానీ ఇప్పటివరకు వచ్చింది మాత్రం కేవలం 333 మాత్రమే వచ్చింది. అది కూడా గంటలోనే పూర్తి అయినట్లు సమాచారం. గత వారం రోజుల నుంచి ఎక్కడ పచ్చిరోట్ల ఎరువులు విత్తనాలు దొరకని పరిస్థితి. ఈ విత్తనాలు ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానాల నుంచి రావాల్సి ఉన్నది. వర్షాలు కురుస్తున్నందున భూమిని దున్ని విత్తనాలు వేసుకుంటామని విత్తనాలు రాకపోవడంతో అదును దాటుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి 12 నుంచి 15 కిలోల హీరోల విత్తనాలు అవసరమవుతాయి ప్రస్తుతం మండలంలోని వేళల ఎకరాల్లో సాగు చేసేందుకు వ్యవసాయ శాఖ ప్రాముఖ్యత సిద్ధం చేసింది ఇందులో సగం మంది రైతులు జిలుగా జనుము చేసి తమ భూములు సారం పెంచుకుంటున్నారు. మరికొంద రైతులు ఉపాధి హామీ ద్వారా చెరువుల నుంచి మట్టి వేసుకుంటున్నారు. పచ్చి రొట్ట విత్తనాలు వెంటనే తెచ్చి అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

**జీలుగు విత్తనాలు తెప్పించి విధంగా చర్యలు తీసుకుంటున్నాం**

ఎల్లారెడ్డి మండలంలో పచ్చిరొట్ల విత్తనాలు తక్కువగా వచ్చాయి. ఇప్పటివరకు 600 జీలుగు విత్తనాల బస్తాలు రావలసి ఉండగా 333 బస్తాలు మాత్రమే వచ్చాయి. ఇవి ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, హర్యానా నుంచి రావాల్సి ఉంది రెండు మూడు రోజుల్లో రైతులకు అవసరమైన విత్తనాలు తెప్పించి అందుబాటులో ఉండే ఏర్పాట్లు చేస్తున్నాం. రైతులు ఆందోళన చెందొద్దు.

# కేంద్ర ఆహార పౌరసరపరాల శాఖ బృందం పర్యటన





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 28.** బిక్కనూర్ మండలం జంగంపల్లి, కాచాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ బృందం మంగళవారం సందర్శించి అకాల వర్షాలతో వరి ధాన్యం నష్టపోయిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. బిబిపేట మండలం మాందాపూర్ , దోమకొండ మండలం అంబారిపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించారు. రైతులను అకాల వర్షాల కారణంగా నష్టపోయిన వివరాలను అరా తీశారు. రాజంపేట మండలం తలమడ్ల గ్రామాన్ని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ బృందం ప్రతినిధులు సందర్శించి అకాల వర్షాల వల్ల కలిగిన పంట నష్టం వివరాలను సేకరించారు. నష్టపోయిన పంట గింజలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున బాబు, పౌరసరఫరాల శాఖ ఇంచార్జ్ మేనేజర్ నిత్యానందం, అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన విత్తనాలే కొనుగోలు చేయాలి

- మండల వ్యవసాయ అధికారి విజయ్ శేఖర్



**నాగిరెడ్డిపేట్ మే 28 (ప్రజా జ్యోతి)** వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన విత్తనాలే కొనుగోలు చేయాలి మండల వ్యవసాయ అధికారి విజయ్ శేఖర్ తెలిపారు. సోమవారం మండలంలోని రాఘవపల్లి, తాండూర్ గ్రామాల్లో రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వానకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులు విత్తనాల ఎంపిక మరియు విత్తనాలు కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు రైతులు విత్తనాలను వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసినప్పుడు డీలర్ వద్ద విత్తనాలకు సంబంధించి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి, విత్తన ప్యాకెట్ మరియు బిల్లును భద్రంగా దాచుకోవాలి, లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ శేఖర్, ఏఈఓ లు నిఖిత, రాజశేఖర్,పంచాఈతి సెక్రెటరీ కృష్ణమూర్తి, ఇరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయంలో వైశాఖ మాస ప్రత్యేక పూజలు

- రకరకాల పండ్లతో దర్శనమిస్తున్న స్వామివారు





**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 28** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో ని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువైన శ్రీ కాలభైరవ స్వామి వారి నీ దక్షిణ కాశీగా పిలవబడుతూ భక్తులకు కొలిచిన వారికి కొంగు బంగారం గా స్వామివారికి భక్తులు ఆలయంలో మంగళవారం ప్రత్యేక వైశాఖ మాస సింధూర పూజల ను కూరగాయలతో స్వామివారి అలంకరించారు. భక్తులు ఈ ఆలయానికి వివిధ రాష్ట్రాల నుండి కూడా వస్తూ ఉంటారు. ప్రత్యేకంగా ఈ మంగళవారం స్వామివారికి రకరకాల పండ్లతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సురేందర్, ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది నాగరాజు,బాను, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మాపూర్‌లో ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు

**ఎల్లారెడ్డి, మే 28,(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో, మంగళవారం పెద్దమ్మ తల్లి ఘనంగా బోనాలు నిర్వహించినట్లు గ్రామ మాజీ సర్పంచ్ బట్టికాడి రవీందర్ గౌడ్ తెలిపారు. రోహిణి కార్తీకం సందర్భంగా గ్రామంలోని మహిళలు సుందరంగా బోనాలు తయారు చేసుకుని నూతన చీరలు ధరించి నెత్తిన బోనాలతో గ్రామ శివారులోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్దకు భాజ భజంత్రిలతో యువకుల నృత్యాలతో ఊరేగింపుగా చేరుకుని ఆలయం చుట్టూ ఐదు మార్లు ప్రదక్షిణలు చేసి, పెద్దమ్మ తల్లి కి నైవేద్యం సమర్పించి పిల్ల పాపలను చల్లగా చూడాలని, గ్రామ ప్రజలకు చల్లగా చూడాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు కుంటలలో నీరు సమృద్ధిగా చేరి పాడి పంటలు మంచిగా పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బట్టికాడి రవీందర్ గౌడ్, గ్రామ పెద్దలు ఎన్.సాయిలు, పీ.సాయిలు, డి.సాయిలు, బి.రవి, వై .బాలరాజు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు కుస్తీ పోటీలు**

పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం మధ్యాహ్నం 2.30.గంటల నుంచి 7.00 గంటల వరకు కుస్తీ పోటలు నిర్వహించ నున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ తెలిపారు. కుస్తీ పోటీలకు మల్లయోధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చివరి కుస్తీ లో గెలుపొందిన మల్ల యోధునికి 2 తులాల వెండి కడియం బహుకరించడం జరుగుతోందని తెలిపారు.



# నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పరిజ్ఞానం పెంచుకోవాలి

✻ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** జూలై 1 నుండి అమలయ్యే నూతన చట్టాల గురించి ఎన్‌సిఎల్ కమిషనర్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించిన పోలీస్ కమిషనర్ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ బి. అనురాధ కానిస్టేబుల్ నుండి ఉన్నత అధికారుల వరకు విడతలవారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా; కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియం ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి.అన్నారు పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయ డంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయా లని చేయాల్సి ఉంటుందని సూచించారు.

ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం పాటు బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ మరియు న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా అందరికీ న్యాయం అందించడం పై దృష్టి సారించనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించింది. అన్నారు రాష్ట్రపతి శ్రీమతి. ద్రౌపది ముర్ము డిసెంబర్ 25, 2023న సమ్మతిని ఇవ్వడం జరిగింది.అని బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని చెప్పుకొచ్చారు. క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం చుట్టూ జరుగుతున్న నేరాల గురించి పోలీస్ కమిషనర్ వివరించారు.

కమీషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులకు,తెలంగాణ పోలీస్ అకాడమీలో నూతన చట్టలపై శిక్షణ పొందిన అధికారులతో బ్యాచ్ ల వారిగా నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ 2 శ్రీధర్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, నూతన చట్టాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్ఐ విజయభాస్కర్ పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన



**జగదేవపూర్, మే 28(ప్రజాజ్యోతి):** మండల పరిధిలో గల వెంకటాపూర్ మరియు రాయవరం గ్రామాలలో రైతులకు విత్తన కొనుగోలు సమయములో పాటించవలసిన జాగ్రత్తలపై సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి కిరణ్ అవగాహన కల్పించడం జరిగింది. తిమ్మాపూర్ కస్టర్ పరిధిలో గల వెంకటాపూర్ రాయవరం గ్రామాలలో జరిగిన అవగాహన కార్యక్రమానికి హాజరైన రైతులకి విత్తనాలు కొనేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ, వేసవి దుక్కి ప్రయోజనాలు, అధిక సాంద్రతలో పత్తి, పంటల భీమా మరియు ఇతర పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఏన్టీఆర్ చిత్రాన్ని సబ్బుబిళ్ల మీద చిత్రించి

✻ ఘన నివాళులు అర్పించిన రామకోటి రామరాజు



**రాయపోల్ మే 28 (ప్రజాజ్యోతి):** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 101వ జయంతిని పురస్కరించుకుని సబ్బుబిళ్ల మీద ఎన్టీఆర్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కలారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు . ఈ సందర్భంగా మాట్లాడుతూ మనదేశ నిజమైన హిందూధర్మ కర్త మూలవిరాట్ విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ నందమూరి తారక రామారావు "అన్నారు. "తెలుగు ప్రజల హృదయాలలో ఆరాధ్య దైవంగా నిలిచి, అన్న గారు అనే పదానికి శాశ్వత చిరునామాగా మారిన విశ్వ విఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డా.నందమూరి తారక రామ రావు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన విజిలెన్స్ ఆఫీసర్స్



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** కొండపాక మండలంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను మంగళవారం విజిలెన్స్ ఎస్ఐ సాయిరాం, ప్రేమ్ దీప్ ఎడిఏ గజ్వేల్ బాబు నాయక్, ఏవో ప్రియదర్శిని, ఏ ఈ ఓ రమ్యశ్రీ లతో కలిసి వెలికట్టఎక్స్ రోడ్ వద్దగల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం షాపును తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు, ఎక్స్పైరీ మందులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్టాక్ బిల్లుతో పాటు పిసీలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డును తప్పక ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా ఊర్లలో లూజ్ పత్తి విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ లు నమోదు చేస్తామని హెచ్చ రించారు. రైతులకు తప్పనిసరిగా బిల్లును ఇవ్వాలని, కాటన్ సీడ్ బోల్ గార్డ్ టు పత్తి సీడును మాత్రమే పెట్టాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మకూడదని హెచ్చరించారు.

## విరాళం అందజేత



**చిన్నకోడూరు ప్రజాజ్యోతి:** చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రా మంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సిద్దోగంలో మంగళవారం పాల్గొన్నారు. ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్ . ఈ సందర్భంగా వారు ఎల్లమ్మ ఆలయానికి రూ. 51,111 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ ను రాముని పట్ల గౌడ సంఘం సభ్యులు శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులదైవం అయిన ఆ ఎల్లమ్మ తల్లి దయతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరారు.

## మృతుని కుటుంబానికి నాయకుల ఆర్థిక సహాయం

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** కొండపాక గ్రామనికి చెందిన అంబటి భూమయ్య మంగళవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందాడు. భూమయ్య కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, భారత జాగృతి సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భూమయ్య అంత్యక్రియల కోసం ఒక్కొక్కరు 10 వేల రూపాయల చొప్పున మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. భూమయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## బందారంలో ఘనంగా నాభిశిల వార్షిక మహోత్సవం



**ప్రజా జ్యోతి సిద్దిపేట కొండపాక:** కొండపాక మండలం బందారం గ్రామంలో మంగళవారం గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నాభిశిల వార్షిక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భవానంద శర్మ వైదిక నిర్వహణలో నాభిశిల వార్షికోత్సవాన్ని కన్నుల పండుగలా జరిపించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి బిందెలతో నీటిని తీసుకువెళ్లి నాభి శిలలకు పై జలాభిషేకం నిర్వహించారు. సాయంత్రం దుర్గమ్మకు గ్రామంలోని అన్ని కుల సంఘాలు వారు బోనాలను సమర్పించారు . బోనాల పండుగ సందర్భంగా డీజే సౌండ్ ,బాణాసంచాల మోతలు, శివసత్తుల పూనకాలతో గ్రామం పండగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా దుర్గమ్మ ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గజ్వేల్ రజిత కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ ర్యాగళ్ల సుగుణ దుర్గయ్య, రైతుబంధు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ బట్ట వెంకటేష్ , రెడ్డి సంఘం అధ్యక్షుడు పాలడుగు బాల్ రెడ్డి, కామ్ రెడ్డి ప్రతాప్ రెడ్డి, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు నీల నర్సింలు, కొలుపుల గంగాధర్, నీల సత్యం, నీల వెంకటేష్, అరుణాకర్, అంజయ్య, రాజయ్య, శ్రీనివాస్ , దుద్దెడ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ హైస్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

✻ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కొండం సంజీవ్ కుమార్

**సిద్దిపేటటౌన్,ప్రజాజ్యోతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలోఎలాంటి నిబంధనలు పాటించకుండా ఆట స్థలం లేకున్నా ఫైర్ సర్టిఫికెట్ లేకున్నా వేలల్లో ఫీజులు వసూలు చేసుకుంటూ చేస్తున్న అధికారులు ఏ విధంగా స్పందించడం లేదని అన్నారు ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కొండం సంజీవ్ కుమార్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి మధ్య తరగతి కుటుంబ పిల్లల్ని ఆసరా చేసుకుని స్కూలు నడిపిస్తున్న ప్రభుత్వ నిబంధన తుంగలో తొక్కినడుస్తున్న విద్యాశాఖ చూస్తూ ఉంటుంది యాజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకోవాలి స్కూల్ లో చర్యలు తీసుకోవాలి స్కూల్ లో జరుగుతున్న అడ్మిషన్స్ ఆపివేయాలి విద్యా శాఖ వెంటనే స్పందించి గుర్తింపు రద్దు చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు క్రాంతి రాజు తరుణ్ పాల్గొన్నారు.

## వీర సావర్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోడీ పాలన

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** వీర సావర్కర్ ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలనను కొనసాగిస్తున్నారని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు.వీర సావర్కర్ 141 జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని సావర్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం,పునర్నిర్మాణం కోసం అనునిత్యం పరితపించిన మహనీయుడు వీర సావర్కర్ అని కొనియాడారు. సావర్కర్ అడుగుజాడల్లో ప్రధాని మోడీ నడుస్తూ జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు.

సావర్కర్ జీవితమే స్వాతంత్ర్య పోరాటమని,దేశం కోసం సింహభాగం ఆయన జైలులోనే గడిపారని అన్నారు.ఎందరో దేశభక్తులకు స్ఫూర్తిగా నిలిచి తన రచనలు,కవితలు ప్రసంగాలతో దేశభక్తిని రగిలించిన గొప్ప వీరుడు సావర్కర్ అని కీర్తించారు.

సావర్కర్ పోరాట స్ఫూర్తి తో నేటి యువత వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవస రం ఎంతైనా ఉందని మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్య క్రమంలో సావర్కర్ సేవా సంస్థ సభ్యులు బిజెపి నాయకు లు పాల్గొన్నారు.

## రైతులకు జీలుగు విత్తనాలు అందజేయాలి

ఉమ్మడి మండల బీఆర్ఎస్ నాయకులు మంజూర్



**రాయపోల్ మే 28 (ప్రజా జ్యోతి: )** రైతులకు జిలుగ విత్తనాలు అందించడంలో అటు ప్రభుత్వం. ఇటు అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఉమ్మడి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు రాజ్యం మంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు ముందస్తుగా జిలుగు విత్తనాలు అందకపోవడంతో రైతులు షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారు అని. అయినప్పటికీ జిలుగు విత్తనాలు వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు జిలుగు విత్తనాలు అందించాలన్నారు . వానాకాలం సీజన్లో రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రారంభ దశలోని జిలుగు విత్తనాలు అందించాలని ప్రభుత్వం రానున్న ఖరీఫ్ లో విత్తనాలు ఎలా అందిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాయపోల్ మండలానికి ఇన్చార్జి ఏఓ ఉండడంవల్ల ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో రైతులకు తెలవని పరిస్థితి నెలకొంది అన్నారు రాయపోల్ మండలానికి పర్మనెంట్ మండల వ్యవసాయ అధికారి లేకపోవడం వలన మండల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని. కేవలం ఏఈఓ ల ద్వారా సమస్యలను తెలుసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని. వారు కూడా సమయపాలన పాటించడం లేదని. దీంతో మండల రైతులకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి మండలానికి పర్మనెంట్ ఏవో ను నియమించి రైతులకు అందాల్సిన జిలుగు. పచ్చి రొట్టె విత్తనాలతో పాటు రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఎప్పటికప్పుడు వీటి అమ్మకాలపై వ్యవసాయ అధికారులు నిఘా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని ఫర్టిలైజర్ దుకాణ షాపుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు మండల రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## డాక్టరేట్ పొందిన చిందం సుభాష్ కానిస్టేబుల్‌ను అభినందించిన పోలీస్ కమిషనర్



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి:** డాక్టరేట్ పొందిన కానిస్టేబుల్ చిందం సుభాష్ మంగళవారం కమిషనర్ కార్యాలయం లో కమిషనర్ డాక్టర్. బి. అనురాధ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు ఈ సందర్భంగా డాక్టరేట్ పొందినందుకు అభినందించారు. చిందం సుభాష్ నారాయణఖేడ్ లో విధులు నిర్వహించే సమయంలో వెనుకబడిన పేద విద్యార్థులను గుర్తించి నారాయణ ఖేడ్ లైన్స్ క్లబ్ అధినేత చంద్రశేఖర్ తో కలిసి పిల్లలను స్కూల్లో చేర్పించి బుక్స్ బట్టలు ఉచితంగా ఇప్పించడం జరిగింది. విధినిర్వ హణలో ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తించిన ఆస్ట్రేలియా దేశానికి చెందిన సెంట్ మదర్ తెరి సా యూనివర్సిటీ చిందం సుభాష్ కు డాక్టరేట్ ప్రకటించడం జరిగింది. డాక్టర్ విజయ సరస్వతి, ఫౌండర్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో అందజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** నర్సాపురం వార్డ్ లోని నిరు పేద కుటుంబానికి చెందిన మోత్కూరి లింగవ్వ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ అంత్యక్రియలకు తక్షణమే రూ.10,000వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.



## ఆర్థిక సామాజిక అభివృద్ధి కీలకమైనది




**చిన్నకోడూర్ ,మే 28 (ప్రజా జ్యోతి):** మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని జీవన వైవిధ్య దినోత్సవపురస్కరించుకొని.భూమి యొక్క జీవ వనరులు మానవత్వం యొక్క ఆర్థిక సామాజిక అభివృద్ధికి కీలకమైనవి. తత్ఫలితంగా, జీవ వైవిధ్యం విపరీతమైన విలువ కలిగిన ప్రపంచ ఆస్తి అని పెరుగుతున్న గుర్తింపు ఉంది ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలకు. అదే సమయంలో, జాతులు. పర్యావరణ వ్యవస్థలకు ముప్పు ఇంత గొప్పది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, జీవన వైవిద్య కోఆర్డినేటర్ సంజీవ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్లాస్టిక్ వాడొద్దని పచ్చదనమే పరిశుభ్రత వాటిని సంరక్షించుకోవాలి.పంటల రకాలు జీవవైవిధ్యం యొక్క మరొక కోణం ఎడారులలో సంభవించే వివిధ రకాల పర్యావరణ వ్యవస్థలు, అడవులు, చిత్తడి నేలలు, పర్వతాలు, సరస్సులు, నదులుసూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి కవిత, బి .శ్రీనివాస్ ,వి. మల్లేశం. కే .నరేష్, పి. శంకర్, టి. నారాయణ సింగ్ ,నరేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి డీసీసీబీ చైర్మన్ పరామర్శ



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట పట్టణం భారత్ నగర్ కి చెందిన న్యాయవాది కోడూరి రాము వాళ్ళ తండ్రి కోడూరి యాదగిరి ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు చిట్టి దేవేందర్ రెడ్డి మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ యువజన నాయకులు జువ్వన్న కనకరాజు ఉన్నారు.

## రైతులపై లాఠీ ఛార్జి చేయడం సరికాదు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రైతులపై లాఠీఛార్జి చేయడం సరైన చర్య కాదని బిజెపి మీడియా సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు అన్నారు. మంగళవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి సాగునీరు కరెంట్,విత్తనాలు అందించలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం చేరుకుందని విమర్శించారు.కాంగ్రెస్ తెస్తానన్న మార్పు ఇదేనా..? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పాలనలో రైతుల బతుకులు ఆగమయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు.విత్తనాల కోసం రైతులు రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చిందన్నారు.ఇకనైనా రైతులకు ఇబ్బందులు లేకుండా విత్తనాల పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.రైతులపై లాఠీచార్జి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ప్రయాణం... పూల దారి

వికారాబాద్ మే 28(ప్రజా జ్యోతి)

వికారాబాద్ నియోజకవర్గంలోని నాగ సముందర్ గ్రామం నుండి మోమిన్ పెట్ వెళ్లే ప్రధాన రహదారి పూలదారిగా మారింది.గతంలో హరితహారం



కార్యక్రమంలో నాటిన మొక్కలు పెరిగి పెద్దగా అయ్యి పూలు పూయడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుకు ఇరువైపులా పూల చెట్లు అలుముకున్నాయి.దీంతో ప్రయాణికులు ఆ పూలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మురుగు సీసీ రోడ్డుపై పరుగు

ధారూర్ మే 28(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో మురుగునీరు సిసి రోడ్లపై పొంగిపొర్లుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని అల్లాపూర్ నాగసముందర్ ప్రధాన రహదారిలో మురుగు పారడంతో గ్రామాల నుండి అల్లాపూర్ గ్రామానికి వెళుతున్న వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు



గురవుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మురుగును రోడ్లపై పారకుండా చర్యలు తీసుకోవాలని గ్రామల ప్రజలు కోరుతున్నారు.

# విత్తనాల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలి

## బి ఏఈఓ లు త్రైలోక్య మంజుల

ధారూర్ మే 28(ప్రజా జ్యోతి)

విత్తనాలను కొనుగోలు విషయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.మండల పరిధిలోని గడ్డమీది గంగారం గ్రామంలో



ఏఈఓలు త్రైలోక్య,మంజుల ఆధ్వర్యంలో మంగళవారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పత్తి విత్తనాలు లైసెన్స్ ఉన్న షాపులలో కొనుగోలు చేసి రసీదులను భద్రపరుచుకోవాలని లైసెన్స్ లేని షాపులలో విత్తనాలను కొనుగోలు చేయరాదని విత్తనాలు కొన్న బిల్లులు పంట మొత్తం చేతికి వచ్చేవరకు రసీదులను భద్రపరుచుకోవాలని వారు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సొసైటీలో సెల్లార్ గుంతలు తీయడం ఆపండి

శేరిలింగంపల్లి,మే28 (ప్రజాజ్యోతి):

వచ్చేది వర్షాకాలం కావున జిహెచ్ఎంసి అధికారులు కఠిన నిర్ణయం తీసుకొని ఎట్టి పరిస్థితులలో కూడా సెల్లార్ గుంతలు తీయ నీయకూడదు



అని ప్రజల కోసం ప్రజల పక్షాన మిద్దెల మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్ డివిజన్లో గల అయ్యప్ప సొసైటీలో అసలే అక్రమ కట్టడాలు ఆపైన అనుమతులు లేకుండా సెలార్ గుంతలు తీయడం ఎంతవరకు సమంజసం ప్లాట్ నెంబర్ 3 - 400 లో పక్కనే పాత పురాతన భవనములు రెండు ఉన్నా కూడా లోతైన గుంత తవ్వుతున్నారు. కేరళలో ఋతుపవనాలు వస్తున్నాయి అని ప్రచార మాధ్యమాల ద్వారా తెలుస్తున్నది. కానీ జిహెచ్ఎంసి అధికారులు మాత్రం సెల్లార్ గుంతలను నిలిపివేయడంలో విఫలమవుతున్నారు అని ఆయన అన్నారు. ఒకవేళ సెల్లార్ గుంతలను నిలిపివేయడంలో అలసత్వం వహిస్తే వచ్చే వర్షాకాలంలో పక్కనే ఉన్న భవనములు కూలిపోయినచో ఎంతో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది ఈ ప్రమాదాన్ని ప్రజల సొమ్ముతో ప్రభుత్వమే భరించాల్సి వస్తుంది. బిల్డర్ ఇచ్చే ముడుపులకు గాని రాజకీయ నాయకుల పలుకుబడి కి గాని ఎటువంటి ప్రలోభాలకు తలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.కావున వెంటనే జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు పరిశీలించి అయ్యప్ప సొసైటీలోని ప్లాట్ నెంబర్ 400 లో కొట్టుతున్నటువంటి సెల్లార్ గుంతను నిలిపివేసి అక్కడ పనిచేస్తున్న యంత్రములను సీజ్ చేయవలసిందిగా ప్రజల కోసం ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాను. ప్రజలకు న్యాయం జరిగే దిశలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా అధికారులు సమన్వయంతో పాటించి వెంటనే చర్య తీసుకోగలరని ఆయన కోరారు.

# వ్యవసాయ అధికార కార్యాలయం లేక ఇబ్బందులు పడుతున్న రైతులు

-నవాబుపేట్ మండల కేంద్రంలో తప్ప మిగతా రైతు వేదికల్లో అందుబాటులో లేని ఏఈఓలు.
-వర్షాకాలంలో విత్తనాలపై ఎరువులపై అవగాహన కల్పించాలి అంటున్న రైతులు.

నవాబుపేట్ మే 28 (ప్రజా జ్యోతి)

రైతుల సమస్యలు తెలియచేయడానికి మండల కేంద్రంలో వ్యవసాయ అధికార కార్యాలయాన్ని నియమించాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ అధికారి నవాబుపేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక లోనే వారి విధులు కొనసాగించడం వల్ల కొంచెం ఇబ్బందికరంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారి కార్యాలయం ప్రత్యేకంగా ఉంటే రైతు గోస చెప్పుకోవడానికి విత్తనాలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి రైతుల యొక్క పూర్తి సమాచారాన్ని తెలుసుకునేందుకు మాకు అవకాశం ఉంటదని రైతులు తెలిపారు. అలాగే మండల పరిధిలోని కొన్ని రైతు వేదికలలో క్లస్టర్ వైజ్ గా ఏ ఈ ఓ లు ఉండవలసిన రైతు వేదికలలో ఎవరు కూడా రావడం లేదని రైతులు చెబుతున్నారు. ఈ వర్షాకాలం సీజన్లోనైనా ఏఈవోలు వారి క్లస్టర్ వైజ్ గా రైతు వేదిక ద్వారా ప్రతి రైతుకు విత్తనాల విషయంలోఅవగాహన కల్పించి నాణ్యమైన విత్తనాలు తీసుకునేందుకు రైతులు నష్టపోకుండా తగు జాగ్రత్తలు సూచనలు తెలపాలని పలు గ్రామాల రైతులు తెలిపారు. ముఖ్యంగా ఈ రోహిణి కార్తిలో వర్షాలు పడితే విత్తనాలు పెడతాం అని కాబట్టి గ్రామాలలో ఉన్న మండల కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాలని తెలిపారు. వారు ఎలాంటి విత్తనాలు అమ్ముతున్నారు ఎంతమంది పర్మిషన్లతో ఫర్టిలైజర్ షాపులు నడిపిస్తున్నారు మాకు తెలియదు



కాబట్టి గ్రామాల స్థాయిలో ఏఈఓ లు మండల స్థాయిలో ఏవో చర్యలు తీసుకొని రైతుల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఇకనుంచైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామస్థాయిలో రైతులకు విత్తనాల స్థాయిలో అవగాహన కల్పించేందుకు సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# కౌంటింగ్ నిర్వహణలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మే 28(ప్రజా జ్యోతి):

ఎన్నికల కౌంటింగ్ నిర్వహణలో ఏ చిన్న పొరపాటు జరుగకుండా కౌంటింగ్ సూపర్వైసర్లు , కౌంటింగ్ అసిస్టెంట్



సూపర్వైజర్లు కౌంటింగ్ కేంద్రంలో జాగ్రత్త గా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ఐ .డి ఓ .సి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన కౌంటింగ్ సూపర్వైసర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ , కౌంటింగ్ సూపర్వైజర్ లు కౌంటింగ్ రోజున చేపట్టే విధివిధానాలపై శిక్షణ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియలో ఎన్నికల నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, ఏ చిన్న పొరపాటు జరగకుండా మైక్రొ అబ్జర్వర్ లు, కౌంటింగ్ సూపర్వైజర్ విధులు నిర్వహించాలని సూచించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల అద్వర్యంలో కౌంటింగ్ ప్రక్రియ టీం వారిగా చేయాల్సి ఉంటుందని , ఆర్.ఓ ల దగ్గర ఆర్డర్ కాపీ ,ఐ.డి కార్డు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ రోజున ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలట్ లెక్కింపు స్టార్ట్ చేయాలని, తదుపరి 08:30 ని.ల కు ఈ.వి.ఎం కౌంటింగ్ ప్రారంభం చేయాలని



తెలిపారు. ప్రతి రౌండ్ కు రిజల్ట్ షీట్ లో రాసి. రిసల్ట్ ఇవ్వాలని అన్నారు. కౌంటింగ్ సూపర్వైజర్లు కంట్రోల్ యూనిట్ ఆయా పోలింగ్ స్టేషన్ లకు సంబంధించినదా కాదా అని చెక్ చేసుకోవాలి. ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది పాల్గొంటారు. కౌంటింగ్ ఏజంట్ల సమక్షం లో కంట్రోల్ యూనిట్ స్విచ్ ఆన్ చేసి, కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు సరిచూసుకోవాలని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ లో ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్ , ఆర్ డి ఓ వాసు చంద్ర, శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్స్ రాం రెడ్డి , వీర కాంతం ,సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల ఎకరాల భారతీయ వ్యవసాయ భూమిని మార్చడానికి చేతులు కలిపిన హైదరాబాద్ కేంద్రంగా కలిగిన థానోస్ టెక్నాలజీస్ ఇఫ్కో

శేరిలింగంపల్లి, మే28 (ప్రజాజ్యోతి):

వ్యవసాయ డ్రోన్ టెక్నాలజీలో అగ్రగామిగా ఉన్న థానోస్ టెక్నాలజీస్,ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆప్ లిమిటెడ్ (ఇఫ్కో)తో భాగస్వామ్యం చేసుకున్నట్లు వెల్లడించింది.థానోస్



టెక్నాలజీస్ ఇఫ్కో మధ్య మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ పై ఇటీవల సంతకాలు జరిగాయి.దేశవ్యాప్తంగా వ్యవసాయ పద్ధతులను విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో ఒక పరివర్తన కార్యక్రమ ప్రారంభానికి ఇది సంకేతాలు ఇచ్చింది.ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్,తమిళనాడులోని దాదాపు 10 లక్షల ఎకరాల విస్తారమైన సాగుభూమిలో థానోస్ టెక్నాలజీస్ ఏరియల్ స్ప్రేయింగ్‌ను సులభతరం చేస్తుంది.వాయు డ్రోన్, ఏరోటిక్స్ టెక్నాలజీస్,ఎలక్ట్రా అగ్రి గ్రీన్‌తో సహా ప్రముఖ డ్రోన్ సర్వీస్ ప్రొవైడర్లతో చేతులు కలపడం ద్వారా,వ్యవసాయ రంగానికి అసమానమైన విలువ,ఆవిష్కరణలను కంపెనీ అందించడానికి సిద్ధంగా ఉంది.థానోస్ టెక్నాలజీస్,సేవా భాగస్వాములకు రూ.50 కోట్ల వ్యాపార విలువతో ఈ ప్రాజెక్ట్ యొక్క ఆర్థిక ప్రభావం గణనీయంగా ఉంటుందని అంచనా వేయబడింది.అదనంగా,థానోస్ టెక్నాలజీస్ అదనపు ప్రోత్సాహకాలను కూడా అందజేస్తుంది, ఇఫ్కో రసాయనాలను ఉ పయోగించి స్ప్రే చేసిన ప్రతి ఎకరానికి ప్రామాణిక స్ప్రేయింగ్ సర్వీస్ ఛార్జీలను భర్తీ చేస్తుంది.ఈ సంచలనాత్మక ప్రాజెక్ట్‌లో సేవా ప్రదాతలు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం,ప్రతిఫలం అందించటం ఈ కార్యక్రమ లక్ష్యం.థానోస్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు %ఒ% సీఈఓ అయిన ప్రదీప్ పలెల్లిల్ మాట్లాడుతూ,మేము ఇఫ్కో తో భాగస్వామ్యం చేసుకోవటాన్ని సంతోషిస్తున్నాము.వ్యవసాయ పద్ధతులను ఆధునీకరించడం, పంట దిగుబడిని పెంచడం,స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వంటి మా మిషన్‌లో ఇది ఒక ముఖ్యమైన అడుగు.థానోస్ టెక్నాలజీ వద్ద , రైతులు,దేశం మొత్తం ప్రయోజనం కోసం మరింత సమర్థవంతమైన, ఉత్పాదక స్థిరమైన వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాము.మేము ఈ భాగస్వామ్యం ద్వారా, భారతదేశ వ్యవసాయ ప్రకృతి దృశ్యాన్ని పూర్తిగా మార్చడానికి వనరులు,విజ్ఞానం ,ఆశయాన్ని మిళితం చేయగలమని మేము ఆశిస్తున్నాము అని అన్నారు.

అంతేకాదు,అధునాతన సాంకేతికతలో పెట్టుబడి ఆవశ్యకతను గుర్తిస్తూ, థానోస్ టెక్నాలజీస్ 10 కంటే ఎక్కువ డ్రోన్‌లను కలిగి ఉండటానికి,ఆపరేట్ చేయడానికి ఆసక్తి ఉన్న కార్పొరేట్ సేవా భాగస్వాములకు సహాయం చేయడానికి కొత్త ఆర్థిక అవకాశాలను అభివృద్ధి చేస్తోంది.ఈ అవకాశాలు కార్యకలాపాలను విస్తరించటానికి అవసరమైన మద్దతును అందిస్తాయి,పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తాయి.

# కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం

## -కోరినకోరికలు తీర్చే కొంగు బంగారం

తాండూర్ మే 28 ప్రజా జ్యోతి:- వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం



రోజు భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాలతో పాటు సమీపంలోని కర్ణాటక రాష్ట్రానికి చెందిన అనేకమంది భక్తులు శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా కొలిచే శ్రీ రేణుక ఎల్లమ్మ మాత జాతర ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు మేకలు, కోళ్ల బోనాలను సమర్పించేందుకు భారీగా తరలివచ్చారు. నెల రోజులపాటు కొనసాగే ఈ జాతర ఉత్సవాలలో ప్రత్యేకంగా మంగళవారం,శుక్రవారం శనివారం, అమావాస్య రోజులలో భక్తులు భారీ ఎత్తున తరలివస్తారని అక్కడి స్థానికులు చెబుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవదాయ శాఖ అధికారులు అన్ని చర్యలు చేపట్టడంతో ఆ ప్రాంతమంతా ప్రశాంతవంతమైన వాతావరణం నెలకొంది. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు రాత్రి వేళ ఇక్కడే ఉండేందుకు ఆశ్రమాలు సైతం ఉండడంతో ఇక్కడే ఉంటున్నారు. ఈ జాతర ఉత్సవాలు వచ్చే నెల 22 వరకు కొనసాగులున్నాయి.

# ఐదువేల మైలురాయిని చేరుకున్న మారుతి 'సర్వీస్ టచ్‌పాయింట్'

హైదరాబాద్, మే 28 (ప్రజా జ్యోతి) :

మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ దేశంలో తన 5,000వ సర్వీస్ టచ్‌పాయింట్‌ను హర్యానాలోని గురుగ్రామ్‌లో మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ హిసాషి టేకుచి ప్రారంభించినట్లు మారుతి సుజుకి




ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదు వేల మైలురాయిని చేరుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ మారుతీ సుజుకి సర్వీస్ నెట్‌వర్క్ దేశంలోని 2,500 నగరాల్లో విస్తరించి ఉందన్నారు. తాము ఎల్లప్పుడూ 'కస్టమర్ ఫస్ట్' విధానాన్ని విశ్వసిస్తామన్నారు. తమ విలువైన కస్టమర్లకు సౌలభ్యం, ఆహ్లాదకరమైన కారు యాజమాన్య అనుభవాన్ని అందించడం తమ ప్రయత్నం అన్నారు. తమ కస్టమర్‌లకు వీలైనంత దగ్గరగా చేరుకోవడం దీన్ని సాధించడానికి ఒక మార్గం అన్నారు. తద్వారా వారు నగర వీధుల్లో నావిగేట్ చేసినా లేదా మారుమూల ప్రాంతాల్లోకి వెళ్లినా సమీపంలో మారుతి సుజుకి సర్వీస్ టచ్‌పాయింట్‌ను కనుగొనగలమన్న భరోసా ఉంటుందన్నారు.

# విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన సదస్సు..!

## వ్యవసాయ అధికారి గోపాల్

నందిగామ, మే 28(ప్రజాజ్యోతి):

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో విత్తనాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు లూజుగా ఉన్న సంచులలో కొనుగోలు చేయరాదని అన్నారు. కొనుగోలు చేసి దుకాణం నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విత్తన ప్యాకెట్ రసీదు పంట కాలం వ్యర్థమయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. తేది మరియు కాలం చూసి కొనాలని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై తగిన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.



# నాసాని సందర్శించిన శాంటా మారియా విద్యార్థులు

## వ్యోమగామి లిండా ఫిషర్‌తో మాటా మంతి ఈ ఎడ్యుకేషన్ టూర్లో అనేక ప్రదేశాలు సందర్శన

శేరిలింగంపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):

శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు అమెరికాలో ఉన్న నాసానిసందర్శించారు.విజ్ఞాన సముపార్జనలో భాగంగా నిర్వహించిన ఈ ఎడ్యుకేషన్ టూర్లో 38 మంది విద్యార్థులు వెళ్లారు.నాసాతో పాటు ఆ దేశంలోని ఇతర ఐకానిక్ ప్రదేశాలను కూడా కవర్ చేశారు.నాసాలోని అంతరిక్ష శిబిరంలో మూడు రోజులు గడిపారు.విద్యార్థులు వివిధ కార్యకలాపాలలో నిమగ్నమయ్యారు.స్పేస్ షటిల్ సిమ్యులేటర్లు, మ్యూజియంను వీక్షించారు.ఈ పర్యటనలో వ్యోమగామి లిండా ఫిషర్‌తో మాట్లాడటం, భోజనం చేయడం మరపురాని జ్ఞాపకంగా మిగులుతుంది.విద్యార్థులు వెహికల్ అసెంబ్లీ బిల్డింగ్,ఎల్సీ39 లాంచ్ ప్యాడ్ ల,రాకెట్ గార్డెన్ తదితర ముఖ్యమైన ప్రదేశాను కూడా విజిట్ చేశారు.ఈ కార్యకలాపాలు స్టెమ్ రంగాలలో వృత్తిని పరిగణనలోకి తీసుకునేలా విద్యార్థులకు ప్రేరణ కలిగించాయి.

అనంతరం తూర్పు తీరంలోని అనేక ప్రసిద్ధ ప్రదేశాలను విద్యార్థులు సందర్శించారు. ముందుగా డిస్నీ మ్యాజిక్ కింగ్‌డమ్‌లో ఒక రోజు గడిపారు.వివిధ రైడ్‌లు చేశారు.యూనివర్సల్ స్టూడియోస్‌లో హ్యారీ పోటర్, జురాసిక్ పార్క్, మార్వెల్ కామిక్స్ నుంచి థీమ్‌లతో సహా స్పెషల్




ఎఫెక్ట్స్, థీమ్ పార్క్ ఇంజనీరింగ్ వెనుక ఉన్న సైన్స్ గురించి తెలుసుకున్నారు.తదుపరి సీ వరల్డ్ సందర్శించారు.అక్కడ థ్రిల్లింగ్ రైడ్‌లను ఆస్వాదించారు.డాల్ఫిన్లు,ఓర్కాస్ జలచరాలతో మాట్లాడారు.ఈ టూర్లో ముఖ్యమైన చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను కూడా విజిట్ చేశారు. వాషింగ్టన్ డీసీలో వైట్ హౌస్,వివిధ యుద్ధ స్మారక చిహ్నాలు, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, థామస్ జెఫెర్సన్, అబ్రహం లింకన్‌లకు స్మారక చిహ్నాలను సందర్శించారు.

ఈ పర్యటన విద్యార్థులలో అమెరికా చరిత్ర, పాలనపై లోతైన అవగాహనను అందించింది.న్యూయార్క్ నగరంలో స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, టైమ్స్ స్క్వేర్, గ్రౌండ్ జీరో ఇతర ముఖ్య ప్రదేశాలను సందర్శించారు.నయాగరా జలపాతాన్ని చూసి ఉబ్బితబ్బిబ్బయ్యారు. అందులో ఐకానిక్ మెయిడ్ ఆఫ్ ది మిస్ట్ బోట్ రైడ్, కేవ్ ఆఫ్ ది విండ్స్ ఉన్నాయి. హెర్షేస్ చాక్లెట్ వరల్డ్ సందర్శన చాక్లెట్ చరిత్ర,ప్రాసెసింగ్‌పై అవగాహన కలిగించింది. ఈ టూర్ విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ,ఇంజనీరింగ్,గణితంలో ఆచరణాత్మక, పరస్పర అభ్యాస అనుభవాలను అందించింది.

ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థి త్వరితా మాట్లాడుతూ ఈ ఎడ్యుకేషన్ టూర్ ఎంతో నాలెడ్జ్ ఇచ్చిందన్నారు.డిస్నీ మ్యాజిక్ కింగ్‌డమ్ పార్క్, యూనివర్సల్ స్టూడియోస్, సీ వరల్డ్ మంత్రముగ్ధులను చేశాయన్నారు.అంతరిక్ష యాత్ర గురించి తెలుసుకున్నామని పేర్కొన్నారు. వాషింగ్టన్ డీసీలో అమెరికన్ చరిత్రను పరిశీలించామన్నారు. ఈ యాత్ర జీవితకాలం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందించిందని తెలిపారు.ఈ సందర్భంగా హైస్కూల్ డివిజన్ హెడ్ వైశాలి మాట్లాడుతూ ఈ వేసవిలో యుఎస్‌కు ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి వెళ్లే అద్భుతమైన అవకాశం నాకు లభించిందన్నారు. నాసాలో వ్యోమగామిని కలిసి మాట్లాడటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ఆమె అంతరిక్ష పరిశోధన కథలు అందరినీ ఆకర్షించాయన్నారు. ఈ కథలు విద్యార్థులు పెద్ద కలలు కనేలా ప్రేరేపించాయని తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ బాధ్యులను శిక్షించాలి

– పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్



**కోరుట్ల మే 28 ప్రజాజ్యోతి :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడి గత అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఓటమికి కారణం అయిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ డిమాండ్ చేశారు. ఇలాంటి సిగ్గుమాలిన వ్యవహారానికి పాల్పడడం దురదృష్టకరమన్నారు. మంగళవారం జువ్వాడి కృష్ణారావు నివాసం జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడమే కాకుండా కోరుట్ల నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతల కదలికలను ముందుగానే గుర్తిస్తూ వారి యొక్క అనుచరులను అడుగడుగున భయభ్రాంతులకు గురి చేసినారని. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు డబ్బులు ముట్ట చెప్పుతూ బాండ్ పేపర్లు రాయించుకుంటూ ప్రజలను, కౌన్సిలర్లను, నాయకుల బలవంతంగా పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేస్తూ వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడి లను సృష్టించి జువ్వాడి నర్సింగారావు నైతికతను దెబ్బతీసే విధంగా వ్యవహరించారని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ఎన్నికల్లో ఎవరిని కలుస్తున్నారో పక్కా సమాచారంతో వాళ్లను ముందస్తుగా వారి ఫోన్ లను ట్యాపింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణమయ్యారనీ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడం వల్లే కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం జరిగిందని దీనికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ కోరుట్ల ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ రాజీనామా చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారులు సూత్రధారులు ఎవరైతే ఉన్నారో వాళ్ళందర్నీ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షపడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నామన్నారు. అనంతరం వారు ఆర్డిఓ ను కలిసి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పాల్గొన్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ ఏలేటి మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఎండిఅన్వర్ లోకిని వెంకీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ లింగం పట్టణ ప్రధాన కార్యదర్శి నజ్జు మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్త మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం మాజీ కౌన్సిలర్ ఖయ్యూమ్ పసుల కృష్ణ ప్రసాద్ తుపాకుల బాజన్న మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం డి రజి ఏఆర్ అక్బర్ సోగ్రాభి చిట్యాల లక్ష్మీనారాయణ బలిజ శివ వోలపు రాజేష్ గ డే ల అశోక్ దండిక కిషోర్ చిట్యాల సందీప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళి



**రాజన్న సిరిసిల్ల, మే 28, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవునూరి దయాకర్ రావు మాట్లాడుతూ తెలుగుజాతిని ప్రపంచ నలుమూలల తెలియజేసిన గొప్ప మహనీయుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. కూడు, నీడ, గుడ్డ అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా స్ఫూర్తిని కలిగించారన్నారు. తాను ప్రవేశపెట్టిన పథకాలు ఎన్నో ప్రజలకు అందించడం జరిగిందని, అలాగే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడం, స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కును కల్పించడం, రెవెన్యూ డివిజనాలను ఏర్పాటు చేయడం, చేనేత కార్మికులకు సబ్సిడీ కరెంటును అందించడం, పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కిందన్నారు. ఆయన చేసిన పనులను స్మరిస్తూ ఈరోజు ఆయన 101వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, రానున్న రోజుల్లో ఆయన చూపిన బాటలో నడుస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికై పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మచ్చ ఆంజనేయులు, టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, నక్క రాజయ్య, చేట్కూరి నారాయణ గౌడ్, కదారి రాంరెడ్డి, బింగి వెంకటేశం, లక్ష్మణ్, దత్తాద్రి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గమైన చర్య

– నా ఫోన్ ట్యాపింగ్ చేయడంపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేస్తా
– మానకొండూర్ శాసనసభ్యులు డా కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, మే 28, (ప్రజాజ్యోతి):** పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, వారి కుటుంబ సభ్యులు ప్రతిపక్ష పార్టీ నాయకులు స్వంత పార్టీ నాయకులు, కుటుంబ సభ్యుల ఫోన్లతో సహ ట్యాపింగ్ చేయడం దుర్మార్గమైన చర్య అని మానకొండూర్ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ .. మాజీ ఐజి రాధాకిషన్ రావు వారి వాంగ్మూలంలో నా పేరు చెప్పడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఫోన్లు ట్యాపింగ్ చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. నేను రాజకీయాల్లో సేవ చేయడానికి వచ్చిన వాడిని అనో, నా లాంటి చదువుకున్న వ్యక్తి ఒక డాక్టర్ ని ఫోన్ ట్యాపింగ్ చేశారు అని తెలువడంతో చాలా బాధపడ్డానని తెలిపారు. కొన్ని కొన్ని సందర్భాల్లో నా మిత్రులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడిన విషయాలు వేరే వాళ్లకు తెలిసినప్పుడు నాతో ఉండే పీఏని కొంతమంది సన్నిహితులను కూడా అనుమానించాల్సి వచ్చింది కానీ నిన్న నా ఫోన్ ట్యాపింగ్ జరిగింది అని తెలియడంతో చాలా బాధపడ్డానని వాపోయారు. రాజకీయ నాయకుల ఫోన్లు కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిజినెస్ పర్సన్ల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసి వేల కోట్ల రూపాయలు సంపాదించారన్నారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేస్తాం అని విర్రవిగిన కెసిఆర్ కుటుంబానికి ప్రజలు మొన్నటి ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పారని అన్నారు. నేను జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా ఉండి జిల్లాలో పార్టీ బలోపేతం కోసం పనిచేసిన కానీ ఏ రోజు కూడా అక్రమ వ్యాపారాలు, భూ దందాలు, ఇసుక దందాలు చేసిన వాడిని కాదన్నారు. నా ఫోన్ ట్యాపింగ్ చేసి ఈరోజు వాళ్ళు సాధించింది ఏమిలేదు కానీ ప్రజాస్వామ్యంలో ఇటువంటి నీచ నికృష్ట చర్యలు సరైనవి కావు అని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. నా ఫోన్ ట్యాపింగ్ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రినీ, డీజీపిని కలిసి పిర్యాదు చేస్తానని, హైకోర్టులో కూడా రిట్ పిటిషన్ దాఖలు చేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తి పై ఫిర్యాదు




**జమ్మికుంట, మే28( ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించగా ఇల్లందకుంట ఏడవ వార్డు ఎస్సీ కాలనీలోని మంచినీటి బావి చుట్టుపక్కల ఉన్న సుమారు 120 గజాల ప్రభుత్వ స్థలాన్ని శనిగరపు ప్రభాకర్ ఆక్రమించినట్లు మాజీ వార్డు సభ్యులు మారేపల్లి ప్రశాంత్ పిర్యాదు చేసారు..ఈ సందర్భంగా మారేపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ ఏడవ వార్డులోని మంచినీటి బావి చుట్టూ ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని సుమారు 120 గజాలు శనిగరపు ప్రభాకర్ ఆక్రమించాడని దానిని అధికారులు వెంటనే పరిశీలన చేసి ప్రభుత్వ స్థలాన్ని తన సొంత అవసరాలకు కబ్జా చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందించినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మారేపల్లి ప్రశాంత్, శనిగరపు మధు, గంగారం మహేష్, కొత్తూరు రవీందర్, చాతల హరీష్, మారపల్లి వంశీ, నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

– వ్యవసాయ అధికారి దుర్గరాజు



**రుద్రంగి మే 28 ప్రజా జ్యోతి:** నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి దుర్గరాజు అన్నారు.. సోమవారం రుద్రంగి మండలంలోని పలు విత్తనాల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాల డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని తెలిపారు..నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్ప వన్నారు.విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రసీదు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. విత్తన రిజిస్టర్ తో పాటు బిల్ బుక్కులు రాయడం పాటించాలని సూచించారు.అంతేకాకుండా స్టాక్ బోర్డు ప్రదర్శించాలన్నారు..

# ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు






**జమ్మికుంట, మే28( ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణ కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో లోహియ ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ రైతులకు ఆయిల్ పామ్ సాగు,లాభాలు, మార్కెటింగ్ విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ టెక్నికల్ అడ్వైసర్ రంగనాయకులు రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై కులంకుశంగా వారికి వివరించారు.. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కెవికె హెడ్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. వేంకటేశ్వర రావు వివిధ అంతర పంటల వలన పొందే లాభాల్ని వివరించారు.. జిల్లా ఉద్యాన అధికారి బండారు శ్రీనివాస్ వివిధ రకాల సబ్సిడీలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు..అనంతరం లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ అధినేత సిద్ధాంథ్ లోహియా పాల్గొని ముందుగా పంట తీసిన రైతులకు ఇతర దేశాల్లో సాగు చేసే తోటలను చూపిస్తామని హామి ఇచ్చారు..ఈ కార్యక్రమంలో సుమారు 220 మంది రైతులు, 4 గురు ఉద్యాన అధికారులు కెవికె శాస్త్రవేతలు పాల్గొన్నారు..

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్ వాహనం



**సుల్తానాబాద్ మే 28 (ప్రజా జ్యోతి)** బస్టాండ్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న మంథని డిపోకు చెందిన బస్సును ఢీకొన్న టిప్పర్ వాహనం వివరాల్లోకి వెళితే మంగళవారం సుల్తానాబాద్ బస్టాండ్ నుండి బయటికి వెళ్తున్న టిఎస్ 22 జెడ్ 0071 గల ఆర్టీసీ బస్సు కరీంనగర్ వైపు వెళ్తుండగా మూల మార్పు వద్ద పెద్దపెల్లి వైపు వేగంగా వస్తున్న టీఎస్ 36 టిఏ 3441 గల టిప్పర్ వాహనం బస్సును ఢీకొట్టగా అందులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్ కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలియజేశారు

# రాచర్ల కాలేజీ వద్ద రోడ్డు ప్రమాదం

– హెల్మెట్ లేనందునే తలకు తీవ్ర గాయాలు
– ముందు వెళ్తున్న బైకును ఢీ కొట్టిన పల్సర్ బైక్



**ఎల్లారెడ్డిపేట, మే 28 ప్రజా జ్యోతి -:** రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన నైలకంటి సతీష్ (37) కు రాచర్ల కాలేజీ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఎల్లారెడ్డిపేట - గొల్లపల్లి ప్రధాన రహదారిపై వెళుతున్న రెండు ద్విచక్ర వాహనాలు ముందుగా వెళుతున్న బైకు (TS02EA 8579) రాచర్ల కాలేజీలోనికి వెళ్లేటప్పుడు వెనకనుంచి వెళ్తున్న నైలకంటి సతీష్ బైకు ( పల్సర్ బైక్ TS23 G 2370) అతివేగంగా ముందు ఉన్న బైకును ఢీకొట్టగా హెల్మెట్ లేనందున నైలకంటి సతీష్ కు తలకు తీవ్ర గాయాలయ్యాయి,ముందు వెళ్తున్న బైక్ వాళ్ళకు స్వల్ప గాయాలయ్యాయి,అటుగా వెళుతున్న బొప్పాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ 108 కు ఫోన్ చేసి స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు, తన జేబులో ఉన్న ఆధార్ కార్డు సహాయంతో దుమాల గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలుసుకొని దుమాల మాజీ సర్పంచ్ కి ఇట్టి విషయాన్ని కొండ రమేష్ తెలియజేసి తన బంధువులకు తెలపమన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, మే 28, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో హనుమాన్ పెద్ద జయంతిని పునస్కరించుకొని హనుమాన్ సేవ సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ నగరేశ్వర స్వామి వారి దేవాలయం నుండి నిర్వహించిన హనుమాన్ శోభ యాత్రలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, కనికరపు రాకేష్, నామాల లక్ష్మీరాజు, పుల్కం రాజు, దాడి మల్లేశం, హనుమాన్ భక్తులు తదితరులు ఉన్నారు.



# బద్ది పోచమ్మను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, మే 28, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో గల బద్ది పోచమ్మ అమ్మవారిని మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.

# ప్రభుత్వ విప్ ఆదిని కలిసిన వెలిచాల రాజేందర్



**వేములవాడ, మే 28, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులతో, కార్యకర్తలతో సరదాగా ముచ్చటించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తన విజయం కోసం కష్ట పడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెలిచాల రాజేందర్ రావును ఘనంగా సత్కరించారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

– అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్





**రాజన్న సిరిసిల్ల, మే 28, (ప్రజాజ్యోతి):** ప్రత్యామ్నాయ పంటలో సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో యాసంగి సీజన్ 2023-24 విత్తిన పైరు విస్తీర్ణములకు స్థిరీకరణ సమన్వయ సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో వివిధ అధికారులతో చర్చించి పంటల వారీగా స్థిరీకరించబడిన విస్తీర్ణం పరిగణలోకి తీసుకొని జిల్లాస్థాయి పైరు విస్తీర్ణములను తయారు చేయడం జరిగిందని అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ యాసంగి సీజన్ లో జిల్లాలో మొత్తం 1,78,574 ఎకరంలు సాగు జరిగిందని, ఇందులో అత్యధికంగా 97.8 శాతం మేర వరి పంట సాగు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత సీజన్లో భూగర్భ నీటివనుల ద్వారా 1,51,100 ఎకరాలకు, ఉపరితుల జల వనరుల ద్వారా 27,474 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని అన్నారు. జిల్లాలో రాబోయే వ్యవసాయ సంవత్సరంలో వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్, పండ్ల పెంపకం, కూరగాయల సాగు మొదలగు వాటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ సబ్సిడీలను రైతులకు వివరిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు అధికంగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి జ్యోతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుంటలు చెరువు కట్టలపై పిచ్చి మొక్కలు తొలగించాలి

– ప్రజాజ్యోతి వార్తకు స్పందన



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 28 :** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కుంటలు చెరువు కట్టలపై పిచ్చి మొక్కలు తొలగించాలి అనే వార్త ఇటీవల ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురించడం జరిగింది . ఈ వార్తకు ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి స్పందించారు ఇప్పటి కి కొన్ని గ్రామాల్లో గల కుంటలు చెరువుకట్టెలపై గల పిచ్చి మొక్కలను తొలగించామని ఏ గ్రామాల్లో గల కుంటలు చెరువుల కట్టలపైచెట్లు ఏ పుగా ఉన్నాయో పరిశీలించి వీలైనంత తొందరలో పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు

# వన్ అండ్ త్రీ ఇంక్లైన్‌ను తనిఖీ చేసిన డీడీఎంఎస్ అధికారులు



**గోదావరిఖని, మే 28 (ప్రజా జ్యోతి)** డిడిఎమ్ఎస్(మైనింగ్) అధికారి బి. వెంకన్న ఆర్ జి వన్ జీడికే1%ఒ%3 ఇంక్లైన్ మంగళవారం తనిఖీ చేశారు. జిడికే1 ఏజెంట్ బి.సైదులు, ఆర్ జీవన్ ఏఎస్ఓ డి.బైద్య, ఆఫీసియేటింగ్ మేనేజర్ పి.శ్రీనివాసరావు తో కలిసి జిడికే-1 గనిని పరిశీలించారు . గని ఉపరితల ప్రాంతాలు, గోదావరి నదీ మానిటరింగ్ స్టేషన్, తనిఖీ చేశారు .రికార్డులు, రుతుపవనాల ముందుస్తు సన్నాహక పనులకు సంబంధించి ప్రణాళికలు, ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ఏరియా లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు . తగిన సలహాలు సూచనలు అందజేశారు .ఈకార్యక్రమంలో పి. శేఖర్ పి. ఈ,ఎన్. శ్రీను ,వి ఓ,ఐ. శ్రీనివాసు జూనియర్.,ఏ. సురేష్ ఓ(మైనింగ్), హెచ్ ఓ యం పి.కమలాకర్ ఉన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆకస్మిక తనిఖీ

### పనులపై అసంతృప్తి... పలువురికి సోకజ్ నోటీసులు...

బూర్గంపాడు, మే 28, ప్రజాజ్యోతి

బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజరు గ్రామం లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా మంగళవారం ఆకస్మిక తనఖీ నిర్వహించారు. పాఠశాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి తరగతులల్లో ఎలక్ట్రికల్ పనులు చేపట్టకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల తిరిగి 15 రోజులలో ప్రారంభ నేపథ్యంలో సంబంధిత పనులపై సంబంధిత శాఖ అధికారులు అలసత్వం వహించటం పై మండిపడ్డారు. సంబంధిత శాఖ అధికారులకు సోకస్ నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఇచ్చే ఏక



రూప దుస్తుల టిచ్చింగ్ సెంటర్ ను స్వయంగా పరిశీలించి పలు చూసిందిచ్చారు, ఒక గ్రూప్ తయారుచేసి ఎప్పటికప్పుడు పనితీరుపై గ్రూపు దుస్తులు టిచ్చింగ్ విధానాన్ని పోస్ట్ చేసి అధికారులు పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 7 నుండి 10 లోపు అందుబాటులోకి వచ్చే విధంగా ఏక రూపు దుస్తులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జములా రెడ్డి, ఎంఆర్ఓ ముజాహిద్, ఏపీఎం నాగార్జున్, ఎంఎన్ఓ ఎదు నరసింహరాజు, ఎంపిఓ సునీల్ కుమార్, ఏఈ శ్రీనివాసరావు, పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, సెక్రటరీ భవాని,తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో కోవాసి జ్యోతి అత్యుత్తమ ప్రతిభ

భద్రాచలం, 28 మే, ప్రజాజ్యోతి

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతి వరకు చదివి పదవ తరగతి ఫలితాలలో కోవాసి జ్యోతి చందు అత్యుత్తమ 10 జిపిఏ సాధించి తోటి విద్యార్థినిలకు విద్య పట్ల మక్కువ కలిగించి వారిలో స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకు రాలిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం తన చాంబర్లో అశ్వరావుపేట మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన కోవాసి జ్యోతి చందు భీముని గూడెం ఏ జి హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి 10 జీపీఏ అత్యుత్తమ ర్యాంకు సాధించి



పాఠశాలకు మరియు వారి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావడం చాలా సంతోషమని ఈ విద్యార్థినిని ఆదర్శంగా తీసుకొని తోటి విద్యార్థినిలు కూడా అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని కోరుతూ 10 జీపీఏ సాధించిన కోవాసి జ్యోతి చందు కు ప్రోత్సాహక బహుమతి అందించి పాఠశాల హెచ్ఎం కు మరియు విద్యార్థినికి అభినందిస్తూ పదవ తరగతి పూర్తికాగానే చదువు మాని వేయ వద్దని పై చదువులు చదివి అత్యుత్తమ ర్యాంకులు సాధించి మంచి ఉద్యోగం లో స్థిరపడాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భీముని గూడెం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సరియైన విత్తనాలు ఎంచుకోవాలి

**విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి**
**నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు**
**కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర**

కూసుమంచి మే28 ప్రజా జ్యోతి

కూసుమంచి రైతు వేదికలో రైతులకు వానాకాలంలో విత్తనాలు కొనుగోలులో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు నకిలీ విత్తనాలు అరికట్టటానికి రైతులు తీసుకోవాల్సిన అటువంటి జాగ్రత్తలపై రైతులకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర పాల్గొని రైతులతో ఆయన మాట్లాడుతూ రైతులు లైసెన్స్ పొందిన అదీకృత డీలర్స్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు .రైతులు కొన్న విత్తనానికి తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఆ బిల్లులు విత్తన సంచులు పంట కోసే వరకు దాచుకొని ఉండాలని రైతులకు సూచించారు .ఎవరైనా దళారులు ఊరిలోకి వచ్చి రాత్రిపూట విత్తనాలు అమ్ముటకు గ్రామాలలోకి వచ్చినట్లయితే వెంటనే వ్యవసాయ అధికారి లేదా పోలీస్ కి సమాచారం అందించాలని కోరారు. గుడ్డ సంచులలో అమ్మే



విత్తనాలను లూజుగా అమ్మే విత్తనాలను కొనుగోలు చేయరాదని తెలిపారు . పత్తి విత్తనాలు అన్ని బిజీ టు విత్తనాలు మాత్రమే అని అన్ని ఒకే రకమైన సామర్థ్యం కలిగి ఉంటాయని ,ఒకే రకమైన విత్తనం కోసం ప్రయత్నించవద్దని కోరారు. రైతులు కనీసం 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాకుండా పత్తి విత్తనాలు విత్తరాదని అలా విత్తినట్లయితే ఒకవేళ వర్షం లేకపోయినట్లయితే మొలక శాతం తగ్గుతుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రైతులు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర వస్తువులు వితరణ

కారేపల్లి, మే28, ప్రజా జ్యోతి :

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లికి చెందిన టిఆర్ఎస్ నాయకులు ఎస్.కె గౌసిద్దీన్ నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు . ఎస్కే గౌసుద్దీన్ మంగళవారం కారేపల్లి భరత్ నగర్ కాలనీకి చెందిన 20 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా నిత్యావసర వస్తువులు అందుకున్న కుటుంబాల వారు మాట్లాడుతూ మానవత్వం పరిమళించిన మంచి మనిషి గౌసుద్దీన్ అని, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి కుటుంబం ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎండి. కలియుల్లా ఖాన్, సోమందుల నాగరాజు ,మైపా పీరయ్య, సద్దాం హుస్సేజ్ ,అబ్దుల్లా, వాహెబ్, కొడుతల కృష్ణ, ఫిరోజ్ ,సోను, ముస్తాక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# మా దందాను ఆపేదెవరు?.. అడ్డుకునేది ఎవరు

### మండలంలో విచ్చలవిడిగా ఇసుకతోలకాలు...

### పట్టించుకోని సంబంధిత అధికారులు.....

### అధికారులు దృష్టి సారించాలి

సహజ వనరులను దోచేస్తున్నారు గోదారమ్మ కిన్నెరసాని గుండెల్లో గుణపాలు దించేస్తున్నారు. పకృతి వాతావరణాన్ని కాలుష్యం చేసేలా గోదావరి నది కిన్నెరసాని తీర ప్రాంతాలలో పలు పాయింట్లు వద్ద వాహన రాకపోకలు మట్టి రోడ్లు వేశారు. బూర్గంపాడు మండలంలోని అక్రమ ఇసుక రవాణా దందాకు సంబంధించిన మా దందాను ఆపేదెవరు? అడ్డుకునేది ఎవరు అనే వైనంపై ప్రజాజ్యోతి దినపత్రిక ప్రత్యేక కథనం



బూర్గంపాడు మే 28 ప్రజాజ్యోతి

మండలంలోని గోదావరి, కిన్నెరసాని నది తీర ప్రాంతాల నుండి ప్రతిరోజు అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల ద్వారా విచ్చలవిడిగా సాగుతున్న తంతానే చెప్పాలి పకృతి సంపదను అక్రమంగా దోచేస్తు నా కూడా పట్టించుకునే వారి కరువయ్యారని చెప్పవచ్చు పర్యవేక్షించవలసిన వారే పట్టించుకోకపోవడం వలన అక్రమ ఇసుక దందా సాగించే వారికి కాసుల వర్షం కురిపిస్తుందని చెప్పాలి. మండలంలో గోదావరి నది తీర ప్రాంతం అంతా రాత్రులు ట్రాక్టర్ల మోతలతో రణగోల శబ్దాలకు కొదవ ఉండదని చెప్పాలి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మండలంలో అక్రమ ఇసుక రవాణా దందాపై ప్రత్యేక దృష్టి సారించాలని తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందనే చెప్పాలి..

**ఇసుక దందాకు ఈ ప్రాంతాలే....**

మండలంలోని సారపాక, రెడ్డిపాలెం, బూర్గంపాడు, బుడ్డగూడెం ఉప్పుసాక, తాళ్ల గొమ్మూరు గ్రామాలలో గల గోదావరి నది తీర ప్రాంతాల నుండి కిన్నెరసాని వాగు నుండి మరియు తీర ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణా దందా విచ్చలవిడిగా కొనసాగుతుందని అలాగే ట్రాక్టర్ ద్వారా ఇసుక స్టాక్ పెట్టి లారీల ద్వారా పాల్వంచ కొత్తగూడెం ఖమ్మం మరియు ఇతర ప్రాంతాలకు చేరవేస్తున్నారు అయితే అక్రమ ఇసుక రవాణా దర్జా గానే సాగుతుందని చెప్పవచ్చు



**కొరవడిన శాఖల సమన్వయం...**

అక్రమ ఇసుక రవాణా దందాకు చెక్ పెట్టేలా తాసిల్దార్ పోలీస్ మైనింగ్ ఇరిగేషన్ భూగర్భ పంచాయతీ శాఖల నడుమ ఓ కమిటీ వేసి పర్యవేక్షించాల్సిన అవసరం ఉందనే చెప్పాలి ఈ దిశగా మండలంలో ఈ దిశగా మండలంలో అడుగులు పడితే ఇసుక దందాను అరికట్టవచ్చని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు...

**అధికారులు స్పందించాలి...**

మండలంలో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా దందాపై అధికారులు స్పందించాలని ఆవశ్యకత ఉందని చెప్పాలి ఇష్టం ను సారంగా విచ్చలవిడిగా ఇసుక తోలడం వలన నది మరియు వాగు సంరక్షణ చర్యలతో పాటు భూగర్భ జలాల పెంపుదలకు అవరోధంగా మారుతుందని చెప్పాలి.

## బిఆర్ఎస్‌లో రంగరించుకున్న రచ్చ...!

- -ఓ నేతపై క్యాడర్ గుస్సా...?
- -పార్టీని భ్రష్టు పట్టిస్తున్నావని ఆక్రోశం..?
- -క్యాడర్ కు గౌరవం లేకుండా చేస్తున్నావని ఆగ్రహం..
- -గత పార్టీల మాదిరిగానే చేస్తున్నావని ఆరోపణలు..?
- -అసలు ఘర్షణకు గల కారణాలు ఎన్నో...!
- -పద్ధతి మార్చుకోవాలని సూచన
- -ఇలానే చేస్తే పార్టీ మనుగడ ప్రశ్నార్థకమేనా...?
- -పార్టీ బాధ్యులు స్పందించాలని వినతులు..!

ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి:

గతంలో నువ్వు పని చేసిన పార్టీని కూడా నీ వ్యవహార శైలి వల్ల నాశనం చేశావని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ రోజున బట్టబయలైంది. ఇతర పార్టీల నేతలు ముక్కున వేలేసుకుంటున్నారు. దింతో బిఆర్ఎస్ పార్టీలో గత కొన్ని రోజులుగా రగులుతున్న రచ్చ రంగరించి రోడ్లపై దుషణలకు దారి తీసిందనే చెప్పొచ్చు. ఓ నేతకు పార్టీ క్యాడర్ ను కూలి వాళ్ళలా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ మనుగడ లేకుండా చేస్తున్నావని కన్నెర్ర చేశారు. తాము ఉద్యమ పార్టీలో ఫుల్ టైమ్ కష్టపడుతున్నామని, తమ పట్ల వివక్షత ఎందుకు చూపుతున్నావని, తమపై నీ అజామాయిషీ ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి వారి వల్లనే పార్టీ భ్రష్టుపడుతుందని ఆక్రోషం వెళ్ళబుచ్చారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న వారికీ కనీసం గౌరవం లేకుండా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆ నేత వైఖరి వల్ల పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమని ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని తేల్చి చెప్పడం గమనార్హం. అసలు ఆ నేతపై పార్టీ క్యాడర్ లో కొందరు ఎందుకు ఆగ్రహం వ్యక్తం చేసినట్లో తెలియని పరిస్థితి. ఎమ్మెల్సీ ఓట్ల నేపథ్యంలో డబ్బుల పంపకాలలో వారి వారి వార్డు పరిధిలో సరైన గౌరవం ఇవ్వకపోవడానికి ఆ నేతనే కారణమని తెలిసి సూటిగా ప్రశ్నించినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని, క్యాడర్ పట్ల వివక్షత విడాలని, పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేయాలని, లేని యెడల ఊరుకునేది లేదని తేల్చి చెప్పినట్టు సమాచారం. మరి ముఖ్యంగా ఇలాంటి నేతల పట్ల పార్టీ అధిష్టానం అలోచించి మరల ఇలా జరుగకుండా సరి చేయాలని పార్టీ క్యాడర్ కోరుకుంటున్నారు. పార్టీ బాధ్యులు క్యాడర్ పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటుందా లేదా పార్టీ నేతను సరి చేస్తుందా అనేది తెలియాలంటే వేచి ఉండాల్సిందే.




## యుగకర్త నందమూరి చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల

సత్తుపల్లి, మే 28 (ప్రజాజ్యోతి ఆర్ సీ):

విశ్వవిఖ్యాతి నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా




రాగమయి ఆధ్వర్యంలో మంగళవారం తమ ఇంటి వద్ద జయంతి వేడుకలను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ముందుగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలు సందర్భంగా కేకు ను కట్ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూరు సంవత్సరాలు దాటిన జయంతి వేడుకలను జరుపుకుంటున్నామంటే ఎంత మహోన్నతడు అని, గొప్ప నటుడు ప్రజానాయకుడు 300 పైగా చిత్రాల్లో నటించి పేదలకు కోసం తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకున్న మహనీయుడని, ఆయన అధికార వచ్చిన తర్వాతే మండలాలు ఏర్పడినాయని రైతులకు శిస్తు లేకుండా చేసిన ఘనమైన వ్యక్తి అని, మహిళలకు ఆస్తి లో సమాన హక్కు ,రాజకీయ కోసం 50% రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి అని కొనియాడారు. నందమూరి ముఖ్యమంత్రి అయిన వెంటనే కిలోబియ్యం 2 రూపాయలకు తీసుకొచ్చి పేదవాళ్ళు కడుపు నింపిన వ్యక్తి అని పేదల కోసం తన పార్టీ పెట్టానని బడుగు బలహీన వర్గాలు ఆ టైంలోనే రాజకీయంలో తొలి అడుగులు నేర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద విజయ్ కుమార్ చల్లగుళ్ళ నరసింహారావు ఉడత లేని అప్పారావు కొత్తూరు ప్రభాకర్ రావు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి గాదె చెన్నారావు కొప్పుల నరేందర్ రెడ్డి, కమల్ భాష చల్లా వెంకటేశ్వరరావు పసుమర్తి చంద్రావు తదితరులు ఉన్నారు.

## కొత్త కమలాపురంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### - పాల్గొన్న దూదిపాళ్ల భాస్కర్ రావు

కారేపల్లి, మే 28, ప్రజా జ్యోతి:

స్వర్గీయ ఎన్టీ రామారావు యుగపురుషుడు అని టిడిపి కొత్త కమలాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు దూదిపాళ్ల భాస్కర్ రావు కొనియాడారు .మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్.టి. రామారావు 101 వ జయంతి వేడుకలను మండల పరిధిలోని కొత్త కమలాపురంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దూదిపాళ్ల భాస్కర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఘనంగా నివాళులర్పించి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ ఎన్టీ రామారావు లాంటి మహోన్నత వ్యక్తి రాజకీయాలలో గాని, సినిమా రంగంలో గానీ నభూతో న భవిష్యత్ అన్నారు. అనేక పౌరాణిక, సాంఘిక , కుటుంబ కథా చిత్రాలలో అసమానంగా నటించి ,తనదైన ముద్ర వేసుకొని , అదేవిధంగా తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఏకైక వ్యక్తి, మహోన్నత శక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన ఘనుడు ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐలు వడ్డే సంపత్, వడ్డే ఉదయ్, టీడీపీ, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు గుత్తా గంగయ్య, వడ్డే రంగారావు, కేతారపు నరసింహ, వేగినాటి రాంబాబు, శాగంటి కోటయ్య, దూదిపాళ్ల ఉపేందర్, శాగంటి శ్రీనివాస్, ఆళ్ల శ్రీనివాస్, సింగంశెట్టి బ్రహ్మయ్య, మార్కాపురం రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



## రైతులు నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనాలి

### - కారేపల్లి ఎస్ఐ రాజారాం

కారేపల్లి, మే 28, ప్రజాజ్యోతి :



రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని ఎస్ ఐ ఎన్. రాజారామ్ రైతులకు సూచించారు . కారేపల్లి పోలీస్ స్టేషన్లో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ సీజన్ ఆరంభం అయినందున రైతులు నకిలీ విత్తనాలు కొని పంట నష్టం తెచ్చుకోవద్దని, నాణ్యమైన విత్తనాలు మాత్రమే ఉపయోగించి, వారి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని అన్నారు. మార్కెట్లో పలు రకాల విత్తనాల కంపెనీలు అందుబాటులో ఉన్నప్పటికీ ,లైసెన్స్ కలిగిన షాపులలో మాత్రమే విత్తనాలు కొనాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రీసైకిల్డ్ సీడ్స్ వాడడం వల్ల, లేబుల్ లేనటువంటి సీడ్స్ వాడడం వల్ల పంట నష్టం వాటిల్లే అవకాశం ఉంది, కావున నాణ్యమైనటువంటి, లైసెన్స్ కలిగిన, సర్టిఫైడ్ కంపెనీలు అందించేటువంటి విత్తనాలు మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు. మీ పరిసరాల ప్రాంతాలలో ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా , నిలువచేసినా, రసీదులు ఇవ్వకుండా అమ్మిన అలాంటి విత్తనాల షాపు యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా షాప్ లేకుండా విత్తనాలు అమ్మినా ,రెసికిల్డ్ సీడ్స్ బ్లాక్ లో అమ్మినా, ఇతర రాష్ట్రాల నుంచి కానీ ,జిల్లాల నుంచి కానీ నకిలీ విత్తనాలను అందించినా పోలీసులకు సమాచారం అందివ్వాలని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రారంభమైన అడ్మిషన్ల ప్రక్రియ

కారేపల్లి, మే28, ప్రజాజ్యోతి:

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇటీవల జరిగిన ఆరో తరగతి ప్రవేశాల కు సంబంధించి సీట్లు పొందిన విద్యార్థుల సర్టిఫికెట్లను మంగళవారం ఉపాధ్యాయురాలు అర్చన ఆధ్వర్యంలో పరిశీలించారు. మండల కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఇప్పటికే ఆరవ తరగతికి సంబంధించి వంద సీట్లు భర్తీకుగాను విద్యార్థుల తుది జాబితాను అందుబాటులో ఉంచడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అర్చన మాట్లాడుతూ..ప్రవేశాలు పొందిన విద్యార్థులు



ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు ధృవ పత్రాల స్వీకరణ ఎంఈఓ కార్యాలయంలో జరుగుతుందన్నారు.ప్రవేశాల జాబితాలో వరుస సంఖ్య1 నుండి25 వరకు 28వ తేదీ,26 నుండి 50 వరకు 29వ తేదీ,51 నుండి 75 వరకు 30వ తేదీ,76 నుండి100 వరకు 31వ తేదీలలో ప్రవేశాల ధృవపత్రాల స్వీకరణ ఉంటుందన్నారు. అడ్మిషన్ కోసం వచ్చే విద్యార్థులు అప్లికేషన్ ఫారం,టిసి,ఒకటి నుండి 5వ తరగతి వరకు స్టడీ,కండక్ట్,కుల,ఆదాయ, ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ బుక్,మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,మూడు సెట్లుగా జిరాక్స్ తీసుకొని ఒక ప్లాస్టిక్ ఫోల్డర్ లో ఎంఈఓ కార్యాలయంలో ఇవ్వాలన్నారు.విద్యార్థులందరూ సకాలంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాఠశాలలో సీటును పొందాలని కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

సత్తుపల్లి మే 28(ప్రజా జ్యోతి) ఆర్. సి:

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలను మంగళ వారం 4 వార్డ్ కౌన్సిలర్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటా నికి నివాళులర్పించి అనంత రం కేకు కట్ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మధు పుష్పలత దేవరపల్లి ప్రవీణ్ మానస నాని కొత్తూరు కోటేశ్వరరావు గారు నాగరాజు గారు కొంగర రమేష్ కాలినేని సాయి మట్ట సత్తి ప్రసాద్ నందిగామ చెన్నారావు కాసిం గౌసుద్దీన్ రషీద్ పండు కిరణ్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు



## తూప్రాన్ సబ్ రిజిస్టర్ రమణ అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**- కూచారంలో ఫేక్ రిజిస్ట్రేషన్ .. 9 మందికి రిమాండ్**

మనోహరాబాద్, మే 28 ( ప్రజా జ్యోతి )

మండలంలోని కూచారం గ్రామంలోని వెయ్యి గజాల స్థలానికి సంబంధించిన ఫేక్ రిజిస్ట్రేషన్ ఘటనలో గతంలో నలుగురి అరెస్ట్ , తాజాగా మంగళవారం తూప్రాన్ సబ్ రిజిస్టర్ రమణ తో పాటు ఐదుగురిని మొత్తం 9 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల




ప్రకారం. హైదరాబాద్ కు చెందిన మల్లవరపు అరుణ్ కుమార్ అనే వ్యక్తి మరో 8 మందితో కలిసి హైదరాబాద్ మోతీనగర్ కు చెందిన సురావజ్జుల సత్యనారాయణ మూర్తి, అతని భార్య స్వాతి కి మండలంలో ని కూచారం శివారులో ని సర్వే నెం. 225, 226 లో వెయ్యి గజాల స్థలాన్ని రూ. 80 లక్షలకు నకిలీ పత్రాలు సృష్టించి విక్రయించారు. అప్పటికే ఆ భూమి అసలు యజమాని దుర్గ అనే మహిళ పేరిట రిజిస్ట్రేషన్ జరిగింది. అయితే నిందితులు హైదరాబాద్ రాంనగర్ కు చెందిన లక్ష్మీ అనే మహిళ కు డబ్బు ఎర చూపి, లక్ష్మి ఆధార్ కార్డు ను దుర్గ మార్ఫింగ్ చేసి సత్యనారాయణ అతని భార్య స్వాతి లకు లక్ష్మి చేత రిజిస్ట్రేషన్ చేశారు. సురావజ్జుల సత్యనారాయణ మూర్తి లింక్ డాక్యుమెంట్ లో కోసం ఆరా తీయగా, అమ్మిన వ్యక్తులు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో, తాము కొనుగోలు చేసిన ప్లాట్ దగ్గరకు వెళ్ళగా, ఆ స్థలం వేరే వ్యక్తుల పేరుతో బోర్డు ఉండటంతో, అసలు విషయం బయటపడింది. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సత్యనారాయణ గత నెలలో పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టిన పోలీసులు పిట్ల సాయి కుమార్, వేముల ప్రభాకర్, నంగునూర్ లక్ష్మి , తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ సనత్ నగర్ రమణల ను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్లు తరలించినట్టు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

# డేరా బాబా నిర్దోషి..

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ లలిత్ బత్రాతో కూడిన డివిజన్ బెంచ్ పరిశీలించింది. రంజిత్ సింగ్ హత్యకేసులో నిందితులుగా పేర్కొన్న అవతార్ సింగ్, క్రిషన్ లాల్, జస్బీర్ సింగ్, సబ్దిల్ సింగ్ లలో ఒకరు విచారణ సమయంలో మరణించారు. అక్టోబర్ 18, 2021న ఈ కేసులో గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్, నలుగురికి కోర్టు జీవిత ఖైదు విధించింది. అలాగే డేరా చీఫ్ అయిన గుర్మీత్ కు రూ.31 లక్షల జరిమానా విధించింది. ఈ శిక్షలను సవాల్ చేస్తూ డేరా బాబా పంజాబ్ %-% హర్యానా హై కోర్టులో పిటిషన్ వేశారు. దీనితో పాటు జర్నలిస్ట్ ఛత్రపతి హత్యకేసులో ఆయన




వేసిన అప్పీల్ పెండింగ్ లో ఉంది. ప్రస్తుతం గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ రోహ్తక్ లోని సునారియా జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. తన ఇద్దరు శిష్యురాళ్లపై అత్యాచారం చేసిన కేసుల్లో గుర్మీత్ 20 ఏళ్ల జైలు శిక్షను అనుభవిస్తున్నాడు. ఈ కేసుల్లో మాత్రం కోర్టు ఎలాంటి నిర్ణయాన్నీ వెల్లడించలేదు. డేరా బాబా ఆశ్రమంలో మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయంటూ వచ్చి ఒక లేఖ తీవ్ర కలకలం రేపింది. ఆ లేఖ తన అనుచరుడు, మేనేజర్ గా ఉన్న రంజిత్ సింగ్ రాసి ఉంటాడన్న అనుమానంతో డేరా బాబానే 2002లో చంపినట్లు సీబీఐ పేర్కొంది. లైంగిక వేధింపులపై వచ్చిన లేఖ దేశమంతా కలకలం రేపడంతో.. రంజిత్ సింగ్ ను గుర్మీత్ కుట్ర ప్రకారం కాల్చి చంపినట్లు రుజువైనట్లు సీబీఐ కోర్టు పేర్కొంది. కాగా.. ఇద్దరు శిష్యురాళ్లపై అత్యాచారానికి పాల్పడినట్లు రుజువు కావడంతో.. 2017లో ఆయనకు 20 ఏళ్ల జైలు శిక్షపడింది.

# బెంగాల్‌లో భారీ మెజారిటీ మాదే..

మొదటిపేజీ తరువాయి..

నోటిఫికేషన్ ముందు నుంచి రోజుకు రెండు సభలకు హాజరవుతున్నారు ప్రధాని నరేంద్రమోదీ. ఈ క్రమంలో పార్టీ విజయావకాశాలపై ఓ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక విషయాలను వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలను పరిశీలిస్తే బెంగాల్‌లో ఈసారి బీజేపీ ఎక్కువ సీట్లను గెలుచుకుంటుందన్నా రు. అక్కడ వార్ వన్ సైడ్ ఉండబోతున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. ఒకప్పుడు తమ పార్టీకి అక్కడ ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాము 80 సీట్లు వరకు గెలుచుకున్నామని తెలిపారు. గత లోక్‌సభ ఎన్నికల్లో భారీగా సీట్లను గెలుచుకున్నామని వివరించారు. ప్రస్తుతం అధికార టీఎంసీ ఉనికి కోసం పోరాడుతోందన్నారు మోదీ. అక్కడున్న అధికార టీఎంసీ ప్రభుత్వంపై ప్రజలు నిరాశతో ఉన్నారన్నారు. ఎన్నికలకు ముందు తమ పార్టీ కార్యకర్తలను జైల్లో పెట్టారన్నారు. ఎన్ని దారుణాలు జరిగినా ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఓటు వేశారన్నారు. అంతేకాదు ఓటర్ల సంఖ్య ఈసారి పెరిగిందన్నారు. రీసెంట్‌గా కోల్‌కతా హైకోర్టు ముస్లింల రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పును ప్రస్తావించారు. 114 వర్గాలను ఓబీసీలో చేర్చడాన్ని తప్పుబట్టారు. న్యాయస్థానం తీర్పుతో పెద్ద మోసం బయటపడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయల కోసం న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేయడంపై మండిపడ్డారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించలేమన్నారు. పనిలోపనిగా బెంగాల్ పక్కనే ఉన్న ఒడిషా గురించి కూడా మాట్లాడారు ప్రధాని నరేంద్రమోదీ. ఈసారి ఒడిషాలో ప్రభుత్వం మారబోతోందన్నారు. నవీన్ సర్కార్‌కు జూన్ నాలుగు వరకు గడువు ఉందన్నారు. అదే నెల 10న బీజేపీ నుంచి కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఈసారి ఏపీ మాదిరిగానే ఒడిషా శాసనసభ, లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. దేశంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. మాకు ఎలాంటి శత్రుత్వం లేదన్నారు.

# నకిలీ విత్తనాలను రైతులకు అమ్మితే సహించేది లేదు

## రైతులు వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలనే కొనుగోలు చేయాలి

## జిల్లా వ్యవసాయాధికారులు, విత్తన డీలర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 27, ప్రజాజ్యోతి

నకిలీ విత్తనాలను రైతులకు అమ్మితే సహించేది లేదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వ్యవసాయాధికారులు, విత్తన డీలర్లతో ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. జిల్లాలో ప్రస్తుతం నకిలీ విత్తనాల ప్రాబల్యం గురించి వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ప్రభుత్వంచే గుర్తించబడిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని విత్తన డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలను, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. కష్టపడి కడుపు నింపే రైతులను మోసం చేస్తూ దళారులు కొంతమంది నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నష్టం వాటిల్లెలా చేస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరా, నాసిరకం ఎరువుల కొనుగోలు విక్రయాలపై ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తూ పక్కా సమాచారంతో ఎవరైనా నకిలీ విత్తనాల సరఫరా, విక్రయాలు జరిపితే వారిపై దాడులు నిర్వహిస్తామని ఈ సందర్భంగా



హెచ్చరించారు. జిల్లాలో రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలను సరఫరా చేసినా, విక్రయించినా సహించేది లేదని, అట్టి వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని,వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించామని వారి ద్వారా మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహిస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామని తెలిపారు. నకిలీ విత్తనాలను, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను ముందుగా గుర్తించి, అడ్డుకోవడం, కట్టడి చేయడం, వారు ఎక్కడి నుండి సరఫరా చేస్తున్నారనే సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో పోలీసు అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా తక్కువ ధరకు



పత్తి విత్తనాలు కానీ ఇంకా ఏమైనా విత్తనాలు కానీ ఇస్తామని మాయమాటలు చెప్పి విక్రయించడానికి వచ్చిన వారి వివరాలను వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాల పట్ల ప్రతి ఒక్క రైతు అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో నకిలీ విత్తనాల గురించి ఎటువంటి ముందస్తు సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.కాబట్టి విత్తన మరియు ఫర్టీలైజర్ షాప్ ల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను మాత్రమే విక్రయించాలని తెలిపినారు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి

## - జయంతి వేడుకలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, మే 28(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి (మే 28, 1896 – ఆగస్టు 25, 1953) అని పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవనీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోనీ సురవరం ప్రతాప్ రెడ్డి స్మారక చిహ్నానికి బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. స్థానిక చరిత్రల గురించి, స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ఒక ప్రత్యక్ష సాక్ష్యమని ఆయన అన్నారు. తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన “గోల్కొండ కవుల సంచిక” గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథ రూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని కొనియాడారు. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయమని తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో వారు నిష్ణాతులు అని పేర్కొన్నారు. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి సంపాదకుడిగా, పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందాడనీ, ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, గ్రంథాలయోద్యమముహొరి ఇతర ముఖ్య రచనలు రచించారని తెలిపారు. నైజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషిచేశాడనీ, జీవిత చివరి దశలో రాజకీయాలలో కూడా ప్రవేశించి వనపర్తి శాసనసభ నియోజకవర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడని చెప్పారు. తెలుగుజాతికిహొరు చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం కూడా స్థానం పొందిందనీ, 1955లోనే ఆంధ్రుల



సాంఘిక చరిత్ర రచనకు గాను “కేంద్ర సాహిత్య అకాడమి” అవార్డు గ్రహీత కావడం మనకు గర్వకారణమని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28 న మహబూబ్ నగర్ జిల్లాలోని ఇటిక్యాలపాడులో రంగమ్మ, నారాయణరెడ్డి దంపతులకు జన్మించాడు. వారిదిహొ సంపన్న రైతుకుటుంబం. తండ్రి చిన్నతనంలోనే మరణించడంతోహొచిన్నాన్న రామకృష్ణారెడ్డి వద్ద పెరిగి పెద్దయ్యారు. హొఎబియం మిషనరీ పాఠశాలలో ప్రాథమిక విద్యను హైదరాబాద్ నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్, మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో బి.ఎ. చదివారు. సురవరం ప్రతాపరెడ్డి తన చదువు పూర్తికాగానే హైదరాబాద్ కొత్వాల్‌గా వున్న రాజబహదుర్ వేంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలోని రెడ్డి హాస్టల్‌కు వారి కోరికపై వచ్చారు. అక్కడ వారు పనిచేసిన దశాబ్ది కాలంలో రెడ్డి హాస్టల్ నిర్వహణను ఒక విద్యాలయంగా తీర్చిదిద్దాడు. మద్రాస్ కళాశాలలో చదువుతున్నప్పుడే నాటి జాతీయ ఉద్యమ ప్రభావం వారిపై పడింది. నిజాం రాష్ట్ర దుస్థితి మార్చాలన్న తపన ఆనాటి నుండే సురవరం మనస్సులో నాటుకొని పోయింది. హాస్టల్ కార్యదర్శిగా వచ్చాక, వేయి గ్రంథాలున్న హాస్టల్ లైబ్రరీని 11వేల గ్రంథాల వరకు పెంచి, విద్యార్థులలో భాషాభివృద్ధికి కృషి చేశాడు. 1926లో వారు నెలకొల్పిన గోలకొండ పత్రిక తెలంగాణ సాంస్కృతిక గమనంలో ఒక మైలురాయి. గోలకొండ పత్రిక సంపాదకీయాలు నిజాం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించినయి. నిజాం ఆగ్రహించి సంపాదకీయాలు సమాచార శాఖ అనుమతితోనే ప్రచురించాలని నిబంధన తెచ్చారు. దాన్ని తిప్పికొడుతూ ప్రతాప రెడ్డి ప్రపంచ మేధావుల సూక్తులను సేకరించి సంపాదకీయానికి బదులుగా ప్రచురించిండు. అది మరింత సమస్యగా ఆనాటి ప్రభుత్వం భావించింది. తెలంగాణలో కవులే లేరని ఒక ఆంధ్ర పండితుడు ఎగతాళి చేస్తే దానికి దీటుగా 350 మంది కవుల రచనలతో గోలకొండ కవుల సంచిక అనే సంకలనాన్ని 1934లోనే ప్రచురించి తిరుగులేని సమాధానం చెప్పిన ధీశాలిహొరవరం. ఆ సంచిక ఇప్పటికీ ఎంతోహొ అపురూపమైనది. తెలంగాణాలో గ్రంథాలయోద్యమంలో ప్రతాపరెడ్డి ప్రముఖపాత్ర వహించాడు. 1942లో ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించాడు. 1943లో ఖమ్మంలో జరిగిన గ్రంథాలయ మహాసభకు, 1944లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తుకు అతనుహొధ్యక్షుడు. న్యాయవాదిగా అతను జీవితం ప్రారంభించి, రచయితగా, కార్యకర్తగా, సంపాదకుడుగా జీవితం సాగించి తెలంగాణ ప్రజల హృదయాలలో ముద్రవేసుకున్నాడు. 1953 ఆగష్టు 25న అతను దివంగతుడైనారు. సురవరం ప్రతాపరెడ్డి గారి జీవిత కాలం అంతా సర్వ వర్గాలు, సర్వ రంగాలకుహొలకట్టలేని సేవలు అందించారు. వారి గొప్పతనానికిహొదక్కాల్సిన కీర్తి ఆశించిన స్థాయిలో దక్కలేదు. హొకీర్తించాల్సిన స్థాయిలో కీర్తించబడలేదు. సురవరాన్ని గుర్తు చేసుకోవడం అంటే దండ వేసి దండం పెట్టి వదిలేయడం కాదనీ వారి జీవనాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేయడమే ఈ విషయంలో రెండు, మూడేళ్ల పాటు కష్టపడి ఒక గొప్ప ప్రయత్నం చేశారనీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేశారని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పేరు మూడు అద్భుతమయిన సంకలనాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎస్ఎన్ఆర్హొబ్లికేషన్స్ ద్వారా తానే ప్రధాన సంపాదకుడిగా ‘సురవరం తెలంగాణ’ పేరుతో 125 ఏళ్లసమాజంలోని భిన్నపార్శ్వాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,బీ ఆర్ ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, బి. లక్ష్మయ్య, కురుమూర్తి యాదవ్, పలుస రమేష్ గౌడ్, జడ్పిటిసి రఘుపతి రెడ్డి, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు కృష్ణ, నాగన్న యాదవ్, కంచె రవి, రవిప్రకాష్ రెడ్డి, జాత్రునాయక్, గంధం పరంజ్యోతి, నాగమోని నాగమ్మ, మహేశ్వర్ రెడ్డి, స్టార్ రహీమ్, నందిమల్ల రమేష్, సుర్యవంశం గిరి, సయ్యద్ జామీల్, మహేశ్వర్ రెడ్డి, బలరాం, స్వరాజ్యం,చిట్యాల రాము, యుగంధర్ రెడ్డి, సురేష్ పునగంటి ఇమ్రాన్, జాణంపేట శ్రీను, ఇన్వర్టర్ పాషా, ఆరీఫ్, ప్రేమ్ కుమార్, వజ్రాల సాయిబాబా, వహీద్, చందాపూర్ కురుమూర్తి, గోపాల్ నాయక్, బాబు నాయక్, లోకాజి, మోహన్ యాదవ్, ప్రేమ్ కుమార్, ఖాదర్మా, ఇంతియాజ్ ఆటో యూనియన్ నాయకులు యాదయ్య, అశోక్, గుర్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో విత్తనాల లొల్లి

- **విత్తనాల కోసం షాపులకు ఎగబడ్డ రైతులు**
- **ఆధార్ కార్డుకు రెండు మాత్రమే ఇవ్వనున్నట్లు ప్రకటన**
- **తెల్లవారుజాము నుంచే రైతుల క్యూ**
- **షాపులకు దూసుకెళ్ళేందుకు యత్నం**
- **రైతుల మధ్య తోపులాట**
- **రైతులపై పోలీసు లాటి చార్జీ**
- **స్వల్ప ఉద్రిక్తత**
- **పోలీసుల లాఠీ చార్జిని తీవ్రంగా పరిగణించిన పార్టీల నేతలు**

ఆదిలాబాద్ బ్యూరో మే 28, (ప్రజాజ్యోతి)

ఖరీఫ్ సీజన్ తొందరలోనే ప్రా రంభం కానున్న దృష్ట్యా విత్తనా ల కోసం ఆదిలాబాద్ లో రైతు ల లొల్లి ప్రారంభమైంది. భూ ములను చదును చేసి రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధం చేశారు. ఇక వర్షం కురవడమే ఆలస్యం.




వర్షం కురిసిన వెంటనే రైతులు విత్తనాలను విత్తేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. అయితే విత్తనాల కోసం




రైతులు మా ర్కెట్ కు పరుగులు తీసారు. మంగళవారం విత్తనాల షాపు లకు చేరుకున్నాయని తెలిసిన వెంటనే రైతులు తెల్లవారు జా మునంచే షాపుల వద్ద క్యూ క ట్టారు. ఆదిలాబాద్ లోని ప్రము ఖ విత్తనాల షాపులవద్ద తెల్ల వారుజాము నుంచి రైతులు పె ద్ద ఎత్తున బారులు తీరారు. వి త్తనాల కోసం ఆందోళన చెందా రు. విత్తనాల కోసం మహిళలు సైతం క్యూలో నిలబడ్డారు. ఆ ధార్ కార్డుకు రెండు బ్యాగులు మాత్రమే విత్తనాలు అంద జేస్తు న్నట్లు వ్యాపారాలు ప్రకటించ డంతో ఒక్కసారిగా రైతులు షా పుల వద్దకు పరుగులు తీసారు ఎలాగూ విత్తనాల బ్యాగులు ద క్కించుకోవాలన్న పట్టుదలతో రైతులు షాపులకు ఎగబడ్డారు. షాపులకు దూసుకెళ్లేందుకుయ త్నించారు. రైతుల మధ్య పెద్ద ఎత్తున తోపులాట జరిగింది. దీంతో ఒక్కసారిగా పోలీసులు రంగ ప్రవేశం చేసి రైతుల పై లా ఠీ ఝుళిపించారు. పోలీసులు లాఠీలకు పని చెబుతూ రై తు లను చెదరగొట్టారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెల కొంది. రైతులలో నెల కొన్న ఆం దోళనను తగ్గించేందుకు అ ధికా రులు అనేక ప్రయత్నాలు చేశా రు. పోలీసులు రైతుల పై చేసిన లాఠీ చార్జిని వివిధ పార్టీల నా యకులు తీవ్రంగా ఖండించా రు. ఇది ప్రభుత్వ వైఫల్యమే న ని దుయ్యబట్టారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాల ను రైతులకు సరిపడా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## పిచ్చోడిచేతిలో రాయిలా
# రేవంత్ పాలన

మొదటిపేజీ తరువాయి..

తాజాగా రాష్ట్ర రాజముద్రపై సైతం మార్పులు చేపడుతుండటంతో మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఉందంటూ కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ రూపొందించిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా– జమునా తహజీబుకి ప్రతీకలుగా కాకతీయ తోరణం, చార్మినార్ ఉండటం.. రాచరిక పోకడనట అంటూ అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతంలో మాత్రం రాజముద్రలో ఉన్న చార్మినార్ గురించి ‘గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్‘ అని పాడుకోవాలి అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. ‘కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప‘ అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి ! అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గాని, ఆయన మంత్రి వర్గంలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా ? అని సోషల్ మీడియా వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఇదేం రెండునాల్కల వైఖరి..! ఇదెక్కడి మూర్ఖపు ఆలోచన అంటూనే కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం.. చార్మినార్ చిహ్నంపై ఎందుకంత చిరాకు అని కేటీఆర్ ప్రశ్నించారు. అవి రాచరికపు గుర్తులు కాదు.. వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు అని, వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని కేటీఆర్ పేర్కొన్నారు. జయజయహే తెలంగాణ గీతంలో ఏముందో తెలుసా ? కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప అని, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే ఈ చార్మినార్ చిహ్నం. అధికారిక గీతంలో కీర్తించి.. అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా..? రెండు నాల్కల ధోరణి ఏంటని ప్రశ్నించారు. చార్మినార్ అంటే ఒక కట్టడం కాదు.. విశ్వనగరం హైదరాబాద్ కు ఐకాన్ అన్నారు. కాకతీయ కళాతోరణం అంటే ఒక నిర్మాణం కాదు.. సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకం కానీ.. వాటిని రాష్ట్ర అధికారిక చిహ్నం నుంచి తొలగించడం అంటే.. తెలంగాణ చరిత్రను చెరిపేయడమే అని, 4 కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమే అని కేటీఆర్ రాసుకొచ్చారు. కర్ణాటక అధికారిక చిహ్నంలోనూ రాచరికరపు గుర్తులు ఉంటే.. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తొలగిస్తుందా చెప్పండి. భారత జాతీయ చిహ్నంలో అశోకుడి స్థూపం నుంచి స్వీకరించిన 3 సింహాలు ఉన్నాయి.. జాతీయ పతాకంలో ధర్మచక్రం ఉందని, వాటిని ఏం చేయాలనుకుంటున్నారో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులనూ పూడ్చేస్తారా ? అసెంబ్లీని కూల్చేస్తారా ? నేడు తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారు.. రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా అని ఎక్స్ లో కేటీఆర్ ట్వీట్ చేశారు. గత పదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వ అధికారిక చిహ్నంపై యావత్ రాష్ట్ర ప్రజల ఆమోదం ఉంది. సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకం సైతం ఉందన్నారు. కానీ నేడు రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో తెలంగాణ అధికారిక చిహ్నన్ని చెరిపేస్తే సహించేది లేదని కేటీఆర్ హెచ్చరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967